అనుదినం... జనస్వరం

నవతెలంగాణ

www.navatelangana.com

సోమవారం 27-01-2025 సమగ్ర తెలుగు దినపత్రిక

సంపుటి : 10 సంచిక : 338 Published from Karimnagar, Rangareddy, Hyderabad, Khammam 12 పేజీలు వెల : 6.50

అరుణపతాకమా..రెడ్ సెల్యూట్



సీపీఐ(ఎం) జెండాను ఎగురవేసిన మాజీ ఎంపీ మిడియం బాబురావు

ఆకట్టుకున్న చిన్నారుల శాస్త్రీయ నృత్య ప్రదర్శన

జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన బీవీ రాఘవులు

12లో





బీజేపీ మనుగడ హిందూత్వ..కార్పొరేట్లపైనే

సరళీకరణ విధానాలు, సామాజిక అణచివేతపై పోరు

కాషాయ కుయుక్తులను ఐక్యంగా తిప్పికొట్టాలి

- స్వతంత్ర బలాన్ని పెంచుకోవాలి
- వామపక్షాల ఐక్యత కీలకం : సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభ ప్రారంభ ఉపన్యాసంలో పార్టీ సమన్వయకర్త ప్రకాశ్ కరత్

సంగారెడ్డి నుంచి బి.వి.యన్.పద్మరాజు

హిందూత్వ సిద్ధాంతం, కార్పొరేట్ ప్రయోజనాలను కాపాడటమనే రెండు స్థంభాల మీద ఆధారపడి బీజేపీ మనుగడ సాగిస్తోందని సీపీఐ (ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు, ఆ పార్టీ సమన్వయకర్త ప్రకాశ్ కరత్ వ్యాఖ్యానించారు. విశాల ప్రజా ఉద్యమాల ద్వారా వాటిని ఐక్యంగా తిప్పికొట్టాలని ఆయన పిలుపునిచ్చారు. వీటితోపాటు సరళీకరణ ఆర్థిక విధానాలు, సామాజిక అణచివేత, కుల వివక్షపై పోరాడాలని ఆయన దిశా నిర్దేశం చేశారు. స్వతంత్ర బలాన్ని పెంచుకోవటంతోపాటు వామపక్షాల ఐక్యత కోసం కృషి చేయాలని సూచించారు. సంగారెడ్డి పట్టణం (సీతారాం ఏచూరి నగర్, మల్లు స్వరాజ్యం ప్రాంగణం)లో కొనసాగుతున్న సీపీఐ (ఎం) నాలుగో రాష్ట్ర మహాసభలు ఆదివారం నాటికి రెండో రోజుకు చేరాయి. ఈ సందర్భంగా జి.నాగయ్య, పోతినేని సుదర్శన్, టి.జ్యోతి, జాన్‌వెస్లీ, ఎమ్‌డీ అబ్బాస్ అధ్యక్షవర్గంగా నిర్వహించిన ప్రతినిధుల సభలో ప్రకాశ్ కరత్ ప్రారంభోపన్యాసం చేశారు. జాతీయ, అంతర్జాతీయ పరిస్థితులను ఆయన ఈ సందర్భంగా సోదాహరణంగా వివరించారు. గత మూడేండ్లుగా అంతర్జాతీయ స్థాయిలో పలు మార్పులు సంభవించాయని తెలిపారు. రష్యా, ఉక్రెయిన్ యుద్ధం, పాలస్తీనాపై ఇజ్రాయిల్ యుద్ధాలను ప్రస్తావించారు. ఇతర దేశాలు, ప్రజలందరూ శాంతిని కోరుకుంటున్న ప్రస్తుత తరుణంలో అమెరికా మాత్రం ఇజ్రాయిల్‌కు మద్దతుగా నిలిచిందని గుర్తు చేశారు. ఈ క్రమంలో మన భారత ప్రభుత్వం కూడా ఇజ్రాయిల్‌కు మద్దతునివ్వటం శోచనీయమని అన్నారు. ఇప్పుడు అమెరికాలో అధికారాన్ని చేపట్టిన ట్రంప్ 'అమెరికా ఫస్ట్' అనే నినాదాన్ని ఇవ్వటం ద్వారా ఆర్థికంగా, రాజకీయంగా, వాణిజ్యపరంగా ఇతర దేశాలపై ఆధిపత్యాన్ని చెలాయించేందుకు ప్రయత్నిస్తున్నారని ...12లో



ప్రశ్న ఉన్నంత కాలం కమ్యూనిజం ఉంటుంది

ప్రాణత్యాగాలు చేసేదివారే..

రోజుకోపార్టీ మారే వాళ్లు విమర్శిస్తే భయపడాల్సిన అవసరం లేదు 12లో.

సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సౌహార్ద సందేశం


CPIM

కార్మికుల విరాళాలతోనే మహాసభ

భవిష్యత్ ఉద్యమాల కోసం స్కీం వర్కర్లు, అసంఘటిత రంగ కార్మికుల చందాలు

చారిత్రాత్మక వేతన ఒప్పందాలు చేయడంలో విజయవంతం 12లో.

ఆహ్వాన కమిటీ చైర్మెన్ చుక్కరాములు



హిందూత్వ అంటే.. హిందువుల సంక్షేమం కాదు

బీజేపీ భావజాలాన్ని నిరోధించాలి



మూఢ విశ్వాసాన్ని పెంచేలా కుట్రలు

కాషాయపార్టీ ప్రమాదాన్ని విస్మరిస్తున్న కాంగ్రెస్, బీఆర్ఎస్

ప్రజా సమస్యల పరిష్కారం కోసం సమరశీల ఐక్య పోరాటాలు : సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభలో కార్యదర్శి తమ్మినేని

సంగారెడ్డి నుంచి బొల్లె జగదీశ్వర్

అఖిల భారత స్థాయిలో బీజేపీ ప్రమాదకరమని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం హెచ్చరించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నా బీజేపీతోనే ప్రమాదమని ఆయన అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఆ పార్టీ ఎనిమిది ఎమ్మెల్యే సీట్లు, పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్‌తో సమానంగా ఎనిమిది ఎంపీ సీట్లు గెలిచిందని గుర్తు చేశారు. బీజేపీని ఫాసిస్టు ఆర్ఎస్ఎస్ నడుపుతున్నదని చెప్పారు. అది మన దేశాన్ని హిందూత్వ దేశంగా మార్చాలని భావిస్తున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో బీజేపీ హిందూత్వ భావజాలానికి వ్యతిరేకంగా సైద్ధాంతిక పోరాటం చేస్తామన్నారు. సంగారెడ్డి పట్టణంలోని సీతారాం ఏచూరి నగర్, మల్లు స్వరాజ్యం ప్రాంగణం (గోకుల్ గార్డెన్స్)లో కొనసాగుతున్న సీపీఐ(ఎం) రాష్ట్ర నాలుగో మహాసభల్లో రెండో రోజైన ఆదివారం తమ్మినేని రాజకీయ తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలోకి రావడం బీజేపీకి ఒక సాధనం మాత్రమేనని అన్నారు. ఇండియాను హిందూత్వ దేశంగా మార్చడమే ఆ పార్టీ అసలు లక్ష్యమన్నారు. మనుధర్మాన్ని, కులధర్మాన్ని, సనాతన ధర్మాన్ని అమలు చేయటం ద్వారా అది దేశాన్ని మధ్యయుగాల నాటికి తీసుకెళ్తుందని చెప్పారు. ప్రజల్లో మూఢవిశ్వాసాలు పెంచేలా కుట్రలు పన్నుతోందని అన్నారు. బీజేపీ చెబుతున్న హిందూత్వ అంటే హిందువుల సంక్షేమం గురించి ఆలోచించడం కాదని విశ్లేషించారు. ప్రజాతంత్ర ఉద్యమాలను ముఖ్యంగా కమ్యూనిస్టులను దెబ్బకొట్టడమే దాని లక్ష్యమని చెప్పారు. ఎన్నికల్లో ఆ పార్టీని ఓడించడం తమ కర్తవ్యమని అన్నారు. అంతవరకే పరిమితం కాకుండా బీజేపీ భావజాలాన్ని ప్రజల్లోకి వెళ్లనీయకుండా సాంస్కృతిక రంగంలో విశేష కృషి ...2లో

CPIM

ఓపెన్ వర్సిటీ విద్యార్థులకూ ఫీజు రీయింబర్స్‌మెంట్

త్వరలోనే అన్ని అధ్యాపక ఖాళీల భర్తీ

ప్రొఫెసర్ల రిటైర్‌మెంట్ వయసు 65కి పెంచే యోచన

రాష్ట్రాల హక్కుల్ని కాలరాస్తున్న కేంద్రం

యూజీసీ ద్వారా వీసీల నియామకానికి యత్నం

ఇది రాజ్యాంగంపై దాడే..పద్మ అవార్డుల్లోనూ రాష్ట్రానికి అన్యాయం : అంబేద్కర్ విగ్రహావిష్కరణలో సీఎం రేవంత్‌రెడ్డి



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో చదివే పేద విద్యార్థులకు కూడా ఫీజు రీయింబర్స్‌మెంట్ వర్తింపచేస్తామని ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి చెప్పారు. రాష్ట్రంలో విశ్వవిద్యాలయాల అభివృద్ధికి కట్టుబడి ఉన్నామనీ, త్వరలోనే అన్ని అధ్యాపక ఖాళీలను భర్తీ చేస్తామని తెలిపారు. ఆదివారంనాడిక్కడి అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో భారత రత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం విశ్వవిద్యాలయంలో నాలుగు నూతన భవనాల నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. యూనివర్సిటీల్లో ప్రొఫెసర్ల ఉద్యోగ విరమణ వయస్సును 65 ఏండ్లకు పెంచడాన్ని పరిశీలిస్తామని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాల హక్కులను కాలరాసేందుకు కుట్రలు చేస్తున్నదనీ, యూజీసీ ద్వారా యూనివర్సిటీలకు వైస్ చాన్సలర్ల నియమించాలని ప్రయత్నిస్తున్నదని చెప్పారు. ఈ విషయంలో కేంద్రం జోక్యాన్ని సహించేది లేదన్నారు. ఇది ముమ్మాటికీ రాజ్యాంగంపై కేంద్ర చేస్తున్న దాడే అని స్పష్టం చేశారు. గతానికి భిన్నంగా ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సామాజిక సమీకరణాలను దృష్టిలో పెట్టుకొని ఆయా వర్గాల్లో నిష్ణాతులైన వారిని వైస్ చాన్సలర్లుగా నియమించామని తెలిపారు. సీఎం గ్రాడ్యుయేషన్ స్కీం ద్వారా లక్ష మంది దళిత, పేద విద్యార్థులను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దడాన్ని పరిశీలిస్తామని చెప్పారు. రాష్ట్రంలో మరో పదేండ్లు తమ ప్రభుత్వమే అధికారంలో ఉంటుందనీ, విద్యా వ్యవస్థను తప్పకుండా ప్రక్షాళన చేస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్రాల పరిధిలో జరిగే వీసీల నియామకాన్ని కేంద్రం లాగేసుకొని, వాళ్లే వీసీలను నియమించేలా మార్గదర్శకాలు రూపొందించి డ్రాఫ్ట్‌ను రాష్ట్రాలకు పంపారని వివరించారు. దీన్ని తమ ప్రభుత్వం వ్యతిరేకిస్తుందని స్పష్టంచేశారు. దీనిపై ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ సీఎం సహ మరికొందరు ముఖ్యమంత్రులతో మాట్లాడుతున్నామని ...11లో

దేశ ప్రజల చూపు చంద్రవంచ వైపు..

వ్యవసాయాన్ని పండుగగా మార్చాం కాంగ్రెస్ మాట ఇస్తే.. ఎప్పటికీ వెనక్కి తగ్గదు : ముఖ్యమంత్రి

వివరాలు 2లో

ఘణతంత్రం



జాతీయ జెండాను ఆవిష్కరించిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

జాతీయ యుద్ధ స్మారక చిహ్నాన్ని సందర్శించిన ప్రధాని మోడీ

అమరవీరులకు నివాళి

వేడుకలకు ముఖ్య అతిథిగా ఇండోనేషియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంటో

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

దేశవ్యాప్తంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలను ఢిల్లీలోని రాజ్‌పథ్‌లో (కర్తవ్య పథ్) ఘనంగా నిర్వహించారు. తొలుత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ఇండోనేషియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంటో ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రధాని మోడీ జాతీయ యుద్ధ స్మారక చిహ్నాన్ని సందర్శించి, అమరవీరులకు నివాళులర్పించారు. ఆయనతో పాటు రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్



సింగ్, సైనిక అధికారులు హాజరయ్యారు. ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్కర్ కూడా పాల్గొన్నారు. ఢిల్లీలోని వీధి మార్గంలో జరిగే ...11లో

హుస్సేన్‌సాగర్‌లో అగ్ని ప్రమాదం



రెండు బోట్లలో చెలరేగిన మంటలు..

'భారతమాత ఫౌండేషన్' మహా హారతి కార్యక్రమంలో బాణసంచా పేలి ఘటన

11లో..

కనీస మద్దతు ధరపై చట్టం చేయాలి



మార్కెట్ విధాన ముసాయిదాను వెనక్కి తీసుకోవాలి

రిపబ్లిక్ డే సందర్భంగా ట్రాక్టర్లతో రైతుల నిరసన

వివరాలు 11లో

కూటి కోసం వలసొచ్చి



ఒకే కుటుంబంలోని నలుగురు మృతి

ఆటోలను ఢీకొన్న లారీ

విద్యుత్ స్తంభాలు మీద పడి ప్రమాదం

వరంగల్ జిల్లా మామునూరులో ఘటన

11లో..

ఎలక్ట్రిక్ షాక్

వన్ షాట్.. టూ బర్డ్స్

అటు ఆర్టీసీ.. ఇటు ఎలక్ట్రిసిటీ

మోడీ సర్కార్ మాయాజాలం సామాన్యంగా లేదు. ప్రభుత్వరంగ సంస్థల జోలికి వస్తే ప్రజా తిరుగుబాటు తప్పదని గ్రహించి, వాటిని అలాగే వదిలేసి, ప్రయివేటు, కార్పొరేట్లకు అనుకూలంగా విధాన నిర్ణయాలు తీసుకుంటున్నారు. దేశంలో ఆర్టీసీలను అలాగే ఉంచేసి, వాటిలోకి విద్యుత్ అద్దె బస్సుల్ని ప్రవేశపెట్టి, కోట్ల రూపాయల సర్కారు సబ్సిడీలు ఇస్తూ దొడ్డి తోవలో ప్రయివేటు, కార్పొరేట్ సంస్థలకు అప్పగించేస్తున్నారు. విద్యుత్ సంస్థల జోలికి వస్తే, ఉద్యోగుల మెరుపుదాడి తప్పదని గ్రహించి, వాటిని అలాగే ఉంచేసి, క్లీన్ అండ్ గ్రీన్ పునరుత్పాదక ఇంధనం పేరుతో కార్పొరేట్లకు రెడ్ కార్పెట్ పరుస్తున్నారు. దీనికి రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం తందానా అంటుంది. ఏకంగా దాదాపు లక్ష ఎకరాల భూమిని అప్పనంగా కార్పొరేట్లకు అప్పగించేందుకు మాస్టర్‌ప్లాన్ సిద్ధం చేసింది. ఆర్టీసీలకు విద్యుత్ బస్సుల్ని తయారుచేసుకొనే అవకాశం ఇవ్వలేదు. టీజీజెన్‌కో వంటి ప్రభుత్వ విద్యుత్ సంస్థలకు 'పునరుత్పాదక' అవకాశం ఇవ్వలేదు. రెంటి కథా ఒకటే. ఇప్పుడు ఆర్టీసీతో పాటు ప్రభుత్వ విద్యుత్ సంస్థల్ని కాపాడుకోవాల్సిన తక్షణ బాధ్యత ప్రజలు, ఉద్యోగుల ఐక్య పోరాటాలపైనే ఆధారపడి ఉంది. మరోసారి 2000 సంవత్సరం నాటి విద్యుత్ ఉద్యమ స్ఫూర్తిని పొందాల్సిన తరుణం ఆసన్నమైంది. ఉపేక్షిస్తే రెండు సంస్థల ఉనికీ ప్రశ్నార్థకంలోకి వెళ్లడం తథ్యం! అది ఇతర సంస్థలకు విస్తరించేందుకు ఎంతో సమయం పట్టదని గ్రహించడం అనివార్యం!!

విద్యుత్ బస్సులతో ఆర్టీసీకి ముప్పు

యుద్ధానికి సిద్ధమవుతున్న కార్మికసంఘాలు



విద్యుత్ బస్సుల పేరుతో ఆర్టీసీని ప్రయివేటుపరం చేయొద్దంటూ ఆర్టీసీ కార్మిక సంఘాలు ఆందోళనల బాట పట్టాయి. ఆర్టీసీలను నేరుగా ప్రయివేటీకరిస్తే, కార్మికులు, ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత వస్తున్నదని భావించిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కాలుష్య నియంత్రణ పేరుతో విద్యుత్ బస్సుల్ని తెరమీదికి తెచ్చాయి. ఈ బస్సుల్ని తయారుచేసేది వందశాతం ప్రయివేటు సంస్థలే. ఎలక్ట్రిక్ బస్సుల్ని ...11లో

పొంచిఉన్న 'పునరుత్పాదక' ముప్పు

కాలుష్యం పేరుతో కార్పొరేట్లకు అప్పగించే యత్నం


ఎస్ఎస్ఆర్ శాస్త్రి



సంఘటితంగా ఉన్న విద్యుత్‌రంగాన్ని విచ్ఛిన్నం చేయడం కేంద్రంలోని మోడీ సర్కారుకు సవాలుగా మారింది. ఆ శక్తిని ఎదుర్కోలేక దొడ్డితోవ మార్గాలను వెతుకుతోంది. ఆయాచితంగా 'పునరుత్పాదక ఇంధనం' అనే ఆయుధం లభించింది. ఇప్పుడున్న సిస్టంను టచ్ చేయకుండానే విద్యుత్‌రంగాన్ని మొత్తంగా కార్పొరేట్లకు అప్పగించేందుకు చకచకా పావులు కదులుతున్నాయి. రెండు ...11లో

సోలార్ విద్యుత్ భూమి లెక్కలు

- ఒక మెగావాట్ సోలార్ విద్యుత్‌కు కావల్సిన భూమి 4 ఎకరాలు
- ప్రస్తుతం (2023-24) రాష్ట్రంలో సోలార్ వ్యవస్థాపిత సామర్థ్యం 7,889 మెగావాట్లు
- 1 మెగావాట్‌కు 4 ఎకరాలు చొప్పన, 7,889 మెగావాట్లకు భూమి విస్తీర్ణం 31,556 ఎకరాలు
- 2030 నాటికి రాష్ట్రంలో సోలార్ వ్యవస్థాపిత సామర్థ్యం అంచనా 19,874 మెగావాట్లు
- 19,874 మె.వా (-) 7,889 మె.వా.=11,985 మె.వా.,
- 11,985 మె.వా., X 4 ఎకరాలు = 47,940 ఎకరాలు



- తెలంగాణ స్టేట్ జాగ్రఫికల్ ఏరియా మొత్తం - 1,12,077 చదరపు కిలోమీటర్లు
- ఒక చదరపు కి.మీ.,కు 247.1 ఎకరాలు 2.47 ఎకరాలు ఒక హెక్టార్
- 1,05,496 ÷ 247.1= 426.96 చదరపు కిలోమీటర్లు

- 2035 నాటికి టార్గెట్ కెపాసిటీ అంచనా - 26,374 మెగావాట్లు
- 26,374 మె.వా., (-) 19,874 మె.వా.,= 6,500 మె.వా.,
- 6,500 మె.వా., X 4 ఎకరాలు = 26,000 ఎకరాలు

మొత్తం కావల్సిన భూమి వివరాలు

- 47,940 o 26,000 = 73,940 ఎకరాలు

ఇప్పటికే ఉన్న ఎకరాలు + 31,556 ఎకరాలు

మొత్తం : 1,05,496 ఎకరాలు

(అంచనా)

పాలమూరును ఎండబెట్టింది నువ్వు కాదా..?

- పథకాలు ఇవ్వాలంటే దరఖాస్తులు అవసరమా ?
- కలెక్టర్లతో తమ్ముడికి సలాం కొట్టిస్తున్నావ్ : సీఎం రేవంత్ రెడ్డిపై హరీశ్‌రావు ఆగ్రహం

నవతెలంగాణ-గజ్వేల్

పాలమూరు జిల్లా ఎండిపోవడానికి సీఎం రేవంత్ రెడ్డి, మారిన పార్టీల ప్రభుత్వాలే కారణమని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు అన్నారు. 'కేసీఆర్ హయాంలో పాలమూరు ఎండిపోయిందని' సీఎం రేవంత్ రెడ్డి కోస్గి మండలం చంద్రవంకలో చేసిన వ్యాఖ్యలపై హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ మున్సిపల్ పాలకవర్గం పదవీ కాలం ముగింపు అభినందన సభకు ఆయన హాజరై మాట్లాడారు. కొడంగల్‌లో ప్రజలకు తప్పుడు సమాచారం ఇస్తున్నారని, దమ్ము ధైర్యం ఉంటే చర్చకు రావాలని సవాల్ చేశారు. టీడీపీ, కాంగ్రెస్ పార్టీల వల్లనే పాలమూరు పూర్తిగా ఎండిపోయిందని, రాష్ట్రం ఆవిర్భావం తర్వాత ఆకుపచ్చగా పాలమూరును తీర్చిదిద్దిన ఘనత కేసీఆర్‌కు దక్కుతుందని అన్నారు. ఈ విషయంలో పాలమూరులో దైవంగా కొలిచే గురుమూర్తి గుడి వద్దకు సీఎం రేవంత్ రెడ్డి వస్తే తాను కూడా వస్తానని, దీనిపై చర్చకు సిద్ధమని స్పష్టంచేశారు. కేసీఆర్ హయాంలో పాలమూరులో ప్రాజెక్టులు నిర్మించి ఆరు లక్షల ఎకరాలకు సాగునీరు అందించామన్నారు. రైతులకు బేడీలు వేయించి జైల్లో పెట్టించిన ఘనత రేవంత్ రెడ్డికి ఉందని అన్నారు. రైతుల గురించి మాట్లాడే హక్కు సీఎంకు లేదని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాటలు చెప్పుడు తప్ప చేతలు కాదన్నారు. రైతు రుణమాఫీకి రెండు లక్షల కోట్లకు పైగా చెక్కును సీఎం రేవంత్ రెడ్డి అధికారులకు అందించారని, డమ్మీ చెక్కులిచ్చిన చరిత్ర ఆయనకే దక్కిందని విమర్శించారు. రాష్ట్రంలో మరో 10 లక్షల మంది రైతులకు రుణమాఫీ చేయలేదన్నారు. ప్రభుత్వ పథకాలను అందించేందుకు దరఖాస్తులు తీసుకొని చేతులు దులిపేసుకుంటున్నారని, మళ్లీ మళ్లీ దరఖాస్తులు తీసుకుంటూ కార్యాలయాల చుట్టూ తిప్పుతూ జిరాక్స్ సెంటర్లకు గిరాకీ తెచ్చి పెడుతున్నారని ఆరోపించారు. ఒక్క ఇందిరమ్మ ఇల్లుగాని, ఒక రేషన్ కార్డ్ అయినా ఇచ్చావా అని ప్రశ్నించారు. కాళేశ్వరం కూలిపోయిందని చెప్తున్న సీఎం.. హైదరాబాద్‌కు ఎందుకు 20 టీఎంసీల నీరు తీసుకెళ్తున్నారో చెప్పాలని డిమాండ్ చేశారు. ఏడాది పాలనలో 400 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారన్నారు. సొంత తమ్ముడికి కలెక్టర్లతో సలాం కొట్టిస్తున్న వీడియోలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నా రేవంత్ రెడ్డి ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. ఆయన మంత్రా, ఎమ్మెల్యేనా, ఏమైనా జెడ్పీటీసీనా అని, మీ తమ్ముడు వస్తే కలెక్టర్లు వచ్చి ఎందుకు సమాధానం చెప్పాలన్నారు. 50 ఏండ్లు పరిపాలించిన కాంగ్రెస్, టీడీపీ పాలనలో కేవలం ఐదు మెడికల్ కాలేజీలు వస్తే, పదేండ్ల కేసీఆర్ పాలనలో 32 మెడికల్ కాలేజీలు తెచ్చామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ రాజమౌళి, ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి, దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

చెరువులో.. అదృశ్యమైన విద్యార్థి మృతదేహం

- 20న ఇంటి నుంచి హాస్టల్‌కు బయల్దేరిన విద్యార్థి
- హాస్టల్‌లో బ్యాగ్ పెట్టి గుట్టుచప్పుడు కాకుండా బయటికి..

నవతెలంగాణ-మునిపల్లి

గురుకుల పాఠశాల నుంచి అదృశ్యమైన ఓ విద్యార్థి.. చెరువులో విగతజీవిగా కనిపించాడు. ఈ ఘటన సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలంలోని లింగంపల్లి గురుకుల పాఠశాలలో జరిగింది. మునిపల్లి ఎస్ఐ రాజేష్ తెలిపిన వివరాల ప్రకారం.. కొండాపూర్ మండలం అంతసాగర్ గ్రామానికి చెందిన రామకృష్ణారెడ్డి చిన్న కుమారుడు మహేందర్ రెడ్డి లింగంపల్లి గురుకుల పాఠశాల, కళాశాలలో ఇంటర్మీడియట్ (బైపీసీ) రెండో సంవత్సరం చదువుతున్నాడు. కాగా, సంక్రాంతి పండుగ సెలవుల్లో ఇంటికి వచ్చిన మహేందర్.. ఈనెల 20న తిరిగి హాస్టల్‌కు వెళుతున్నానని ఇంట్లో చెప్పి బయలుదేరాడు. లింగంపల్లి హాస్టల్‌కు వచ్చి గుట్టుచప్పుడు కాకుండా వెంట తెచ్చుకున్న లగేజ్ బ్యాగ్ హాస్టల్‌లోని తన రూమ్‌లో పెట్టి ఎవ్వరికి చెప్పకుండా హాస్టల్ నుంచి వెళ్ళిపోయాడు. రెండ్రోజుల తర్వాత ఓ అధ్యాపకుడు మహేందర్‌రెడ్డి తండ్రికి ఫోన్‌చేసి పరీక్షలు ఉన్నాయి మీ అబ్బాయిని హాస్టల్‌కు పంపండి అని చెప్పాడు. దాంతో ఆ విద్యార్థి తల్లిదండ్రులు షాక్‌కు గురై.. జనవరి 20నే తమ కుమారుడు హాస్టల్‌కు వచ్చాడని.. మీరు రాలేదని ఎలా అంటున్నారని అధ్యాపకులను ప్రశ్నించారు. వెంటనే లింగంపల్లి గురుకుల పాఠశాలకు చేరుకొని హాస్టల్ రూమ్‌లో పరిశీలించగా.. వెంట తెచ్చుకున్న బ్యాగ్ హాస్టల్లోనే ఉన్నది. దాంతో బంధుమిత్రులకు ఫోన్లు చేసి ఆరా తీయగా ఆచూకీ లభించలేదు. ఈక్రమంలో ఈనెల 23న మునిపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. విద్యార్థి ఆచూకీ కోసం తనిఖీలు చేపట్టే క్రమంలో సదాశివపేట పట్టణంలోని ఓ చెరువులో ఆ విద్యార్థి మృతదేహం లభ్యమైనట్టు పోలీసులు తెలిపారు. మృతుని సోదరుడు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ తెలిపారు.

హిందూత్వ అంటే.. హిందువుల సంక్షేమం కాదు

(మొదటిపేజీ తరువాయి)

చేయాలని సూచించారు. ఎన్నికల్లో ఆ పార్టీ ఓడిపోతే దాని భావజాలం ఓడినట్టు కాదన్నారు. ప్రజల్లో సనాతన ధర్మ భావజాలం ఉందని గుర్తు చేశారు. దాన్ని పోగొట్టేందుకు పార్టీ శ్రేణులు విస్తృతంగా పనిచేయాలని కోరారు. మతోన్మాదాన్ని ఎదుర్కొనేందుకు లౌకికవాదాన్ని సమర్థించే పార్టీలు, శక్తులు, సంఘాలు, మేధావులందర్నీ కలుపుకుని పోవాలని పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. అందుకవసరమైన విశాల ఐక్య వేదికను ఏర్పాటు చేయాలన్నారు. ఇది రాజకీయ కర్తవ్యంగా ఉండాలనీ, ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.

నయా ఉదారవాద విధానాలపై పోరాడాలి

కేంద్రంతోపాటు బీజేపీ, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో సరళీకృత ఆర్థిక విధానాలనే ఆయా ప్రభుత్వాలు అమలు చేస్తున్నాయని తమ్మినేని ఈ సందర్భంగా విమర్శించారు. ఆ రెండింటితోపాటు ఇతర ప్రాంతీయ పార్టీలు కూడా ఆయా విధానాలను సంపూర్ణంగా సమర్థిస్తున్నాయని అన్నారు. బీఆర్ఎస్, వైసీపీ, టీడీపీ వంటి ప్రాంతీయ పార్టీలు రాజకీయ అవసరం కోసం వాటిని కొన్నిసార్లు సమర్థిస్తున్నాయనీ, మరికొన్ని సార్లు వ్యతిరేకిస్తున్నాయని వివరించారు. ఈ నేపథ్యంలో నయా ఉదారవాద విధానాలకు వ్యతిరేకంగా సంఘటితంగా పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. అధికారంలో ఉన్నపుడు ప్రజా సమస్యలను పరిష్కరించని బీఆర్ఎస్ ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పలు అంశాలపై విమర్శిస్తున్నదని చెప్పారు. లగచర్ల పోరాటంలో సీపీఐ (ఎం) విజయం సాధించిందన్నారు. ప్రజా సమస్యలపై కలిసి పని చేద్దామంటూ బీఆర్ఎస్ నేతలు అడుగుతున్నారనీ, అయితే ఆ పని చేయాలంటే బీజేపీ మతోన్మాదం పట్ల వారి వైఖరేంటో స్పష్టం చేయాల్సి ఉంటుందన్నారు. రాష్ట్రంలో అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీలు.. బీజేపీ విధానాలను విమర్శించకపోవడం రాష్ట్రానికి ప్రమాదమని హెచ్చరించారు. ఈ విషయాన్ని ఆ పార్టీలు గుర్తించడం లేదన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్‌కు ప్రధాన శత్రువు బీఆర్ఎస్, బీఆర్ఎస్‌కు శత్రువు కాంగ్రెస్‌గా ఉందని చెప్పారు. బీజేపీ విధానాలను వ్యతిరేకిస్తే బీఆర్ఎస్, కాంగ్రెస్‌ను కలుపుకునిపోవడానికి, వాటిని ఒక వేదికమీదకు తేవడానికి తమకు ఎలాంటి అభ్యంతరం లేదని స్పష్టం చేశారు. బీజేపీని విమర్శించడంతోపాటు ప్రజాసమస్యలపై స్పందించే తీరు ఆధారంగానే కాంగ్రెస్, బీఆర్ఎస్ పట్ల తమ వైఖరి ఉంటుందని వివరించారు. టీడీపీ, జనసేన బీజేపీతో కలిసి ఏపీలో కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశాయన్నారు. ఇక్కడ కూడా ఆ మూడు పార్టీలు కలిసే ఉంటాయని చెప్పారు. బీఎస్పీ దేశంలో, ఇక్కడ ఐక్యంగా పనిచేసేందుకు ముందుకు రావడం లేదన్నారు. మత ఘర్షణలను ఉపయోగించుకుని ఎంఐఎం ఏడు ఎమ్మెల్యే స్థానాలను గెలిచిందని అన్నారు. ముస్లిం మైనార్టీ మతోన్మాదం కూడా ప్రమాదమని వ్యాఖ్యానించారు. అయితే హిందూ మతోన్మాదంతో పోలిస్తే ముస్లిం మతోన్మాద ప్రమాదం తక్కువగా ఉంటుందని చెప్పారు. ముస్లింలు దేశంలో అధికారంలోకి వచ్చే అవకాశం లేదన్నారు. కానీ హిందూ మతోన్మాదం పేరుతో బీజేపీ కేంద్రంలో అధికారంలో ఉందని అన్నారు. అందుకే బీజేపీ, ఎంఐఎంను ఒకే గాటన కట్టలేమని చెప్పారు. సీపీఐతో కలిసి పనిచేయాలని అనుకుంటున్నామని అన్నారు. అయితే ఎన్నికల సమయంలో కలిసి పోటీ చేసే పరిస్థితి ఉండడం లేదనీ, భవిష్యత్తులో అది నెరవేరాలని చెప్పారు. వామపక్ష ఐక్యతకు ప్రాధాన్యత ఇవ్వాలని నొక్కి చెప్పారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం సమరశీల పోరాటాలను నిర్మించే దిశగా మహాసభల్లో చర్చించాలని పిలుపునిచ్చారు.

దేశ ప్రజల చూపు 'చంద్రవంచ' వైపు

- వ్యవసాయాన్ని పండుగగా మార్చాం
- పరిశ్రమలు వస్తుంటే బీఆర్ఎస్ కండ్లు మండుతున్నాయి
- విద్యా ఉద్యోగాల్లో రాష్ట్రాన్ని అగ్రభాగాన నిలబెడతాం
- సంక్షేమ పథకాలు తెలంగాణ ప్రజలకు అంకితం
- కాంగ్రెస్ మాట ఇస్తే.. ఎప్పటికీ వెనక్కి తగ్గదు : ముఖ్యమంత్రి ఎనముల రేవంత్ రెడ్డి
- ఇందిరమ్మ ఇండ్లు, ఆత్మీయ భరోసా, రైతు భరోసా, రేషన్ కార్డుల పథకాలు ప్రారంభం

నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి



దేశ ప్రజల చూపు తెలంగాణ వైపు మళ్లేలా పథకాలను ప్రారంభించి సంక్షేమంలో అగ్రభాగాన నిలిచామని, ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడానికి నిరంతరం కృషి చేస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ఆదివారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా నారాయణపేట జిల్లా కోస్గి మండలం చంద్రవంచ గ్రామం లో ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డుల పంపిణీ పథకాలను సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా లబ్దిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్స్‌ను, కొత్త రేషన్ కార్డులను లబ్దిదారులకు సీఎం అందజేశారు. మొత్తం 734 మందికి రైతు భరోసా చెక్కులు, ఇందిరమ్మ ఇండ్ల పథకానికి రూ.11.80కోట్ల విలువైన చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన బహిరంగ సభలో సీఎం మాట్లాడారు. స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి 2023 దాకా కొడంగల్‌కు జరగాల్సిన స్థాయిలో న్యాయం జరగలేదన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన వాగ్దానాలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ తమ చిత్తశుద్ధిని నిరూపించు కుంటున్నామని అన్నారు. పదేండ్లుగా పక్కా ఇండ్లు, రేషన్ కార్డులు ఇవ్వకుండా ప్రజాధనాన్ని లూటీ చేసి కోట్లాది రూపాయలను బీఆర్ఎస్ నాయకులు వెనకేసుకున్నారని విమర్శించారు. విద్యా ఉద్యోగాల కల్పనలో అగ్రభాగాన నిలిచా మని, అధికారంలోకి రాగానే 55,163 మందికిపైగా ప్రభుత్వ ఉద్యోగాలిచ్చినట్టు తెలిపారు. కొడంగల్ గడ్డమీది నుంచి గెలిచి రాష్ట్ర ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తాను ఈ ప్రాంతానికి పరిశ్రమలు తీసుకొచ్చి ఉపాధి కల్పించాలని పని చేస్తుంటే బీఆర్ఎస్ నాయకులు కండ్లుమండి అభివృద్ధిని అడ్డుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. భూమికి విత్తనం ఎంత అనుబంధమో.. రైతులకు సంక్షేమ పథకాలు సైతం అంతే అనుబంధంగా ఉంటాయని అన్నారు.

వ్యవసాయాన్ని పండుగగా మార్చిన ఘనత కాంగ్రెస్‌దే..

గిట్టుబాటు ధర, సంక్షేమ పథకాలు అమలు చేస్తూ వ్యవసాయాన్ని పండుగగా మార్చిన ఘనత కాంగ్రెస్‌దేనని తెలిపారు. అప్పట్లో ప్రధాని మన్మోహన్‌సింగ్ ఒక్క సంతకంతో దేశమంతా రుణమాఫీ చేశారని సీఎం గుర్తుచేశారు. ఇప్పుడు రాష్ట్రంలో రైతులకు ఒకే విడతలో రూ.2లక్షల వరకు రుణమాఫీ చేశామని అన్నారు. గతేడాది ఆగస్టు 15న 25 లక్షల మంది ఖాతాల్లో రూ.21 వేల కోట్లు వేసినట్టు తెలిపారు. ఇలా రుణమాఫీ చేసిన రాష్ట్రం మరొకటి లేదని అన్నారు. సాగు ఖర్చులు పెరిగాయని రైతు భరోసా నిధులు పెంచామని, ఏడాదికి ఎకరాకు రూ.12వేల చొప్పున రాష్ట్రవ్యాప్తంగా ఏడాదికి రూ.20వేల కోట్ల చొప్పున రైతు భరోసాను చెల్లించ బోతున్నట్టు చెప్పారు. ఇవాళ ఆదివారం కాబట్టి రైతుభరోసా డబ్బులు జమకావని, అర్ధరాత్రి 12 దాటగానే రైతుల ఖాతాల్లో డబ్బులు జమవుతాయని స్పష్టం చేశారు. అలాగే, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ద్వారా భూమి లేని వ్యవసాయ కూలీలకు ఏడాదికి రూ.12వేలు చొప్పున 10 లక్షల కుటుంబాలకు ఇవ్వనున్నట్టు తెలిపారు.

ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడానికి కృషి

ప్రజా ప్రభుత్వం ప్రజలకు జవాబుదారీగా ఉంటుందని, కాంగ్రెస్ పార్టీ మాట ఇస్తే.. ఎప్పటికీ వెనక్కి తగ్గదని ఎన్నికల వాగ్దానాలను అమలుచేస్తూ నిరూపించు కున్నామని సీఎం తెలిపారు. గత పదేండ్లలో పేదలకు ప్రభుత్వ ఇండ్లు రాలేదని అన్నారు. గ్రామాల్లో ఎవరికైనా డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లు వచ్చాయా అని ఆయన ప్రశ్నించారు. పేదలు ఇల్లు నిర్మించుకుంటే రూ.5లక్షల ఆర్థిక సాయం చేస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వం పదేండ్లపాటు రేషన్‌కార్డులు కూడా ఇవ్వలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రేషన్‌కార్డు ఉన్న పేదలకు త్వరలోనే సన్న బియ్యం ఇస్తామని హామీ ఇచ్చారు. బడుగు,బలహీన వర్గాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించి పేదల జీవితాల్లో వెలుగులు నింపామన్నారు. పదేండ్లు అధికారంలో ఉన్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెంచిన గ్యాస్ ధరలను నియంత్రిస్తూ రూ.500కే గ్యాస్ పంపిణీ చేసేలా నిర్ణయం చేశామన్నారు. ఆలయాలకు వెళ్లాలన్నా, పోవాలన్నా రవాణా చార్జీలతో ఇబ్బందులు పడుతున్న మహిళలకు ఉచిత ప్రయాణం ద్వారా కోటి 23 లక్షల మందికి ప్రయాణ భారం తగ్గించామని తెలిపారు. ఆర్టీసీకి రూ.4000 కోట్లు చెల్లించామన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం అంటేనే కాంగ్రెస్ గుర్తుకు వస్తుందన్నారు. అందుకే రాష్ట్రంలో ప్రతి నియోజకవర్గంలో 3500 ఇండ్లకుపైగా నిర్మించి పేదల సొంతింటి కల నిజం చేస్తున్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ గుర్నాథ్ రెడ్డి నారాయణపేట ఎమ్మెల్యే పర్ణికా రెడ్డి ,మామిళ్ళపల్లి విష్ణువర్ధన్ రెడ్డి ,తిరుపతిరెడ్డి, రామ్మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

కాళేశ్వరం మూడేండ్లకే కూలింది..

పదేండ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం పాలమూరు ప్రాజెక్టులు పూర్తిచేయలేదని సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. రూ.లక్ష కోట్లు పెట్టి కట్టిన కాళేశ్వరం మాత్రం మూడేండ్లకే కూలిందని అన్నారు. కాళేశ్వరం కూలిపోయినా..

ఈ ఏడాది సాగు విస్తీర్ణం పెరిగిందని తెలిపారు. ప్రాజెక్టులు, పరిశ్రమల కోసం భూ సేకరణ చేస్తుంటే.. ప్రజలకు మాయమాటలు చెప్పి రెచ్చగొడుతున్నారని అన్నారు. కుటుంబం అంతటికీ పదవులు ఇచ్చి దోపిడీ చేసే వ్యక్తిని కాదని స్పష్టంచేశారు. కేసీఆర్ తన కుటుంబానికి, బంధువులకు పదవులు ఇచ్చారని, కేసీఆర్ కుమార్తె ఎన్నికల్లో ఓడిపోతే వెంటనే ఎమ్మెల్సీ చేశారని గుర్తుచేశారు. కేసీఆర్ ప్రతిపక్ష నాయకునిగా ఉండి అసెంబ్లీకి రాని పరిస్థితి ఉందని, బాధ్యత నిర్వర్తించనప్పుడు ఆ పదవిలో ఎందుకని ప్రశ్నించారు.

కొత్త వ్యవసాయ మార్కెట్ విధానాన్ని రద్దు చేయాలి

- పంటలకు మద్దతు ధరల గ్యారెంటీ చట్టం చేయాలి
- రుణమాఫీ చట్టాన్ని తీసుకురావాలని డిమాండ్ : సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో వాహనాల ర్యాలీ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్



కొత్త వ్యవసాయ మార్కెట్ విధానం రద్దు చేయాలని సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్కేఎం) తెలంగాణ కమిటీ డిమాండ్ చేసింది. పంటలకు మద్దతు ధరల గ్యారెంటీ చట్టంతో పాటు రుణమాఫీ చట్టాన్ని చేయాలని కోరింది. ఈ డిమాండ్లతో ఎస్కేఎం జాతీయ కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా హైదరాబాద్‌లో ఆర్టీసీ క్రాస్ రోడ్స్ నుంచి ఇందిరాపార్క్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం నిర్వహించిన సభకు ఎస్కేఎం రాష్ట్ర కన్వీనర్ పశ్యపద్మ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కొత్త వ్యవసాయ మార్కెట్ విధానం పూర్తిగా రైతాంగాన్ని దెబ్బతీసేదిగా ఉందని విమర్శించారు. ప్రస్తుతం ఉన్న వ్యవసాయ మార్కెట్లను తొలగించి భారీ ఎత్తున పంటలను సేకరించే కార్పొరేట్ కంపెనీలకు అవకాశం కల్పించడం ఈ కొత్త వ్యవసాయ మార్కెట్ విధానం ఉద్దేశమని తెలిపారు. ప్రజా పంపిణీ వ్యవస్థను ధ్వంసం చేసే ఆలోచనతో కేంద్ర పాలకులు తీసుకువచ్చిన విధానమిదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతు వ్యతిరేక మూడు చట్టాలను తిరిగి డొంక తిరుగుడు పద్ధతుల్లో అమలు చేసేందుకే ఈ విధానాన్ని తీసుకొస్తున్నారని విమర్శించారు.

ఈ విధానంలో నెలకు 6 కిలోల బియ్యాన్ని రేషన్‌షాపుల ద్వారా అందించే ఆలోచన లేదని తప్పుపట్టారు. వ్యవసాయ మార్కెట్లను రైతుల దగ్గరకు తీసుకురాకుండా ఉన్న మార్కెట్లను తొలగించి అదానీ, అంబానీల ద్వారా ధాన్యం సేకరించాలనే ఆలోచన రైతు వ్యతిరేకమైందని చెప్పారు. కొత్త వ్యవసాయ మార్కెట్ విధానాన్ని వ్యతిరేకిస్తూ తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో కూడా తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు. ఈ విధానాన్ని రద్దు చేసే వరకు అన్ని రాజకీయ పార్టీలు అండగా నిలబడాలని కోరారు.

ఫిబ్రవరి 8, 9 తారీకులలో ఎంపీలకు విజ్ఞాపన పత్రాలు అందజేస్తూ కొత్త వ్యవసాయ మార్కెట్ విధానాన్ని రద్దు చేయటానికి పార్లమెంటులో చర్చించమని కోరుతామనీ, మార్చి 5 నుంచి 13 వరకు నిరంతర సామూహిక ధర్నాలను నిర్వహిస్తామని గ్రామస్థాయి వరకు ఉద్యమాన్ని తీసుకెళ్లటానికి ప్రయత్నాలను ముమ్మరం చేస్తామనీ దేశవ్యాప్తంగా ఈ ఉద్యమాన్ని నిరంతరం కొనసాగించాలని జాతీయ కౌన్సిల్లో నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్కేఎం నాయకులు విస్సా కిరణ్, కన్నెగంటి రవి, ఎస్ వెంకట్ రెడ్డి, సంధ్య, అనురాధ, అరుణ, హరిత, నరేంద్ర ప్రసాద్, నరసింహులు, శంకర్, భిక్షపతి, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు కె.కాంతయ్య, కార్మిక సంఘాల నేత కొండల్ తదితరులు పాల్గొన్నారు.

మండలానికో ఊరంటే ఏడాదైనా పూర్తి కావు

- ప్రజలకిచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

మండలానికో ఊరు పేరిట ప్రభుత్వ పథకాలను అమలు చేయడం ప్రజలను మోసం చేయడమేననీ, ఈ రీతిన అమలు జరిపితే 60 ఏండ్లైనా పూర్తికావని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.తారకరామారావు ఎక్స్ వేదికగా విమర్శించారు. ప్రజలకిచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. "మండలానికి ఒక గ్రామంలోనే మీ కాంగ్రెస్ మ్యానిఫెస్టో పంచిందా? "అందరికీ అన్నీ" మాట మరిచి, నేడు "కొందరికే కొన్ని" పేరిట మభ్యపెడితే కాంగ్రెస్ నయవంచనను తెలంగాణ ప్రజలు క్షమించరు. ఎన్నికలప్పుడు అబద్ధపు హామీలను ప్రచారం చేసి "వన్ ఇయర్" తరువాత "వన్ విలేజ్" అనడం ప్రజలకు వెన్నుపోటు పొడవడమే. ప్రతిపక్షంగా ఇంకో నాలుగేండ్లు ఓపిక పట్టడానికి మేము సిద్ధం. కానీ ఏరు దాటక తెప్ప తగలేసే మీ ఏడాది దగా పాలన చూసిన తర్వాత ఆగడానికి ప్రజలు మాత్రం సిద్ధంగా లేరు. పథకాలు రాని గ్రామాల్లో ప్రజలు తిరగబడతారు" అని కేటీఆర్ హెచ్చరించారు.

మంద కృష్ణకు కేటీఆర్ శుభాకాంక్షలు

మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగకు పద్మశ్రీ అవార్డు రావడం పట్ల కేటీఆర్ శుభాకాంక్షలు తెలిపారు. "అణగారిన వర్గాల ధిక్కారానికి ప్రతీకగా నిలిచి, తన రాజీలేని పోరాటంతో సామాజిక న్యాయ సాధన కోసం ఉద్యమిస్తున్న మందకృష్ణ మాదిగకు పద్మశ్రీ రావడం ఆయా వర్గాలకు దక్కిన గౌరవం" అని కేటీఆర్ పేర్కొన్నారు.

మంత్రి పొంగులేటి పర్యటనలో ఉద్రిక్తత

- కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల మధ్య ఘర్షణ
- పోలీసుల లాఠీచార్జి
- ఎమ్మెల్యే పల్లాపై కోడిగుడ్లు, టమాటాలు, రాళ్లతో దాడి
- ఉద్రిక్తతతో కార్యక్రమానికి మంత్రి గైర్హాజరు

నవతెలంగాణ-జనగామ



జనగామ పట్టణ సమీపంలోని ఎర్రకుంటతండాలో ఆదివారం నిర్వహించిన ప్రభుత్వ పలు పథకాల ప్రారంభోత్సవ సభలో ఉద్రిక్తత చోటుచేసుకుంది. కాంగ్రెస్, బీఆర్ఎస్ శ్రేణుల మధ్య ఘర్షణ తలెత్తి ఒకరిపై ఒకరు కుర్చీలతో దాడి చేసుకున్నారు. పరిస్థితి మరింత ఉద్రిక్తంగా మారడంతో పోలీసులు లాఠీచార్జి చేశారు. ఒక దశలో ఏం జరుగుతుందో తెలియని స్థితిలో పోలీసులు విచ్చలవిడిగా లాఠీని ఝులిపించారు. దాంతో పలువురికి తీవ్ర గాయాలయ్యాయి. దాంతో పరిస్థితి అనుకూలంగా లేదని తెలుసుకున్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ప్రభుత్వ పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి రాలేదని తెలుస్తోంది. వివరాల్లోకి వెళితే.. ఆదివారం జనగామ జిల్లా ఎర్రకుంటతండాలో నాలుగు ప్రభుత్వ పథకాల ప్రారంభోత్సవానికి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పాల్గొనాల్సి ఉంది. మంత్రి గ్రామానికి రానుండటతో ఆ గ్రామంలోని బీఆర్ఎస్ శ్రేణులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. కాగా, కార్యక్రమానికి మంత్రి రాకముందే స్థానిక ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి తండాకు వచ్చారు. ఈ క్రమంలో పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసిన బీఆర్ఎస్ శ్రేణులను విడిచిపెట్టాలని ఎమ్మెల్యే చెప్పారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున నినాదాలు చేశారు. దాంతో అప్పటికే ఆ కార్యక్రమం వద్దనున్న కాంగ్రెస్ శ్రేణులు సైతం నినాదాలు చేశారు. ఆగ్రహించిన ఇరు పార్టీల శ్రేణులు కుర్చీలు విసిరి వేసుకోవడంతో ఘర్షణ మొదలైంది. దాంతో పోలీసులు వారిపై లాఠీచార్జి చేశారు. పరిస్థితిని చక్కదిద్దేందుకు పోలీసులు చేసిన ప్రయత్నం ఫలించలేదు. దాంతో అక్కడున్న మైక్‌ను తీసుకొని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడేందుకు ప్రయత్నిస్తుండగా.. ఆయనపై ఒక్కసారిగా కోడిగుడ్లు, టమాటాలు, రాళ్లు విసిరారు. ఈ దాడిలో ఎమ్మెల్యే తప్పించుకోగా అక్కడే ఉన్న ఒక జర్నలిస్టుకు తీవ్ర గాయాలయ్యాయి. పరిస్థితి ఉద్రిక్తంగా మారుతుందని గమనించిన పోలీసులు.. ఎమ్మెల్యేను అక్కడినుంచి బలవంతంగా తీసుకెళ్లి కారులో పంపించేశారు. అనంతరం అక్కడున్న బీఆర్ఎస్, కాంగ్రెస్ శ్రేణులను పోలీసులు అక్కడి నుంచి వెళ్లగొట్టడంతో పరిస్థితి సర్దుమణిగింది. ఈ ఉద్రిక్తత పరిస్థితుల్లో మంత్రి రాకపోవడంతో అక్కడున్న అధికారులు నామమాత్రంగా కార్యక్రమాన్ని నిర్వహించి ముగించారు.

రోల్‌మోడల్‌గా తెలంగాణ

- అభివృద్ధి, సంక్షేమంలో పరుగులు
- 27 రోజుల్లో రూ.2 లక్షల రుణమాఫీ
- మహిళా సాధికారతకు సర్కార్ పెద్దపీట
- రాజ్యాంగ సమాఖ్య స్ఫూర్తితో ముందుకు : గణతంత్ర దినోత్సవ వేడుకల్లో గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్



"తెలంగాణ దేశానికి రోల్‌మోడల్‌గా నిలుస్తున్నది. ఏడాది కాలంలోనే అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజాప్రభుత్వం పరుగులు పెట్టిస్తున్నది. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు వ్యవసాయం వెన్నెముకగా నిలుస్తోంది. 2024 వర్షాకాలంలో రికార్డు స్థాయిలో 1.59 కోట్ల టన్నుల వరి ధాన్యం పండింది. దేశంలోనే తెలంగాణ అత్యధిక ఉత్పత్తి సాధించిన రాష్ట్రంగా నిలిచింది. ప్రభుత్వం తన మాటకు కట్టుబడి 27 రోజుల్లోనే రాష్ట్రంలోని 25 లక్షల మంది రైతులకు రూ.2 లక్షల లోపు రుణాలను మాఫీ చేసింది" అని రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ అన్నారు. గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని ఆదివారం సికింద్రాబాద్ పరేడ్‌గ్రౌండ్స్‌లో జాతీయ జెండాను ఆవిష్కరించారు. పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించిన అనంతరం గవర్నర్ ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. "భూమిలేని వ్యవసాయ కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద ఏడాదికి రూ.12 వేల చొప్పున ఆర్థిక సాయం అందిస్తారు. రైతుల సంక్షేమం కోసం అవసరమైన సహాయ, సహకారాలు అందించడానికి వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. మహిళా సాధికారితే లక్ష్యంగా ప్రభుత్వం వారికి పెద్దపీట వేస్తోంది. మహాలక్ష్మి పథకం కింద ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, గృహజ్యోతి ద్వారా 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, 43 లక్షల కుటుంబాలకు లబ్ది చేకూర్చే రూ.500కే ఎల్పీజీ సిలిండర్ పథకం కింద రూ.433.2 కోట్ల సబ్సిడీని అందించింది. రాష్ట్రంలోని స్వయం సహాయక బృందాలకు (ఎస్‌హెచ్‌జీ) 1,000 మెగావాట్ల సోలార్ పవర్ ప్రాజెక్టులను కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. సంక్షేమ గురుకుల, హాస్టల్ విద్యార్థుల డైట్ చార్జీలను 40 శాతం, కాస్మెటిక్ చార్జీలను 200 శాతం పెంచింది. దావోస్ సదస్సులో రూ.1,78,950 కోట్ల పెట్టుబడులను సాధించి తెలంగాణ రికార్డు సృష్టించింది" అని గవర్నర్ రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రస్తావించారు. "స్వేచ్ఛ ప్రత్యేక హక్కుకాదు... అది బాధ్యత" అన్న అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా సమానత్వం, న్యాయం, సామరస్యం, అభివృద్ధి వైపు తెలంగాణ పయనిస్తోంది" అని గవర్నర్ తన ప్రసంగాన్ని ముగించారు. రాష్ట్ర ప్రభుత్వంలో వివిధ విభాగాల్లో అత్యుత్తమ సేవలందించిన పలువురు అధికారులకు ఈ సందర్భంగా గవర్నర్ పురస్కారాలు అందజేశారు.

అమరులకు సీఎం నివాళులు

గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో జాతీయ పతకాన్ని ఆవిష్కరించారు. అనంతరం సికింద్రాబాద్‌లోని అమరవీరుల సైనిక్ స్మారక్ వద్ద నివాళులర్పించి రిపబ్లిక్ డే వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, మంత్రులు, ఎమ్మెల్యేలు ఉన్నతాధికారులు హాజరయ్యారు.



ఐఅండ్‌పీఆర్ కమిషనర్ హరీశ్‌కు పురస్కారం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ డాక్టర్. ఎస్.హరీశ్‌ను గణతంత్ర దినోత్సవం సందర్భంగా గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రత్యేక పురస్కారం అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలనతోపాటు పలు కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించడంలో విశేష కృషి జరిపినందుకు ఈ పురస్కారం అందజేశారు. అలాగే వివిధ విభాగాలలో అత్యుత్తమ సేవలందించిన 13 మంది అధికారులను గవర్నర్ సత్కరించారు. ముఖ్యమంత్రి ఎ రేవంత్‌రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ శాంతి కుమారి, పలువురు సీనియర్ అధికారులు హరీశ్‌ను అభినందిచారు.



గవర్నర్ చేతుల మీదగా అవార్డును అందుకుంటున్న టీజీఎస్‌పీడీసీఎల్ సీఎండీ.ముషారఫ్ ఫారూఖీ



ఉత్తమ సేవలందించిన ఉద్యోగులను అభినందిస్తున్న ఇంధన శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా



రైల్వే రక్షక దళం నుంచి గౌరవ వందనం స్వీకరిస్తున్న దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్



నిర్మలమ్మ ఏం చేస్తారో !?

బడ్జెట్‌లో ఊరట కోసం సామాన్యుల ఎదురుచూపులు



ధరాఘాతంతో బెంబేలెత్తుతున్న ప్రజానీకం

ఎదుగూ బొదుగూ లేని ఆదాయం

వెంటాడుతున్న నిరుద్యోగం

పన్నుల భారంతో కుదేలు

న్యూఢిల్లీ : ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వరుసగా ఎనిమిదో కేంద్ర బడ్జెట్ ప్రవేశపెట్టేందుకు సిద్ధమవుతుండగా సామాన్య ప్రజలు మాత్రం ఆమె ప్రకటించే 'ఊరట' చర్యల కోసం ఎదురు చూపులు చూస్తున్నారు. ఆకాశాన్ని తాకుతున్న ఆహార వస్తువులు...ముఖ్యంగా కూరగాయల ధరల్ని నేలకు దించాలని వారు కోరుకుంటున్నారు. అరకొర ఆదాయంతో బతుకు బండిని లాగుతున్న కుటుంబాలు ధరాఘాతంతో బాగా ఇబ్బంది పడుతున్నాయి. పెరుగుతున్న ద్రవ్యోల్బణానికి అనుగుణంగా వారి వేతనాలు పెరగడం లేదు. మరోవైపు ఉద్యోగాల కోసం ఆశగా ఎదురు చూస్తున్న నిరుద్యోగులకు నిరాశే ఎదురవుతుంది. చాలినన్ని ఉద్యోగాలు అందుబాటులో లేకపోవడమే దీనికి కారణం. గత కొద్ది నెలలుగా పేద, మధ్య తరగతి కుటుంబాలు వినియోగ వస్తువుల కొనుగోలును వాయిదా వేసుకోవడమో లేదా కుదించుకోవడమో చేస్తున్నాయి. ఫలితంగా కార్పొరేట్ సంస్థల ఆదాయం కూడా పడిపోతోంది.

దిగిరానంటున్న ద్రవ్యోల్బణం

బడ్జెట్‌లో పరిష్కారం చూపాల్సిన ఐదు కీలక అంశాలపై ఆర్థిక మంత్రి దృష్టి సారించాలని సామాన్యుడు కోరుకుంటున్నాడు. వాటిలో ముఖ్యమైనది ద్రవ్యోల్బణం. కూరగాయలు, వంట నూనెలు, పాల ధరలు పైపైకి ఎగబాకుతుండడంతో వంటింటి అవసరాలు తీరడం లేదు. ప్రతికూల వాతావరణ పరిస్థితుల కారణంగా కూరగాయల ధరలు బాగా పెరుగుతున్నాయి. మరోవైపు ప్రభుత్వం సుంకాలు పెంచడంతో వంట నూనెలూ సలసలా కాగిపోతున్నాయి. ఉత్పాదక వ్యయం పెరగడంతో పాలు కూడా ప్రియమయ్యాయి. పాల ధరను లీటరుకు ఒక రూపాయి మేర తగ్గిస్తున్నట్లు అమూల్ సంస్థ ఆదివారం చేసిన ప్రకటన కొంత ఊరట కలిగించేదే. బిస్కట్ల వంటి ప్యాకేజ్డ్ ఆహార పదార్థాల ధరలు బాగా పెరగడంతో ఇటీవలి కాలంలో కుటుంబ బడ్జెట్ అంచనాలు తప్పుతోంది. ప్యాకేజ్డ్ ఆహార పదార్థాల్లో పామాయిల్‌ను ఎక్కువగా ఉపయోగిస్తుంటారు. ఖర్చులు పెరగడంతో ధరలు పెంచక తప్పదని ఇప్పటికే పలు కంపెనీలు హెచ్చరించాయి. దిగుమతి సుంకాన్ని తగ్గిస్తే వంట నూనెల ధరలు కొంతమేర దిగివస్తాయి. కంపెనీల ఉత్పత్తి



వ్యయం కూడా తగ్గుతుంది.

పెరగని జీతాలు, వేతనాలు

కార్మికులు, జూనియర్ నుండి మధ్య శ్రేణి ఎగ్జిక్యూటివ్‌ల వరకూ వేతనాలు, జీతాల్లో పెరుగుదల నెమ్మదించడంతో వినియోగ వస్తువుల కొనుగోళ్లపై ఖర్చు తగ్గుతోంది. పట్టణ ప్రాంతాల్లో నెలవారీ జీతాలపై కాకుండా రోజువారీ వేతనాలపై ఆధారపడుతున్న వారి ఆదాయం గత 12 నెలల్లో కేవలం 3.4 శాతం మాత్రమే పెరిగిందని, అదే జీతాలు తీసుకునే వారి ఆదాయం 6.5 శాతం పెరిగిందని బ్రిటానియా సంస్థ తెలిపింది. పట్టణ కార్మికుల్లో రోజువారీ వేతనాలపై ఆధారపడే వారే సగం మంది కంటే ఎక్కువగా ఉంటారు. ఇంజినీరింగ్, తయారీ, ప్రాసెస్, మౌలిక సదుపాయాల కంపెనీల్లో పనిచేసే వారి వార్షిక ఆదాయ వృద్ధి రేటు 0.8 శాతం మాత్రమేనని ఫిక్కీ తెలిపింది. వినియోగ వస్తువుల అమ్మకాలు బాగా జరిపే పరిశ్రమల్లో పని చేసే వారి ఆదాయం 2019-23 మధ్య కేవలం 5.4 శాతం మాత్రమే పెరిగింది.

నెమ్మదించిన ఆర్థిక వృద్ధి

దేశాన్ని కుదిపేస్తున్న ఆర్థిక మాంద్యంపై కూడా నిర్మలా సీతారామన్ దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో మన దేశం 6.4 శాతం వృద్ధి రేటు సాధిస్తుందని అంచనా. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ప్రథమార్థంలో మౌలిక సదుపాయాల ప్రాజెక్టులపై (మూలధనపు వ్యయం) ప్రభుత్వం పెద్దగా ఖర్చు చేయకపోవడం కూడా ఆర్థిక వృద్ధి రేటు తగ్గడానికి కారణమవుతోంది. ప్రభుత్వం మూలధనపు వ్యయంపై నిధులు వెచ్చిస్తే సిమెంట్, స్టీల్, నిర్మాణ యంత్రాలకు డిమాండ్ పెరుగుతుంది. అప్పుడు ఫ్యాక్టరీల వినియోగ సామర్థ్యం పెరుగుతుంది. ఫలితంగా అవి మరిన్ని పెట్టుబడులు పెడతాయి. తయారీ, నిర్మాణ రంగంలో ఉద్యోగాల కల్పన జరుగుతుంది.

ఉద్యోగాల కల్పనలో వైఫల్యం

దేశంలో ఉద్యోగ, ఉపాధి కల్పన కూడా నత్తనడక నడుస్తోంది. కోవిడ్ సమయంలో లక్షలాది మంది కార్మికులు తమ గ్రామాలకు వలస వెళ్లి వ్యవసాయ పనులు చేసుకున్నారు. వారంతా నేటికీ తిరిగి పట్టణాలు, నగరాలకు చేరలేదు. పట్టణ ప్రాంతాల్లో జీవన వ్యయం అధికంగా ఉండడం, పని దొరక్కపోవడం దీనికి ప్రధాన కారణం. లేబర్ ఫోర్స్‌లో చేరుతున్న వారికి ప్రభుత్వం సరైన ఉద్యోగాలు చూపలేకపోతోంది. మౌలిక సదుపాయాల కల్పనపై ప్రభుత్వ వ్యయాన్ని పెంచడంతో పాటు ప్రైవేటు రంగం కూడా కార్మికులను ప్రోత్సహించే కార్యకలాపాలు చేపడితే పరిస్థితి మెరుగుపడుతుంది. సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు మద్దతుగా కేంద్రం మరిన్ని ప్రోత్సాహకాలు అందించాల్సిన అవసరం కూడా ఉంది.

భారంగా మారిన పన్ను పోటు

స్వల్ప, మధ్య ఆదాయ వర్గాలపై పన్ను పోటు అధికంగా ఉంటోంది. జీఎస్టీ వంటి పరోక్ష పన్నుల విషయంలో ప్రభుత్వం పెద్దగా చేసేదేమీ ఉండదు. ఎందుకంటే వాటిపై కేంద్ర, రాష్ట్ర ఆర్థిక మంత్రులతో కూడిన జీఎస్టీ మండలి నిర్ణయం తీసుకుంటుంది. కానీ వంట నూనెల వంటి అత్యవసరాలపై దిగుమతి సుంకాలను తగ్గించడం, పెట్రోలియం ఉత్పత్తులపై పన్నుల్ని హేతుబద్ధీకరించడం వంటి చర్యల ద్వారా కొంత ఊరట కల్పించవచ్చు. దిగువ, మధ్య తరగతి వారిపై ఆదాయపన్ను భారాన్ని తగ్గించాల్సిన అవసరం కూడా ఉంది. ఈ డిమాండ్ ఎప్పటి నుండో వినిపిస్తోంది. ఆదాయపన్నును తగ్గిస్తే ప్రజల జేబుల్లో మరింత డబ్బు చేరుతుంది.

కేంద్ర బడ్జెట్‌లో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఈ కీలక అంశాలపై దృష్టి సారించి తమకు ఊరట కలిగించే చర్యలు చేపట్టాలని పేద, మధ్య తరగతి ప్రజలు కోరుకుంటున్నారు.



జెండా ఆవిష్కరణ చేస్తున్న సీఎస్ శాంతి కుమారి



లోకాయుక్త ఆఫీసులో..



టీజీపీఎస్సీలో..



టీఎన్జీఓలో..

అంతం కాదు ఆరంభం

భారమైనా ప్రజలకు సంక్షేమ పథకాలు అందజేస్తాం

రాజ్యాంగాన్ని మార్చే కుట్రలను అడ్డుకుంటాం

పదేండ్లు దోచుకుని ప్రజలను పట్టించుకోని బీఆర్ఎస్ :

నాలుగు సంక్షేమ పథకాల పంపిణీలో డిప్యూటీ సీఎం భట్టి



నవతెలంగాణ-కొణిజర్ల/ ముదిగొండ

రాష్ట్ర ప్రభుత్వం పేదల కోసం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అమలు చేసేందుకు ప్రయత్నిస్తున్నామని, ఇది అంతం కాదని ఆరంభం మాత్రమేనని ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఖమ్మం జిల్లా కొణిజర్ల మండలం చిన్నగోపతి గ్రామంలో ప్రజాపాలన నాలుగు పథకాలు (ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు) ప్రారంభోత్సవ గ్రామ సభలో ఆయన పాల్గొని ప్రారంభించారు. అనంతరం స్థానిక ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ఆధ్వర్యంలో జరిగిన సభలో ఆయన మాట్లాడారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు పథకాలకు ప్రతేడాది రూ.45 వేల కోట్లు ఖర్చవుతాయని, భారమైనా ప్రజలకు సంక్షేమ పథకాలు అందించేందుకు వెనకడుగు వేయబోమని తెలిపారు. నాలుగు గోడల మధ్య కూర్చొని పథకాలు అమలు చేయబోమని, గ్రామ సభల ద్వారానే లబ్ధిదారుల ఎంపిక జరుగుతుందన్నారు. గ్రామ సభల్లో పేర్లు రాని లబ్ధిదారులు అధైర్య పడొద్దని, సంక్షేమ పథకాలకు నిరంతరం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

పదేండ్ల పాటు పరిపాలించిన బీఆర్ఎస్.. ఒక్క రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇల్లు ఇవ్వలేకపోకపోవడం సిగ్గు చేటన్నారు. పదేండ్లు ప్రజల నుంచి పన్నుల రూపంలో దోచుకొని దాచుకోవడం తప్ప ప్రజలకు ఒరగబెట్టింది ఏమిలేదని తెలిపారు. పైగా మిగులు బడ్జెట్ ఉన్న రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చి రాష్ట్ర ప్రజలను మోసం చేశారని విమర్శించారు. దేశంలో భారత రాజ్యాంగాన్ని మార్చే కుట్ర జరుగుతుందని, అందరం కలిసి ఐక్యంగా అడ్డుకోవాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. ప్రతి ఒక్కరూ రాజ్యంగానికి లోబడి ఉండాలని, రాజ్యంగం కల్పించిన హక్కులను కాపాడుకోవాలన్నారు.

పెండింగ్ రుణమాఫీ త్వరలోనే పూర్తి చేస్తాం

ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇన్‌చార్జి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

ప్రజలకిచ్చిన ప్రతి హామీని క్రమపద్ధతిలో అమలు చేస్తామని, పెండింగ్ రుణమాఫీ సైతం త్వరలో పూర్తి చేస్తామని ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇన్‌చార్జి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. ప్రభుత్వ పథకాలకు మోడల్ గ్రామంగా ఎంపికైన ముదిగొండ మండలం ఖానాపురంలో ఆదివారం రాష్ట్ర ప్రభుత్వ నాలుగు పథకాలను ఆయన లాంఛనీయంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో.. పదేండ్ల నుంచి రేషన్ కార్డు లేక బియ్యాన్ని రూ.50 పెట్టి కొనుక్కుంటున్నామని గ్రామానికి చెందిన చెందిన ఓ మహిళ మంత్రి ముందు వాపోయారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రేషన్ కార్డు లేని కుటుంబానికి తప్పకుండా కార్డులు అందజేస్తామని చెప్పారు. ఖానాపురం వంటి చిన్న గ్రామంలో నూతనంగా 107 ఇందిరమ్మ ఇండ్లు, 32 నూతన రేషన్ కార్డులు, 144 మంది రైతులకు రైతు భరోసా, 35 మందికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం అందజేస్తున్నామన్నారు. ఉగాది నుంచి రేషన్ కార్డు లబ్ధిదారులకు ప్రతి మనిషికి 6 కిలోల చొప్పున సన్న బియ్యం ఉచితంగా సరఫరా చేస్తామన్నారు.

భవిష్యత్తులో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మెరుగుపడిన వెంటనే రైతులకు ఇచ్చిన హామీ మేరకు ఎకరానికి రూ.15 వేలు పెట్టుబడి సహాయం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, సీపీ సునీల్ దత్, అదనపు కలెక్టర్ డా పి శ్రీజ, ఆర్డీవో నరసింహరావు, డీప్వీవో రాంబాబు, ట్రాన్స్ కో ఎస్ఈ సురేందర్, ముదిగొండ తహసీల్దార్ కె. సునీత ఎలిజబెత్, ఎంపీడీఓ ఎస్.శ్రీధర్ స్వామి, ఖానాపురం గ్రామ మాజీ సర్పంచ్ మాలోజి ఉషా గోవింద్, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు దొబ్బల సౌజన్య, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు పొట్ల నాగేశ్వరరావు, కొణిజర్ల పార్టీ మండల అధ్యక్షులు వడ్డే నారాయణ, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



నిబద్ధ కమ్యూనిస్టు ఐలయ్య

ఆయన మరణం పార్టీకి తీరని నష్టం

కాసాని ఐలయ్య సంతాప సభలో సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు బి.వెంకట్, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, పోతినేని సుదర్శన్



నవతెలంగాణ-సుజాతనగర్

కాసాని కాదు.. కమ్యూనిస్టు ఐలయ్య అని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు బి.వెంకట్, మాజీ ఎమ్మెల్యే సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, సుదర్శన్ అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు కాసాని ఐలయ్య శనివారం గుండెపోటుతో మృతి చెందిన విషయం తెలిసిందే. కాగా ఆదివారం ఆయన మృతదేహాన్ని జిల్లాలోని సుజాతనగర్ మండల కేంద్రంలో ప్రజల సందర్శనార్థం ఉంచారు. ఈ సందర్భంగా వెంకట్, జూలకంటి రంగారెడ్డి, పోతినేని సుదర్శన్‌రావు, సాయిబాబు తదితరులు ఆయన భౌతికకాయానికి నివాళు అర్పించారు. అనంతరం పార్టీ జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు అధ్యక్షతన నిర్వహించిన సంతాప సభలో వెంకట్, జూలకంటి మాట్లాడారు. చరిత్రలో నిలిచిపోయే నాయకుల్లో కొద్దిమందికే స్థానం లభిస్తుందని, అందులో కాసాని ఒకరని అన్నారు. ఆయన మరణం ఈ ప్రాంత ప్రజలకే కాదు, పార్టీకీ తీరని లోటని తెలిపారు. 50 సంవత్సరాల్లో అనేక ఉద్యమాలు చేశారని, నేటి యువతకి ఆదర్శప్రాయంగా నిలిచారని అన్నారు. బతికున్నప్పుడు త్యాగం చేసినా, చనిపోయిన కూడా తన భౌతికకాయం ఏదో ఒక విధంగా ఉపయోగపడాలని మెడికల్ కళాశాలకు ఇవ్వటం కూడా అతి పెద్ద త్యాగమని చెప్పారు. ఇటువంటి నాయకులు నేటి సమాజానికి చాలా అవసరమని, నేటి రాజకీయ నాయకులు ఈయనను చూసి స్ఫూర్తి పొందాలని అన్నారు. రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్‌రావు మాట్లాడుతూ.. ఇండ్ల స్థలం, పోడు భూముల పోరాటాల్లో ఎనిమిది వేల ఎకరాలు భూమిని పేదలకు పంచారని గుర్తుచేశారు. సీఐటీయూ జాతీయ ఉపాధ్యక్షులు ఎం.సాయిబాబు మాట్లాడుతూ.. నేటి తరంలో ఇలాంటి నాయకులు అరుదుగా కనిపిస్తారని, తన కోసం కాకుండా జీవితాంతం జనాల కోసం బతికిన ఒకే ఒక వ్యక్తి కాసాని అని అన్నారు. అనేక సమస్యలపై గుండె ధైర్యంతో పోరాడారని, తన మరణం కూడా జనాల కోసం పనిచేసే విధంగా ఉండాలని పరితపించిన వ్యక్తి అని కొనియాడారు. గొప్ప విప్లవకారుడని, నిరంతరం ప్రజల్లో ఉంటూ ప్రజా పోరాటాలు నిర్వహించారని అన్నారు. సీపీఐ జిల్లా కార్యదర్శి షబ్బీర్ పాషా మాట్లాడుతూ.. ఈ ప్రాంతం లో పీడిత ప్రజల కోసం ఎల్లప్పుడూ జనం దగ్గరే ఉంటూ వ్యవసాయ కార్మికులు కూలి రేట్ల కోసం పోరాటాలు చేశారని అన్నారు. అనంతరం కాసాని ఐలయ్య భౌతికకాయంతో ప్రభుత్వ ఆస్పత్రి వరకు అంతిమయాత్ర నిర్వహించి ఆస్ప త్రిలో అప్పగించారు. ఈ సంతాప సభలో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్, అన్నవరపు కనకయ్య, గొర్రెల మేకల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉడుత రవీందర్, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య, బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే రేగా కాంతా రావు, వనమా రాఘవ, కాంగ్రెస్ నాయకులు కోనేరు చిన్ని, కంచర్ల చంద్రశేఖర్, టీపీసీసీ సభ్యులు నాగ సీతారాములు, జేబీ శౌరి, సొసైటీ డైరెక్టర్ మండే వీర హనుమంతరావు, సీపీఐ(ఎం) జిల్లా నాయకులు అన్నవరపు సత్యనారాయణ, వీర్ల రమేష్, కొండపల్లి పవన్, తాళ్లూరి వెంకటేశ్వర్లు, మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ వెంకట పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

కామన్వెల్త్ దేశాల్లో భారత్‌లోనే క్యాన్సర్ కేసులు అధికం



న్యూఢిల్లీ : కామన్వెల్త్‌లోని ఇతర దేశాలతో పోలిస్తే భారత్‌లోనే క్యాన్సర్ ఉనికి అధికంగా ఉంది. 2008-2018 మధ్య కాలంలో దేశంలో క్యాన్సర్ నిర్ధారణ అయిన రోగుల సంఖ్య 35 శాతం పెరిగింది. భారత్‌లో ప్రతి తొమ్మిది మందిలోనూ ఒకరు తన జీవితకాలంలో ఎప్పుడో ఒకప్పుడు క్యాన్సర్ బారిన పడుతున్నారు. ఊపిరితిత్తులు, రొమ్ము క్యాన్సర్లు సర్వసాధారణమై పోయాయి. ఇక్కడ ఆందోళన కలిగించే ముఖ్య విషయమేమంటే భారత్‌లో క్యాన్సర్ కేసుల సంఖ్య అంతర్జాతీయ సగటును కూడా దాటిపోయే అవకాశాలు కన్పిస్తున్నాయని లాన్సెట్ అంకాలజీలో ఇటీవల ప్రచురితమైన ఓ పత్రం తెలిపింది. 2020లో దేశంలో 1.39 మిలియన్లుగా ఉన్న క్యాన్సర్ రోగుల సంఖ్య ఈ ఏడాది చివరి నాటికి 1.57 మిలియన్లకు చేరుకుంటుందని పత్రం సహ రచయిత డాక్టర్ భావనా సిరోహీ తెలిపారు.మన దేశంలో క్యాన్సర్ కేసుల్లో సుమారు 40 శాతం వరకూ పొగాకు వినియోగం కారణంగా నమోదవుతున్నవే. పొగాకు వినియోగంతో ఊపిరితిత్తులు, నోరు, గొంతు క్యాన్సర్లు వచ్చే ప్రమాదం అధికంగా ఉంది. ఆహారం సరిగా తీసుకోకపోవడం, శారీరక శ్రమ లేకపోవడం వల్ల 10 శాతం కేసులు నమోదవుతాయని డాక్టర్ భావనా సిరోహీ చెప్పారు. ఆమె ఛత్తీస్‌గఢ్‌లోని నయా రాయపూర్‌లో వేదాంత మెడికల్ రిసెర్చ్ ఫౌండేషన్ వైద్య డైరెక్టర్‌గా పనిచేస్తున్నారు. యాభై ఆరు కామన్వెల్త్ దేశాల్లో క్యాన్సర్ మహమ్మారి ఉనికి కన్పిస్తోందని, 2008-2018 మధ్యకాలంలో ఈ దేశాల్లో క్యాన్సర్ వ్యాధిగ్రస్థుల సంఖ్య 35 శాతం పెరిగిందని కామన్వెల్త్‌లోని లాన్సెట్ అంకాలజీ కమిషన్‌లో ప్రచురితమైన పత్రం తెలియజేస్తూ ఇది ఆందోళన కలిగించే పరిణామమని చెప్పింది. ఆస్ట్రేలియా, కెనడా వంటి పెద్ద దేశాల్లోనూ, భారత్ వంటి అధిక జనాభా కలిగిన దేశాల్లోనూ, బార్బడాస్, బ్రూనై వంటి చిన్న దేశాల్లోనూ క్యాన్సర్ ఉనికి అధికంగా ఉందని, ఈ మహమ్మారిపై పోరాడేందుకు సమగ్ర కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకోవాలని ఆ పత్రం సూచించింది.

120 మున్సిపాల్టీలకు స్పెషల్ ఆఫీసర్ల నియామకం

ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

పదవీ కాలం ముగిసిన మున్సిపాల్టీలు, కార్పొరేషన్లకు సర్కార్ ప్రత్యేక అధికారులను నియమించింది. ఈ మేరకు ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి ఎం.దానకిషోర్ ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్రంలోని 120 మున్సిపాల్టీలు, 9 కార్పొరేషన్లకు ఆదివారంతో పదవీకాలం ముగియనుండగా, కరీంనగర్ కార్పొరేషన్‌కు మాత్రం ఈనెల 28తో ముగుస్తుంది. కాగా నస్పూర్ మున్సిపాల్టీని మంచిర్యాలలో, కొత్తపల్లిని కరీంనగర్ కార్పొరేషన్ ప్రభుత్వం విలీనం చేసింది. ఈ క్రమంలో మిగతా 120 మున్సిపాల్టీలు, 10 కార్పొరేషన్లకు స్పెషల్ అధికారులను నియమించారు.. కొత్తగా ఎన్నికలు జరిగి, పాలక వర్గం అధికారం చేపట్టే వరకు వీరు ఆ పదవిలో కొనసాగనున్నారు.

ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు కృషి

తెలంగాణ ప్రజలకు సీఎం రేవంత్‌రెడ్డి వీడియో సందేశం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ప్రజా పాలనలో ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, కొత్తరేషన్‌కార్డుల పంపిణీ పథకాల ప్రారంభం సందర్భంగా ప్రజలకు సీఎం వీడియో సందేశమిచ్చారు. ఈ సందర్భంగా నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలకు 76వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

రాష్ట్రాన్ని చుట్టుముట్టిన సమస్యలను పరిష్కరిస్తూ, ఇచ్చిన గ్యారంటీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ముందుకు వెళ్తున్నామన్నారు. పేద ప్రజలందరికి అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందాలని ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను పెద్ద మనసుతో ఆశీర్వదించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

మినిమం చాలు మిత్రమా...

ఒక్కో బంధాన్ని
భుజం నుండి దింపేసుకోవాలి
ఎవరి దుఃఖాన్ని వారే
మోయడానికి అలవాటు పడాలిగా

ఒంటరి తనాన్ని
దేహం అంతా కప్పుకోవాలి
తడుము దామని వెతికినా
తన వారు దరికి రాని

రోజు వుండ వచ్చు

షాంపూ సాచెట్ దండలా వున్న
కాంటాక్ట్ లిస్ట్ ఖాళీ అయి
వెతికి వెతికి ఎంతో నొక్కినా
అందుబాటులో లేరని ఆన్సర్ రావొచ్చు

తేలికగా తేలిపోదాం

దిల్ కా తుకడాలను డిలీట్ చేయాలి
బాకీలు బంధాలు
మరో జన్మకు పోస్టింగ్ చేయలేం

మినిమలిజం నయా ఇజం
అతి తక్కువ అనుబంధాలతో
పొద్దు మాపును తోస్తూ

అంతిమ ప్రయాణానికి సిద్ధం అవ్వాలి


స్మాల్ పెగ్ చాలు మిత్రమా
నిద్రలో నిండా మునిగి పోతే
కొత్త కలలు మొలకెత్తు తాయి
మనసుకు మోహించడం
తగదు ఇంకా...

- దాసరి మోహన్, 9985309080



మత్స్యకార కులాల జీవన చిత్రణ

మత్స్యకార కులాలన్నీ చేపల వేటను వృత్తిగా చేసుకొని జీవిస్తున్నాయి. అలా చేపల వేట పైనే ఆధారపడ్డ కులాలు, వర్గాలు మన రాష్ట్రంలో చాలా ఉన్నాయి. ప్రాంతాలవారీగా గమనిస్తే అగ్నికుల క్షత్రియ, బెస్త, పల్లి, వాడబలిజ, జాలరి, గంగపుత్ర, వన్యకుల క్షత్రియ, బోయ, నెయ్యల, పట్టపుకాపు- ఇలా వివిధ పేర్లతో వీరిని పిలుస్తుంటారు. ఇందులో ఎవరికి వారికి ప్రత్యేకమైన జీవన విధానం, ఆచార వ్యవహారాలు, వృత్తిపరమైన అలవాట్లు, కట్టుబాట్లు ఉన్నాయి.



విశాఖపట్నం సముద్రతీరం అంతటా ఊళ్లలో వాడబలిజలు ఎక్కువగా కనిపిస్తారు. వాళ్ల వృత్తి చేపలు పట్టడం. చేపలు పట్టే వాళ్ళని చాలా పేర్లతో పిలుస్తారు. ప్రధానంగా బెస్తలు, జాలర్లు అంటారు. వాడబలిజలు మాత్రం తమని తాము 'వాడోళ్లు' అనే చెప్పుకుంటారు. జాలర్లను వాళ్లకంటే కాస్త తక్కువ వాళ్ళుగా పరిగణిస్తారు. అనేక ఓడరేవులు, సువిశాలమైన సముద్ర తీర ప్రాంతంతో ఉన్న మన దేశంలో నౌకా నిర్మాణ కేంద్రాలు కూడా ఉండేటివి. ఆంగ్లేయుల నిర్బంధాలు- ఆంక్షల వల్ల అవన్నీ మూతబడ్డాయి. ఓడ నిర్మాణంలో పాలుపంచుకునే వాడబలిజలు నిరాశ్రయులై, గత్యంతరం లేక చేపలు పట్టుకునే వృత్తిలోకి మళ్లాల్సి వచ్చింది. అందుకే వారు "మేము పూర్వకాలంలో ఓడలు తయారు చేసే వాళ్ళం అనీ, ఏదో ఒక కాలంలో చేపలు పట్టుకునే వృత్తికి మారిపోయాం" అని అంటారు. ఒక విధంగా ఈ మారిన పరిణామ క్రమాన్ని ప్రసాద సూరి "మైరావణ" నవలలో చిత్రించడానికి ప్రయత్నం చేశారు.



కె పి అశోక్ కుమార్
9700000948

ఈ నవలలో పలు రకాల వలలు, అవి తయారు చేసే విధానం, వాటితో చేపలు పట్టడం, వలలో పడిన రకరకాల చేపల గురించిన వర్ణన ఉంది. అంతవరకు వెదురు బద్దలతో అల్లిన పుట్లలోనే చేపలు పట్టేవారు. ఇది మూడు నాలుగేళ్ల పని చేస్తుంది. తర్వాత మళ్లీ కొత్త పుట్టు చేయించుకోవాలి. మన్నిక- నాణ్యత కోసం మైరావుడు ఆలోచించి ఫైబర్‌తో పుట్టు చేయిస్తాడు. ఫైబర్ పుట్టు పనితనం బాగానే ఉండటం చూసి ఊర్లో జనాలు కూడా మెల్లమెల్లగా ఫైబర్ పుట్లు కట్టించుకోవడం మొదలెడతారు.

మైరావుడు అందరిలాగే వలతాళ్లు, పుట్టు, కత్తావలు చేసుకుని పాటోడ్డం మొదలెట్టాడు. పాటుపడటమే పాటోడ్డం. చేపలు పట్టడానికి వేటాడటం లాగే ఈ మాట కూడా ఎక్కువ వాడుతారు. అయితే పాటోడ్డటానికి అందరిలాగా మైరావుడు చేపలు కొనుక్కునే సేట్ల దగ్గర పెట్టుబడి తీసుకోలేదు. అది కొంతమందికి ఆశ్చర్యం అనిపించింది. మాచర్లలో మేదరి శీను దగ్గర ఓ మంచి దిట్టమైన గుండ్రటి బద్ద పుట్టు ఒకటి తయారు చేయించాడు. రెండు వాటమైన కత్తావలు, రెండు కుదురైన పుట్టుకర్రలు, నాలుగు వలమూటలు- అయన్ని ఏసుకొని మైరావుడు ఏటకు వెళ్తే చేపలు ఎదురువచ్చి వలలో పడిపోయేవి. ఊర్లో జనాలు మైరావుడి పాటుకు కుళ్ళుకునే వాళ్లు. పైగా చేపలు బాగా పడే జాగాలు అంజనం ఏసి చూసినట్టు పోయి అక్కడే వలలు ఏసివోడు.


రామాయణం (అవాల్మికం) లో కనిపించే జిత్తులమారి, సాహస వీరుడు మైరావణుడికి ఈనాటి సాంఘిక రూపమే "మైరావణ" నవల. ఈ నవలలో మైరావుడు చేసే పనులు, సాహసాలకు ప్రజలు కల్పనలు, అతిశయోక్తులు జోడించి అతన్ని ఒక జానపద కథానాయకుడిగా చెప్పుకునే విధానం ఇందులో కనిపిస్తుంది.

రాను రాను చేపలు పట్టడంలో కూడా కొత్త పద్ధతులు వచ్చాయి. బాంబులతో చేపలు పట్టడం మొదలుపెట్టారు.

ఆ ఏడాది కాలవ పాటు ఇరుక్కుమేసింది. పుట్లు అన్నీ చేపల బరువుకి దండి (అంచులు) దాకా మునిగిపోయి ఒడ్డుకు వస్తున్నాయి. ఆడా మగా పిల్లా జెల్లా అంతా నీళ్లలోనే ఉన్నారు. రాత్రి వేసిన వలలు ఉదయం ఎత్తేసి, మళ్ళీ అప్పుడే ఏసేసి, పడిన చేపలు జీపు దగ్గర గుమాస్తాలకి జోకేసి, మధ్యాహ్నం అన్నాలు తినేసి, మళ్ళీ నీళ్లలోకి వెళ్లి ఉదయం వేసిన వలలు ఎత్తివేసేసి, సాయంత్రం మళ్లీ చేపలు జోకేస్తున్నారు. ట్రేలు సరిపోవడం లేదు. ఐస్ మిగలట్లేదు. చేపల జీపు ఎప్పటికప్పుడు మాచర్ల వెళ్లి రావాల్సి వస్తుంది. రవ్వలు, చిత్తర్లు ఇరగబడి తగిలేస్తున్నాయి. ఇళ్ల దగ్గర ఆడోళ్ళు కత్తిపీటల ముందు నుంచి లేవడం లేదు. ఉన్న చేపలు కోసి, ఉప్పు ఎట్టేలోపు జేసిన్ల కొద్దీ చేపలు వచ్చేస్తున్నాయి. ఐస్ లేక చేపలు కుళ్ళిపోతే 100 కిలోల చిత్తర చేప పారబోశారు.

బుగ్గవాగు చెరువులో నీళ్ల నిండిపోయాక ఆరునెల్లు చేపలు పట్టకూడదు. ఆ సమయంలో చాలా కుటుంబాలు తాత్కాలికంగా వలతాళ్లు, తట్టా బుట్టా సర్దుకొని లారీలకెత్తుకుని గుమ్మడం వస్తుంటాయి. అలా వచ్చిన కుటుంబాలు అక్కడ చేపలు కొనే శేట్ల దగ్గర పెట్టుబడి తీసుకొని కొత్తవలలు కొనుక్కొని, ఆ కొన్ని నెలలు చేపలు పట్టి, పెట్టుబడి అప్పు తీరిపోను మిగిలిన దానితో తిరిగి వెళ్తారు. దసరాకి ముందు వచ్చిన వాళ్ళు సంక్రాంతి తర్వాత వెళ్లిపోతారు.

రామాయణం (అవాల్మికం) లో కనిపించే జిత్తులమారి, సాహస వీరుడు మైరావణుడికి ఈనాటి సాంఘిక రూపమే "మైరావణ" నవల. ఈ నవలలో మైరావుడు చేసే పనులు, సాహసాలకు ప్రజలు కల్పనలు, అతిశయోక్తులు జోడించి అతన్ని ఒక జానపద కథానాయకుడిగా చెప్పుకునే విధానం ఇందులో కనిపిస్తుంది. తెలుగునాట నెలకొన్న సమకాలీన సంఘటనలు, రాజకీయాలను కూడా అత్యంత నేర్పుగా ఇందులో జోడించిన ఈ నవల, మ్యాజిక్ రియలిజం ధోరణిలో ఉండి పాఠకులను ఆకట్టుకుంటుంది.



కలకత్తా, నన్ను వెలివెయ్

కలకత్తా, నువ్వు నన్ను బహిష్కరించేట్టయితే
నేను వెళ్లేలోగా నా పెదాలను గాయపరుచు
కేవలం పదాలు మాత్రమే మిగిలి వున్నాయి
నా పెదవులపై నీ మృదువైన
చేతివేళ్ల స్పర్శతో పాటు
కలకత్తా, నేను రాత్రిలోకి జారుకునేలోగా
నా కళ్లను తగులబెట్టెయ్

ధాకురియా పక్కసందులో తలలేని శవం
దెబ్బతిన్న యువకుడు
తన మెదడును వెదజల్లాడు
పొంచి వున్న నిశ్శబ్దం
నిన్ను పాతల్ దంగా దారిలోకి తీసుకెళ్తుంది
అక్కడ, నీపై పగ ద్వేషం లేకపోయినా
వాళ్లు తుపాకీతో కాల్చి పారేస్తారు

కలకత్తా, నువ్వు నన్ను
బహిష్కరించేట్టయితే
నేను వెళ్లేలోగా నా కళ్లను కాల్చు
వాళ్లు నిన్ను అక్టెర్లోనీ
స్మారక స్థూపం నుంచి కిందకు లాగి

ఉబికిన వక్షోజాల క్రిందనున్న
ప్రతి పక్క టెముకనీ విరగ్గొడతారు
ఆగ్రహంతో పెల్లుబికిన
నీ కళ్ల నుంచి వేదనను పెకలిస్తారు
తొడల మధ్య బొయోనైట్ దించుతారు

కలకత్తా, వారు నిన్ను
జరాసంధుడిలా చీలుస్తారు
వాళ్లు నీ చేతులను ఇరువైపులా కట్టి
పదాలు లేని శిలువకు నిన్ను వేళాడదీస్తారు
నీ మౌనం నిరసన తెలిపినప్పుడు
వాళ్లు అన్ని పదాలనూ ఉరి తీస్తారు
అలా మీరు కలకత్తాను కలిసి,
కలగలిసిపోతారు
అప్పుడే వాళ్లు నిన్ను తగులబెట్టేస్తారు

కలకత్తా, నీ తొడలలో
దాచుకున్న ప్రతీకారాన్ని
నిశ్శబ్దంగా మాంసం
కనబడకుండా తగలడిపోనీ
నీకు ఆత్మహత్య చేసుకోవాలనిపిస్తే
రిక్షా ఎక్కి సోనాగచ్చివెళ్లు

చావడానికి సిద్ధంగా వున్న ఆడవాళ్ల కళ్లల్లో
నీ గర్వాన్ని చల్లార్చుకో
ఉజ్జల థియేటర్ బయట
నా కోసం వేచివుండు

తన గాయాలను మృత్యువు, ఆకలి
సోకక ముందే పిచ్చివాడైన
చేతుల్లేని కుష్టువాని నెత్తురు
నీ కోసం తీసుకొస్తాను

కేవలం విసుగెత్తిపోయి
చిత్పూర్ దగ్గర మరణించిన
ఆమె అలసటను చూపిస్తాను

ఎప్పుడూ రాని శృంగార రహిత యుద్ధం కోసం
బుర్రాబజార్ బోనులలో
ముడతలుపడ్డ ముఖాలలో
మోహాన్ని దాచేసుకున్న
వృద్ధ కన్యలను చూపిస్తాను
శీతాకాలం వారి తొడల మధ్య
ప్రవేశించిన తరువాత
వారి కళ్లలో మిగిలిన కామాన్ని చూపిస్తాను

కలకత్తాను కళ్లలో పొదవుకుని మరణించిన
వీధి వ్యాపారిని కూడా చూపిస్తాను
కలకత్తా, నువ్వు నన్ను బహిష్కరించేట్టయితే
నేను వెళ్లేలోగా నా చిత్తశుద్ధిని తగలెట్టెయ్

(ఈ నెల 8వ తేదీన కార్డియాక్ అరెస్ట్‌తో కన్నుమూసిన ప్రముఖ కవి, చిత్రకారుడు, జర్నలిస్ట్, ఫిల్మ్ మేకర్, రాజకీయవేత్త ప్రీతిష్ నందికి నివాళి)

ఇంగ్లీష్ : ప్రీతిష్ నంది
తెలుగు : దేశరాజు

ఆధునిక 'ఆంగ్ల కవిత్వ' ధోరణులు

భారతీయ కవులపై ప్రభావం

ఆంగ్ల కవిత్వంలో ఈ మధ్యకాలంలో చోటు చేసుకుంటున్న వినూత్న ధోరణులు సాహిత్య ప్రపంచానికే కాకుండా భారతీయ కవుల రచనల్లో కూడా విప్లవాత్మక మార్పులను తెచ్చాయి. సామాజిక న్యాయం, వ్యక్తిగత భావోద్వేగాలు, సాంస్కృతిక సంక్లిష్టత వంటి అంశాలను ఆధునిక కవులు తమ రచనల ద్వారా వ్యక్తీకరిస్తున్నారు. ఈ ధోరణుల ప్రభావాన్ని మనం రుపీ కౌర్, సుశీల దేవి, కె. శ్రీకాంత్ రెడ్డి వంటి ప్రముఖుల రచనల్లో స్పష్టంగా చూడవచ్చు.

రుపీ కౌర్ : వ్యక్తిగత భావోద్వేగాల శక్తి : రుపీ కౌర్ తన కవిత్వం ద్వారా మనిషి ఆత్మను మృదుత్వంతో మేల్కొల్పుతారు. ఆమె ***"Milk and Honey"*** లోని పంక్తులు.

"You were a dragon long before he came around and said you could fly. You will remain a dragon long after he's left."




ఈ పంక్తులు స్వతంత్రమైన వ్యక్తిత్వాన్ని, స్త్రీ ఆత్మవిశ్వాసాన్ని ప్రతిఫలిస్తున్నాయి. ఈ ధోరణి భారతీయ కవయిత్రులైన సుశీలా దేవి వంటి వారి కవిత్వంలోనూ కనిపిస్తుంది. ఉదాహరణకు, సుశీలా దేవి రచన "సమాన హక్కుల కోసమైన నినాదం" లో **"పాత చక్రాల శబ్దం ఆగిపోవాలి, కొత్త భూములు కలవాలి మా అడుగుల క్రింద."**

ఈ రెండు రచనలు వ్యక్తిగత సంఘర్షణల నుండి సామాజిక పోరాటాల దిశగా కవిత్వాన్ని విస్తృతపర్చడం ఎలా జరుగుతుందో తెలియజేస్తాయి.

కె. శ్రీకాంత్ రెడ్డి : గ్లోబల్ అంశాల భావపరిచయం : కె. శ్రీకాంత్ రెడ్డి తన రచన ***"Facts for Visitors"***లో వలసల మూలంగా వచ్చిన భావోద్వేగాలను చర్చిస్తారు.

"To cross a sea is to leave a memory of salt, and take the weight of water."

ఈ పంక్తులు వలస జీవనంలో అనుభవించే దుఃఖాన్ని, సంఘటనల తేటతెల్లతను చక్కగా ప్రతిబింబిస్తాయి. ఇదే విధంగా, శంకరన్ కిషోర్ తన కవితల్లో సంప్రదాయ పఠనాన్ని ఆధునిక సమస్యలతో మేళవిస్తారు. తన రచన "ప్రకృతి శ్లోకం" లో పంచ మహా భూతా లను వినియోగించి పర్యావరణ పరిరక్షణ కోసం పిలుపునిచ్చారు.





డా.కోలాహలం రామ్‌కిశోర్
9849328496

"భూమి అంతరి పిడుగుల నిద్ర, నీరే మాకు జీవన గీత."

ఇదే ఆధునిక ఆంగ్ల కవిత్వం భారతీయ కవుల పాఠకులను ఎలా ప్రభావితం చేస్తుందో సూచిస్తుంది.

స్పోకెన్ వర్డ్ పోయెట్రీ : సామాజిక న్యాయం కోసం వేదిక - స్పోకెన్ వర్డ్ కవిత్వం ప్రదర్శన కవిత్వానికి కొత్త ఊపును తెచ్చింది. ఉదాహరణకు, బ్లాక్ లైవ్స్ మ్యాటర్ ఉద్యమంపై అమెరికన్ కవి రుడి ఫ్రాన్సిస్ రచనలతో ప్రభావితమైన భారతీయ కవి గౌతమ్ దీపకర్ తన రచన "కురుక్షేత్రం నేటి కాలం" లో దళిత సమస్యలను వ్యక్తీకరిస్తారు.

"అభిమన్యుల కవచాల్లే రక్షణ, కానీ ఈ దళిత గుండెకు ఆ గుణమేమి దక్కలేదు."

ఇలాంటి వేదికల ద్వారా కవులు సామాజిక విప్లవానికి అనుకూలంగా ప్రజల మనస్సులను ఆకర్షిస్తున్నారు.

ఇన్‌స్టా పోయెట్రీ : సాంకేతికతతో భావలయనం - సాంకేతిక పరిజ్ఞానం ఆధునిక కవిత్వంలో కొత్త రుచిని తెచ్చింది. రుపీ కౌర్ వంటి కవులు ఇన్‌స్టాగ్రామ్ ద్వారా కవిత్వాన్ని ప్రజల వద్దకు తీసుకెళ్తున్నారు. ఇందుకు ప్రభావితమైన భారతీయ కవులు కవిత్వాన్ని మరింత సంక్షిప్తంగా, కానీ ఆలోచింపజేసే విధంగా రాయడం ప్రారంభించారు. ప్రియాంక దూబే తన కవిత ***"Unheard Women"*** లో:

"We whisper, not because we are weak, but because the storm listens better in silence."

సాంకేతిక పరిజ్ఞానం ఆధునిక కవిత్వంలో కొత్త రుచిని తెచ్చింది. రుపీ కౌర్ వంటి కవులు ఇన్‌స్టాగ్రామ్ ద్వారా కవిత్వాన్ని ప్రజల వద్దకు తీసుకెళ్తున్నారు. ఇందుకు ప్రభావితమైన భారతీయ కవులు కవిత్వాన్ని మరింత సంక్షిప్తంగా, కానీ ఆలోచింపజేసే విధంగా రాయడం ప్రారంభించారు.

ఈ విధానాలు భారతీయ కవిత్వాన్ని యువతకు చేరువ చేస్తున్నాయి.

సంప్రదాయ-ప్రయోగాల మేళవింపు - భారతీయ కవులు తమ కవిత్వంలో సంప్రదాయ మూలాలను ఆధునిక ప్రయోగాలతో మేళవిస్తున్నారు. ఉదాహరణకు, ప్రసిద్ధ కవి వేదాంత శర్మ తన "గజలులో గోదావరి" అనే కవితలో, ఉర్దూ గజల్ శైలిని(సినారే,దాశరథీ) తెలుగు జీవిత చిత్రాలతో మేళవించారు.

"చల్లటి గోదావరి రేఖ, నీ లోపలి అగ్నికి దారంగా ప్రవహించాలి."

ఈ ప్రయోగాత్మకత భారతీయ కవిత్వాన్ని కొత్త దశదిశలోకి నడిపిస్తోంది.

మొత్తానికి, ఆధునిక ఆంగ్ల కవిత్వ ధోరణులు భారతీయ కవుల రచనల్లో కొత్త కోణాలను సృష్టిస్తున్నాయి. ఇవి కేవలం సాహిత్య ప్రక్రియను మాత్రమే మార్చడంమే కాకుండా, సమాజానికి కొత్త దృక్కోణాన్ని అందించడంలో కీలకంగా ఉన్నాయి.

30న 'గూడు చెదిరిన దృశ్యం' ఆవిష్కరణ

కొండి మల్లారెడ్డి కవితా సంపుటి "గూడు చెదిరిన దృశ్యం" కవిత్వం ఆవిష్కరణ సభ 30 జనవరి, గురువారం తెలంగాణ రచయితల వేదిక ఆధ్వర్యంలో సాయంత్రం 6 గంటలకు సిద్ధిపేట ప్రెస్‌క్లబ్‌లో జరుగుతుంది. ప్రొఫెసర్ కోదండరాం, జూకంటి జగన్నాథం, బూర్ల వేంకటేశ్వర్లు, పర్కపెల్లి యాదగిరి, గఫూర్ శిక్షక్ హాజరవుతారు. సభను విజయవంతం చేయగలరని కోరుతున్నాం.

సైన్స్ ఫిక్షన్ కథల పోటీ -2025

జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా బాలబాలికల కోసం సైన్స్ ఫిక్షన్ కథల పోటీలను నిర్వహిస్తున్నారు. ఆరవ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు విద్యార్థులు తెలుగు భాషలోనే రచనలను ఆహ్వానిస్తున్నారు. పది కథలకు రూ.1000/- బహుమతి చొప్పున అందజేయనున్నారు. ఎనిమిది పేజీలకు మించకుండా రాసి, ప్రిన్సిపల్ ధృవీకరణ పత్రాన్ని జత చేసి ఫిబ్రవరి 20లోగా వి.ఆర్. శర్మ, 304, ఎండికోస్ కౌంటి అపార్ట్‌మెంట్, జెక్ కాలనీ, వీధి నెం. 2. సనత్‌నగర్, హైదరాబాద్ - 018, సెల్ : 9177887749 ; గరిపెల్లి అశోక్, 404, వి.యల్.ఆర్. రెసిడెన్సీ, శ్రీనివాస నగర్, సిద్ధిపేట్ - 502103, సెల్ : 9849649101 చిరునామాలకు పంపవచ్చు.

సాహితీ వార్తలు

నేడు డా.పోతుకూచి సాంబశివరావు 97వ జయంతి ఉత్సవాలు

అఖిల భారతీయ భాషా సాహిత్య సమ్మేళన్ తెలంగాణ శాఖ ఆధ్వర్యంలో డా. పోతుకూచి సాంబశివరావు 97వ జయంతి ఉత్సవాలు నేడు సోమవారం ఉదయం 10:30లకు హైదరాబాద్‌లోన అశోక్‌నగర్ కల్చరల్ వెల్ఫేర్ అసోసియేషన్ సంస్కృతి కేంద్రంలో ఆచార్య కడారి సత్యమూర్తి సభాధ్యక్షతన నిర్వహించ నున్నారు. ముఖ్య అతిథిగా ఆచార్య డా॥ గంగిశెట్టి లక్ష్మీ నారాయణ, విశిష్ట అతిథిగా డా॥ టి.గౌరీ శంకర్, ఆత్మీయ అతిథిగా ఆచార్య డా॥ కసిరెడ్డి వెంకట రెడ్డి, గౌరవ అతిథిగా బైసా దేవదాస్‌లు పాల్గొననున్నారు.

హోషియారీ

తాతలకాలం నుంచీ
మా పాతింట్లో గోడకు
వేలాడేసిన గడియారంలో లోలకం
ఉయ్యాలూగినట్టు అటూ ఇటూ
ఊగుతూ
టిక్కి టిక్కి మనేది



ఇప్పుడు గోడకు కొట్టిన
క్లాక్‌లో సెకండ్ల ముళ్ళు
బండి చక్రంలా
గుండ్రంగా తిరుగుతూ
చక్కర్లు కొడుతోంది

కొత్తగా ముంజేతికి కట్టిన
వాచీ లోనేమో
1 2 3 అంటూ అంకెలు
వెలుగుతూ ఆరుతూ వున్నాయి

దశాబ్దాలుగా
నా లోపల గుండేమో
లబ్ డబ్ అంటూ
కొట్టుకుంటూనే వుంది

అన్ని ఇసిరెలూ మారాయి
అన్ని విలువలూ మారాయి


నేనే ఇంకా గతి తప్పలేదు
మనసూ మారలేదు
హోషియారీ నేర్వలేదు




- వారాల ఆనంద్

తెలంగాణ 'కథా కచ్చీరు'

డెబ్బయి రెండు కథలు, కథకుల గురించి రాసిన సాహిత్య వ్యాసాలతో వెల్దండి శ్రీధర్ తెచ్చిన సంకలనం 'కథా కచ్చీరు'. ఇందులోని కథా వస్తువులన్నీ ప్రధానంగా తెలంగాణ స్థానికత నేపథ్యంగా సాగినవి. తెలంగాణ నేలపై జరిగిన అనేక పోరాటాలు, ఉద్యమాలు, ఇక్కడి సంస్కృతి, జీవన శైలులనాధారంగా చేసుకున్న కథలు కావడం మూలాన ఈ సంకలనంలోని వ్యాసాలు తెలంగాణ ప్రజల సంక్షుభిత జీవితాలు, వారి సంఘర్షణలను అద్దం పడతాయి.





డా.రూప్‌కుమార్ డబ్బీకార్
9177857389

నిజాం నిరంకుశ పాలన నాటి కాలంలోని స్థితిగతులను తెలిపే, గ్రామాల్లో దొరల పెత్తనం, తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలను ప్రతిబింబించే వస్తు వైవిధ్యంతో సాగే కథలను 'కథా కచ్చీరు' పేరుతో విశ్లేషిస్తూ తెలంగాణ ముఖచిత్రాన్ని మన ముందుంచే ప్రయత్నం చేసారు. శ్రీధర్ వ్యాసాలను చదువుతుంటే కథా రచయితలు స్త్రీలు, బడుగు జీవితాలపై, ఆదివాసీ గిరిజన జీవితాలపై ప్రత్యేక దృష్టి సారించారని తెలుస్తుంది. అలాగే వైవిధ్యంతో కూడుకొని సమకాలీన రాజకీయ, ఆర్థిక పరిస్థితులను వెలుగులోకి తెస్తాయి. ఇందులోని వ్యాసాలు చాలా వరకు 'సారంగ' వెబ్ మ్యాగజైన్ కాలమ్‌లో వచ్చినవి. జింబో రాసిన 'చెప్పులు' కథ ఒకవైపు దళితుల మీద దొరల పెత్తనాన్ని తెలుపగా, ఆదివాసీలపై అటవీ అధికారుల దోపిడీ, దౌర్జన్యాన్ని బి.ఎస్.రాములు కథ 'అడవిలో వెన్నెల'లో చూడవచ్చు. తెలంగాణలో బలహీన వర్గాలపైన పెత్తందారీ వ్యవస్థలే కాదు ప్రభుత్వాధికారుల అతి ప్రవర్తన కారణంగా ప్రజలు ఎలాంటి పీడనకు గురయ్యేవారో ఈ కథలు తెలుపుతాయి. సామాజికపరమైన సమస్యలు ఒక వైపు, కుటుంబ వ్యవస్థలోని పురుషాధిక్యతలు, మహిళలపై చూపే వివక్షలు, కుటుంబ హింస కూడా బాధకు గురిచేస్తాయి. ఈ దృష్టి కోణంతో రాసిన అన్వర్ కథ 'బక్రి'. భాగ్యలక్ష్మి 'జంగుబాయి కథ' గిరిజన స్త్రీల సమస్యలపై దృష్టి పెట్టగా దిలావర్ 'ఉరితాళ్లు' చేనేత కార్మికుల సంక్షుభిత జీవితాలకు అద్దం పడుతోంది. తెలంగాణ కథకుల్లో అల్లం రాజయ్యది ఒక ప్రత్యేకమైన శైలీ, శిల్పం. ఈ పుస్తకంలో 'ఎద్దు' కథను ప్రస్తావించడం జరిగింది. ఈ కథ గ్రామీణ ప్రజల అమాయకత్వాన్ని, వారిపై జరుగుతున్న ఆధిపత్య వర్గాల ప్రచ్ఛన్న దాడిని ప్రతీకాత్మకంగా దర్శింపజేస్తుంది. భండారు అచ్చమాంబ 'స్త్రీ విద్య' కథ, పి.వి.నరసింహారావు కథ 'గొల్ల రామవ్వ', సి. వి.కృష్ణారావు 'నోటీసు' కథ, దాశరథి 'నిప్పపూలు', బిరుదురాజు 'పీడకల', ముదిగంటి సుజాతా రెడ్డి 'విసుర్రాయి' కథల నుండి శీలం భద్రయ్య 'లొట్టపీసు పూలు' కథ వరకు వైవిధ్యంతో కూడిన వివేచనాత్మక వ్యాసాలున్నాయి.

తెలంగాణ పాత తరం, కొత్త తరం కథకుల కథలను పరిచయం చేయడంతో తెలంగాణ కథను ఏ విధంగా చూడవచ్చు, కథా వస్తువు ఎన్నిక, సమస్యను చూపడంలో రచయితల మనోభావన, వ్యక్తీకరణలు ఒక్క చోట చదవగలిగే అవకాశం వుంది. వర్తమాన కథాసాహిత్య పరిశోధకులకు, విమర్శకులకు తెలంగాణ కథా సాహిత్య కాన్వాసును ఒక్క చోట చూసే అవకాశం ఉంటుంది. రెండు తరాల మధ్య స్థల కాలాదుల ప్రభావం కథల్లో ఏ విధంగా ప్రతిఫలించాయి అన్నది కూడా గమనించవచ్చు. లబ్ధప్రతిష్ఠులైన కథకుల కథలు, యువ రచయితల కథల పైన విమర్శ, సమీక్షా వ్యాసాలతో సాహిత్యాన్నీ అధ్యయనం చేసే వారికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. తెలంగాణ కథాకథనంపై కచ్చీరు పెట్టిన అఫ్సర్ చక్కటి ముందుమాట రాశారు. తను చెప్పినట్లుగా కథానిర్మాణం, కథా విస్తృతిని అర్థం చేసుకోవడానికి ఉపయోగపడే మౌలికమైన అంశాలను ఇందులో అన్వేషించవచ్చు. శ్రీధర్ ప్రతి వ్యాసానికి కథా వస్తువు వివరణ, శిల్ప వైవిధ్య ప్రస్తావన చేయడంతో పాటు కథకుల నేపథ్యాన్ని స్పర్శించడం అభినందించదగిన విషయం.

సామాజికపరమైన సమస్యలు ఒక వైపు, కుటుంబ వ్యవస్థ లోని పురుషాధిక్యతలు, మహిళలపై చూపే వివక్షలు, కుటుంబ హింస కూడా బాధకు గురిచేస్తాయి. ఈ దృష్టి కోణంతో రాసిన అన్వర్ కథ 'బక్రి'. భాగ్యలక్ష్మి 'జంగుబాయి కథ' గిరిజన స్త్రీల సమస్యలపై దృష్టి పెట్టగా దిలావర్ 'ఉరితాళ్లు' చేనేత కార్మికుల సంక్షుభిత జీవితాలకు అద్దం పడుతోంది. తెలంగాణ కథకుల్లో అల్లం రాజయ్యది ఒక ప్రత్యేకమైన శైలీ, శిల్పం.

దర్వాజ పేజీపై మీ అభిప్రాయాలను, సూచనలను, సలహాలను, రచనలను darwajapage@ gmail.com కు పంపించగలరు. చిరునామా : దర్వాజ, నవతెలంగాణ, ప్లాట్‌నెం. 21/1, అజమాబాద్, ఇండస్ట్రియల్ ఏరియా, బాగ్‌లింగంపల్లి, హైదరాబాద్- 500020

ఉత్తమ అధికారిగా జమ్మికుంట కమిషనర్

కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు



అవార్డు అందుకుంటున్న మున్సిపల్ కమిషనర్

నవతెలంగాణ - జమ్మికుంట

రాష్ట్రవ్యాప్తంగా ఇంటిపన్ను వసూళ్లలో అగ్రగామిగా, జిల్లా వ్యాప్తంగా ప్రజాపాలన కార్యక్రమాలు అత్యున్నతంగా నిర్వహించినందుకు, మెప్మా కార్యక్రమంలో ముందుండి నడిపించినందుకు ఉత్తమ అధికారిగా జమ్మికుంట మున్సిపల్ కమిషనర్గా మహమ్మద్ అయాజ్ ఎంపికయ్యారు. ఈ మేరకు ఆదివారం గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రంతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కమిషనర్ అయాజ్ మాట్లాడుతూ.. తనకు ఈ గుర్తింపు రావడానికి నా ఉద్యోగుల సహకరమేనని అన్నారు. ఆయనకు మున్సిపల్ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

జిల్లాలో అభివృద్ధి శంఖారావం

- సంక్షేమ ఫలాలు ప్రజల సొంతం
- గణతంత్ర దినోత్సవ వేడుకల్లో కరీంనగర్ కలెక్టర్ పమేలా సత్పతి



కరీంనగర్ : మాట్లాడుతున్న కలెక్టర్

నవతెలంగాణ - కరీంనగర్

కరీంనగర్ జిల్లా కేంద్రంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఉత్సాహభరితంగా జరిగాయి. జిల్లాలోని ప్రముఖులు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. వేదికపై జాతీయ జెండాను ఆవిష్కరించిన కలెక్టర్ పమేలా సత్పతి ప్రసంగంలో జిల్లాలో అమలవుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి ప్రణాళికలను వివరించారు. జిల్లాలో భూమిలేని వ్యవసాయ కూలీలకు అదనపు భరోసా అందించేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ద్వారా ఇప్పటివరకు 16,565 మంది లబ్దిదారులను గుర్తించి 6,000 రూపాయల చొప్పున సాయం అందించినట్లు తెలిపారు. రైతులను ఆర్థికంగా చైతన్యవంతులుగా మార్చేందుకు రైతు భరోసా పథకం కీలక పాత్ర పోషిస్తోందని కలెక్టర్ తెలిపారు. ఎకరానికి రూ.12,000 చొప్పున అందిస్తున్న ఈ పథకం ద్వారా రైతులకు నూతన ఉత్సాహం కల్పించామని అన్నారు. ప్రతి కుటుంబానికి భరోసా-ప్రతి ఇంటికీ అన్నం అనే నినాదంతో రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియ పూర్తి చేసినట్లు తెలిపారు. 40,000 మందికి పైగా దరఖాస్తులను పరిశీలించి, అర్హులైన వారికి కార్డులు జారీ చేయనున్నట్టు వెల్లడించారు. రాష్ట్ర మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించేందుకు చేపట్టిన మహాలక్ష్మి పథకం ద్వారా జిల్లాలో 3 కోట్ల మందికి పైగా ప్రయాణించి 125 కోట్ల రూపాయల లబ్ది పొందారని వివరించారు. జిల్లాలోని అమ్మ ఆదర్శ పాఠశాలలు, ఇతర ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల అభివృద్ధికి 14 కోట్ల రూపాయలు ఖర్చు చేసి విద్యార్థుల భవిష్యత్‌కి బలం చేకూర్చినట్లు వివరించారు. ప్రజల ఆరోగ్యాన్ని మెరుగుపర్చేందుకు చేపట్టిన రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకంలో కొత్త చికిత్సలను చేర్చి 20,000 మందికి ఉచిత వైద్యం అందించినట్లు తెలిపారు. హుజురాబాద్ ఆస్పత్రి నేషనల్ క్వాలిటీ అవార్డుకు ఎంపిక కావడం గర్వకారణమని తెలిపారు. సన్నరకం వడ్లకు క్వింటాలుకు 500 రూపాయల బోనస్ ప్రకటించి, రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేసినట్లు తెలిపారు. జాతీయ స్థాయి క్రీడలలో జిల్లా క్రీడాకారులు సత్తా చాటారని, సీఎం కప్ పోటీల్లో పతకాలు సాధించిన వారిని ప్రత్యేకంగా అభినందించారు. జిల్లాలో ప్రతి రంగాన్ని సమగ్రమైన అభివృద్ధి దిశగా ముందుకు తీసుకువెళ్లే ప్రయత్నంలో ప్రజల సహకారం కీలకమని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. ప్రజల సహకారంతో మరింత ఉన్నతంగా జిల్లాను తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు.

నవతెలంగాణ - జమ్మికుంట

జమ్మికుంట పట్టణం తోపాటు మండలంలోని 20 గ్రామ పంచాయతీలలో, ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలలో ఆదివారం గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ రమేష్‌బాబు, మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ ఆయాజ్, ఎంపీడీవో భీమేష్, మార్కెట్ సెక్రటరీ ఆర్ మల్లేశం, పట్టణ సీఐ వరగంటి రవి, రూరల్ సీఐ కిషోర్, ఎంఈఓ మంథని హేమలత, సింగిల్ విండో అధ్యక్షుడు సంపత్ వారి కార్యాలయాల్లో జాతీయ జెండా ఎగురవేశారు. గాంధీ చౌరస్తాలో మున్సిపల్ చైర్మన్ రాజేశ్వర్‌రావు, ఏవో వ్యవసాయ అధికారి మహమ్మద్ ఖాదర్ హుస్సేన్, ఎక్సైజ్ సీఐ మాధవి లత, 20 గ్రామ పంచాయతీలలో అయా గ్రామ పంచాయతీల కార్యదర్శులు జెండా ఆవిష్కరణ చేశారు.

కాకతీయ విద్యా సంస్థలలో చైర్మన్ ఆవిరినేని సుధాకర్‌రావు, విద్యోదయ విద్యాసంస్థలలో అకాడమిక్ డైరెక్టర్ ఏబూసి ఆర్యన్ కౌశిక్, లోటస్ పాండ్ పాఠశాలలో కరస్పాండెంట్ పుల్లూరు సంపత్‌రావు, న్యూ మిలీనియం పాఠశాలలో కరస్పాండెంట్ ముసిపట్ల తిరుపతిరెడ్డి, సెయింట్ జోసెఫ్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో కరెస్పాండెంట్ వై.సునీల్ కుమార్, కేరళ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో కె ఎస్ బెన్ని, న్యూ జయ భారతి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో కరస్పాండెంట్ రఘుపతి రెడ్డి, వోక్స్ పాప్ పాఠశాలలో కరస్పాండెంట్ రమణారెడ్డి, గాయత్రి డిగ్రీ కళాశాలలో కరస్పాండెంట్ ముస్కే వీరరాజు, కాకతీయ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ జెర్రిపోతుల రవిబాబు జెండావిష్కరణ చేశారు.


జమ్మికుంట : జెండా వందనం చేస్తున్న తహసీల్దార్ రమేష్ బాబు


కరీంనగర్‌లో..

నవతెలంగాణ - గంగాధర


గంగాధర : జాతీయ జెండాను ఎగుర వేస్తున్న మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

గంగాధర మండలంలోని గ్రామ గ్రామాన గణతంత్ర దినోత్సవ వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామ పంచాయతీలు, సింగిల్ విండో కార్యాలయాలు, స్వచ్ఛంద సంస్థలు, కులసంఘ భవనాలు, ప్రభుత్వ కళాశాలలు, ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలల్లో జాతీయ జెండాలను ఎగురవేసి గణతంత్ర దినోత్సవ వేడుకలు జరుపుకున్నారు. తహసీల్దార్ అనుపమరావు, ఎంపీడీవో దమ్మని రాము, ఎస్సై నరేందర్‌రెడ్డి, డీఈఈ రాజేంద్రప్రసాద్, సీడీపీవో కస్తూరి వారి కార్యాలయాల వద్ద జాతీయ జెండా ఎగురవేశారు. అదేవిధంగా గంగాధర, కురిక్యా సింగిల్ విండో కార్యాలయాల ఎదుట విండో చైర్మన్లు దూలం బాలాగౌడ్, వెలిచాల తిర్మల్ రావు, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ అలువాల సత్యనారాంజనేయులు, సబ్ రిజిస్టార్ ఆఫీస్ ఎదుట రిజిస్టార్ అఫ్జల్ నూర్జాన్ త్రివర్ణ పతాకాలను ఎగుర వేశారు. బూర్గుపల్లిలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంపై మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ జాతీయ జెండాను ఎగుర వేశారు. పలు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించగా, ఆటల పోటీల విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు.

నవతెలంగాణ - ఇల్లందకుంట

మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం, ఎంపీడీవో, పోలీస్ స్టేషన్ కార్యాలయంలో అధికారులు జాతీయ జెండాను ఎగరవేసి గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో తహసీల్దార్ రాణి, ఎంపీడీవో జై పుల్లయ్య, ఎస్సై ఎస్.రాజకుమార్, సిబ్బంది పాల్గొన్నారు.


హుజురాబాద్‌లో..

నవతెలంగాణ - హుజూరాబాద్

హుజూరాబాద్‌లో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. హుజురాబాద్ కోర్టు భవన సముదాయంలో సీనియర్ సివిల్ జడ్జి కిరణ్ కుమార్, న్యాయమూర్తులు అలేఖ్య, స్వాతి, ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో రమేశ్ బాబు, ఏసీపీ కార్యాలయంలో ఏసీపీ శ్రీనివాస్ జీ, ఎంవీఐ కార్యాలయంలో ఎంవిఐ కంచి వేణు, మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ సల్వాది సమ్మయ్య, తహసీల్దారు కార్యాలయంలో తహసీల్దారు కె.కనకయ్య, ఏడీఏ కార్యాలయంలో ఏడిఏ సునీత, సీడీపీవో కార్యాలయంలో సీడీపీవో సుగుణ, పోలీసు స్టేషన్లో ఇన్‌స్పెక్టర్ గుర్రం తిరుమల్ గౌడ్, ఎక్సైజ్ కార్యాలయంలో సీఐ తాళ్లపల్లి శ్రీనివాస్‌గౌడ్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో తూర్పాటి సునీత, డిప్యూటీ డీఎంహెచ్ఓ కార్యాలయంలో డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ చందు, ఏరియా సూపరిండెంట్ డాక్టర్ రాజేందర్ రెడ్డి ఆర్టీసీ డిపోలో డీఎం రవీంద్రనాథ్, కాంగ్రెస్ కార్యాలయంలో నియోజకవర్గ ఇన్‌చార్జి ఒడితల ప్రణవ్ బాబు జెండా ఆవిష్కరణ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గందె రాధిక, వైస్ చైర్‌పర్సన్ కొలిపాక నిర్మల, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - చొప్పదండి

చొప్పదండి పట్టణంతోపాటు, అన్ని గ్రామాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ నవీన్ కుమార్, మున్సిపల్ కమిషనర్ నాగరాజు, సిఐ ప్రకాష్ గౌడ్, ఎంపీడీవో వేణుగోపాలరావు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నిజానాపురం చందు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాసరెడ్డి వారి కార్యాలయాల్లో జెండా ఎగరవేశారు. నవోదయలో ప్రిన్సిపాల్ పడమటి మంగతాయారు, వీణాదారిలో కరస్పాండెంట్ తిప్పర్తి శ్రీనివాస్, గ్రంథాలయంలో పాలకుడు బానోతు కిషన్, లారీ అసోసియేషన్‌లో అధ్యక్షుడు గుంటి ఎల్లయ్య, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు గంగరాజు, ప్రధాన కార్యదర్శి కల్లేపల్లి అరవింద్ ఆధ్వర్యంలో జెండా ఎగురవేశారు.

ప్రజాస్వామ్యం, రాజ్యాంగ పరిరక్షణ మనందరి బాధ్యత కావాలి

గణతంత్ర వేడుకల్లో ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి


మాట్లాడుతున్న ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి

నవతెలంగాణ - తిమ్మాపూర్

ఎల్ఎండీ కాలనీలోని క్యాంపు కార్యాలయం (ప్రజాభవన్) వద్ద జాతీయ పతాకాన్ని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారత రాజ్యాంగం మనకు ఇచ్చిన హక్కుల వల్లనే ప్రజలు స్వేచ్ఛాపూరిత వాతావరణంలో ప్రశాంతంగా జీవించగలుగుతున్నారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను గౌరవించడమే కాకుండా, వారి వారసత్వాన్ని కాపాడే బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. దేశ సమగ్రత, రాజ్యాంగ పరిరక్షణకు కృషిచేయాలని కోరారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధగోని లక్ష్మీనారాయణగౌడ్, తిమ్మాపూర్ మండల అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి, జిల్లా కార్యాలయ ఇన్‌చార్జి గోపు మల్లారెడ్డి, బండారి రమేశ్, చింతల లక్ష్మారెడ్డి, గంకిడి లక్ష్మారెడ్డి, కుంట రాజేందర్ రెడ్డి, ద్యావ శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

మహనీయులను ఆదర్శంగా తీసుకోవాలి

చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

నవతెలంగాణ - చొప్పదండి


జెండా ఎగర వేస్తున్న చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

మహనీయులను ఆదర్శంగా తీసుకోవాలని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. చొప్పదండి నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గణతంత్ర దినోత్సవాన్ని, పురస్కరించుకొని స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే జెండా ఎగరవేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం నీరజ, మార్కెట్ చైర్మన్ కొత్తూరి మహేష్, వైస్ చైర్మన్ మునిగాల రాజేందర్, కాంగ్రెస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, మండల అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాసరెడ్డి, పట్టణ అధ్యక్షుడు నిజానపురం చందు పాల్గొన్నారు.

సహకార భవనంలో..



నవతెలంగాణ - కరీంనగర్

నగరంలోని సహకార భవనం (టీసిఎన్జీవో) కార్యాలయం ఆవరణలో టిసిఎన్జీవోస్ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ జలాలుద్దీన్ అక్బర్ ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా జిల్లా జాయింట్ రిజిస్టర్, సహకార అధికారి యస్.రామాంజనేయచార్య హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. మహమ్మద్ జలాలుద్దీన్ అక్బర్ మాట్లాడారు. అనంతరం జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో ఏర్పాటుచేసిన గణతంత్ర దినోత్సవ వేడుకలకు టీసీఎన్జీవోస్ పక్షాన హాజరై ఉత్తమ ఉద్యోగి అవార్డు పొందిన వివిధ శాఖల వారిని అభినందించినారు. టీసీఎన్జీవో, గెజిటెడ్ జిల్లా అధ్యక్షులు, కార్యదర్శులు బి.రాజు, జమునరాణి, వంశీకృష్ణ, మంజుల, సువర్ణ, శైలజ, అరుణ్, జ్యోతి, లక్ష్మణచారి, నాన్ గెజిటెడ్ సంఘ పాలకవర్గం జలాలోద్దీన్ అక్బర్, అనిల్ కుమార్, మనోజ్ కుమార్, రాజమౌళి, ముంజల, శ్రీనివాస్, కావ్య, మహమ్మద్ అలీమ, సాజిద్ పాషా , రఫీక నాశ్రీన్, ప్రసన్న, వనజ, లత, సుధారాణి, రమ్య, హసీనా, సైదా బేగం, ఆమెనాకౌసర్, తహెసీన్, రూపేష్, , సుధాకర్, దులిప్, సహకార శాఖ రిటైర్డ్ ఉద్యోగులు పాల్గొన్నారు.

పాఠశాలల అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి ప్రణవ్‌బాబు

నవతెలంగాణ - జమ్మికుంట


దుస్తులు పంపిణీ చేస్తున్న ప్రణవ్‌బాబు

ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి తాము కట్టుబడి ఉన్నామని కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి వొడితల ప్రణవ్ అన్నారు. ఆదివారం జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లి జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొని మున్సిపల్ వైస్ చైర్మన్ దేశిని స్వప్నకోటి ఆధ్వర్యంలో విద్యార్థులకు క్రీడా దుస్తులను పంపిణీ చేసి, క్రీడల్లో ఉత్తమప్రతిభ కనబరిచినవారికి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలో కొన్ని సమస్యలు తమ దృష్టికి వచ్చాయని, వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

మంద కృష్ణ మాదిగకు పద్మశ్రీపై హర్షం

నవతెలంగాణ - జమ్మికుంట


చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న నాయకులు

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగకు పద్మశ్రీ అవార్డు ఇవ్వడం ఎంతో హర్షణీయమని మాదిగ లాయర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మొలుగూరి సదయ్య అన్నారు. సామాజిక రంగంలో కృషి చేసిన మందకృష్ణ మాదిగకు పద్మశ్రీ అవార్డు ప్రకటించడం సంతోషం వ్యక్తం చేస్తూ ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాలు, కళాకారుల విభాగం, లాయర్ల విభాగం ఆధ్వర్యంలో ఆదివారం జమ్మికుంట గాంధీ చౌరస్తాలో మంద కృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేసి సీట్లు పంపిణీ చేశారు. టపాసులు పేల్చి సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కళాకారుల హుజురాబాద్ నియోజకవర్గం ఇన్‌చార్జి శిరీష, మాదిగ లాయర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మొలుగూరి సదయ్య పాల్గొన్నారు.

అర్హులందరికి సంక్షేమ పథకాలు అందిస్తాం

ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం


నవతెలంగాణ - గంగాధర


మంజూరు పత్రాలు అందిస్తున్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వపరంగా సంక్షేమ పథకాలు అందిస్తామని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. గంగాధర మండల పరిషత్ కార్యాలయంలో ఆదివారం కురిక్యాల గ్రామానికి చెందిన 1091 మందికి రైతు భరోసా, 146 మందికి రేషన్ కార్డులు, 25 మందికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, 16 మందికి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను లబ్దిదారులకు ఎమ్మెల్యే అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. ప్రభుత్వంపై వ్యతిరేక ప్రచారం చేస్తూ గ్రామాల్లో కొంతమంది ప్రజలను రెచ్చగొట్టడానికి ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. అబద్ధపు ప్రచారం చేసే వారిని నమ్మి ప్రజలు ఆందోళనకు గురి కావద్దని నిజం నిలకడపై తెలుస్తుందన్నారు. కార్యక్రమంలో గంగాధర మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ జాగిరపు రజితశ్రీనివాస్, జడ్పీ సీఈవో శ్రీనివాస్, కురిక్యాల సింగిల్‌విండో చైర్మన్ వెలిచాల తిర్మల్‌రావు, తహసీల్దార్ అనుపమరావు, ఎంపీడీవో దమ్మని రాము, ఎంపీఓ జనార్దన్‌రెడ్డి, మండల స్పెషల్ ఆఫీసర్ రాజేంద్రప్రసాద్, మండల అగ్రికల్చర్ ఆఫీసర్ రమ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్, మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ తోట కరుణాకర్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దుబ్బాసి బుచ్చయ్య, మాజీ జడ్పీటీసీ సత్తు కనుకయ్య, నాయకులు జవ్వాజి మహేందర్, మహేష్, వెంకటేష్, కొమురయ్య, పాల్గొన్నారు.

ఉత్తమ ఉద్యోగిగా లైన్‌మెన్ అలీమ్

నవతెలంగాణ - కరీంనగర్



నగరంలోని టీఎస్ఎన్పీడీసీఎల్ టౌన్-1లో లైన్‌మెన్ అలీమ్ ఉత్తమ ఉద్యోగిగా ఎంపికయ్యారు. ఆయనకు టీఎస్ఎన్పీడీసీఎల్ ఎస్ఈ రమేష్ బాబు ప్రశంసా పత్రం అందజేసి సన్మానించారు. తోటి ఉద్యోగులు శుభాకాంక్షలు తెలిపారు.

గుండ్లపల్లిలో నాలుగు పథకాలు ప్రారంభం

నవతెలంగాణ - గన్నేరువరం



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకముగా చేపట్టిన నాలుగు పథకాలను గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని సీఎం రేవంత్ రెడ్డి మధ్యాహ్నం 2 గంటలకు లాంచనంగా ప్రారంభించారు. మండలంలోని గుండ్లపల్లి గ్రామపంచాయతీలో రైతు భరోసా 612, కొత్తరేషన్ కార్డులు 59, ఇందిరమ్మ ఇండ్లు 164, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా 16 మంది దరఖాస్తు చేసుకోగా అధికారులు మంజూరు పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి రామానుజచార్యులు, ఎంపీడీవో శ్రీనివాస్, తహసీల్దార్ ఇ.నరేందర్, ఏవో కిరణ్మయి, ఎంపీఓ స్వాతి పాల్గొన్నారు.

ఘనంగా మైలారం మల్లికార్జున స్వామి జాతర

పాల్గొన్న మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ

నవతెలంగాణ - గన్నేరువరం


ఎమ్మెల్యేకు మెమెంటో అందజేస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

మండలంలో మైలారం మల్లికార్జున స్వామి జాతర ఉత్సవం ఆదివారం ఘనంగా జరిగింది. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలో పెద్దపట్నాలు, పల్లకి సేవ కన్నుల పండువగా జరుగగా వేల సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. భక్తులకు అన్నదాన కార్యక్రమం కరీంనగర్ విజయ మసాలా వారి సహకారంతో నిర్వహించారు. ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ హాజరు కాగా, మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ జాతరలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే కవ్వంపల్లికి ఆలయ కమిటీ అధ్యక్షుడు వరాల పరుశరాములు, ఆలయ కమిటీ సభ్యులు, ఆలయ పూజారి పూర్ణకుంభంతో, పూలు చల్లుతూ, ఒగ్గు కళాకారులతో ఘన స్వాగతం పలికారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి మేమెంటో అందజేశారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ముసుకు ఉపేందర్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు అల్లూరి శ్రీనాథ్‌రెడ్డి, నాయకుడు బొడ్డు సునీల్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వొ డ్నాల నరసయ్య, మాజీ సర్పంచ్ దుడ్డు రేణుక మల్లేశం, గ్రామ అధ్యక్షుడు బండి రాములు, నాయకులు మైసంపల్లి తిరుపతి, జానీ, కరిష్మా పాల్గొన్నారు.

లబ్దిదారులకు పత్రాలు అందజేత



నవతెలంగాణ - వీణవంక : వీణవంక మండలం శ్రీరాముల పేట గ్రామంలో ప్రజా పాలన ప్రత్యేక గ్రామసభలో భాగంగా గణతంత్ర దినోత్సవ సందర్భంగా పైలట్ ప్రాజెక్టుగా గ్యారెంటీలో భాగంగా ఆత్మీయ భరోసా 33 మందికి, ఆహార భద్రత కార్డ్ 52, ఇందిరమ్మ ఇండ్లు 138, మందికి రైతు భరోసా 405 మందికి పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ప్రత్యేక అధికారి కొమరయ్య, ఎంపీడీవో మెరుగు శ్రీధర్, తహసీల్దార్ గుర్రం శ్రీనివాస్, స్పెషల్ ఆఫీసర్ కరణ్ కుమార్, మాజీ పాక్స్ చైర్మన్ భాస్కర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

అదనపు కలెక్టర్లు లక్ష్మీ కిరణ్, ప్రఫుల్ దేశాయ్

గునుకులపల్లెలో సంక్షేమ పథకాల లాంచింగ్


మంజూరు పత్రం అందజేస్తున్న అదనపు కలెక్టర్లు

నవతెలంగాణ - చిగురుమామిడి

పేదల సంక్షేమం కోసం ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని జిల్లా అదనపు కలెక్టర్లు లక్ష్మీకిరణ్, ప్రఫుల్ దేశాయ్ తెలిపారు. చిగురుమామిడి మండలం గునుకులపల్లెలో ఆదివారం గ్రామపంచాయతీ ఆవరణలో నాలుగు సంక్షేమ పథకాల ప్రారంభోత్సవం జరిగింది. రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హాజరుకావాల్సి ఉండగా, చివరి నిమిషంలో ఆయన రాకపోవడంతో అధికారులు ఈ కార్యక్రమాన్ని లాంచనంగా ప్రారంభించారు. గ్రామంలోని 24 మంది లబ్దిదారులకు మంజూరు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్లు మాట్లాడారు. అర్హులైన వారు పథకాల కోసం సంబంధిత అధికారులకు దరఖాస్తు చేయాలని సూచించారు. అనంతరం హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి మాట్లాడుతూ.. చిగురుమామిడి మండలం అభివృద్ధికి మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేక దృష్టి ఉందన్నారు. లక్ష్మీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, సీనియర్ జర్నలిస్టు రఘునాథరెడ్డి మాట్లాడుతూ.. వ్యవసాయ అవసరాల కోసం గ్రామస్తులు ట్రాక్టర్లు కలిగి ఉన్నప్పటికీ రేషన్ కార్డులు మంజూరు చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. ఆర్డీవో కె.మహేశ్వర్, మండల ప్రత్యేక అధికారి వేణుగోపాలరావు, ఎంపీడీవో బాస మధుసూదన్, తహసీల్దార్ ముద్దసాని రమేష్, మండల వ్యవసాయ అధికారి రాజుల నాయుడు, వివిధ శాఖల అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

ఉత్తమ ఉద్యోగిగా జిల్లా హెల్త్ ఎడ్యుకేటర్ పంజాల ప్రతాప్‌గౌడ్‌కు అవార్డు

నవతెలంగాణ - హుజురాబాద్



వైద్య ఆరోగ్యశాఖలో 30 ఏళ్లుగా పంజాల ప్రతాప్ గౌడ్ అందిస్తున్న సేవలకు జిల్లా ఉత్తమ వైద్య ఆరోగ్యశాఖ ఉద్యోగిగా సోమవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా హుజురాబాద్ డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ బి.చందు, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ శ్యామ్, ఆప్తాల్మిక్ ఆఫీసర్ రగోతంరెడ్డి, డివిజన్ వైద్య ఆరోగ్యశాఖ ఉద్యోగులు, సిబ్బంది హర్షం వ్యక్తం చేసి శుభాకాంక్షలు తెలిపారు.

అర్హులకు మంజూరు పత్రాలు పంపిణీ

నవతెలంగాణ-జగిత్యాలటౌన్

జగిత్యాల రూరల్ మండలం కండ్లపల్లి గ్రామంలో ప్రజాపాలన ప్రత్యేక గ్రామ సభలో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ పాల్గొని రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల అర్హులకు మంజూరు పత్రాల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రేషన్ కార్డు మంజూరుతో బీద, మధ్యతరగతి ప్రజలకు ఆత్మస్థైర్యం కలుగుతుందన్నారు. గ్రామంలో ఇందిరమ్మ ఆత్మీయ భరోసాలో భాగంగా 26 మందికి 6 వేల చొప్పున, 47 మందికి నూతన రేషన్ కార్డులు, 129 మంది రైతులకు 6 వేల చొప్పున రైతు భరోసా, 62 మందికి ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మధుసూదన్, మండల ప్రత్యేక అధికారి డాక్టర్ నరేష్, తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో రమాదేవి, ఎంపీవో రవిబాబు, మాజీ సర్పంచ్‌లు రజిత శేఖర్ పాల్గొన్నారు.


పత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే సంజయ్‌కుమార్

ఉత్తమ కార్యదర్శికి సన్మానం

నవతెలంగాణ- కొడిమ్యాల



మండలంలోని నమలికొండ గ్రామపంచాయతీ కార్యదర్శి సాగి రామకృష్ణారావు ఉత్తమ గ్రామ పంచాయతీ కార్యదర్శిగా అవార్డును అందు కున్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని గణతంత్ర దినోత్సవ వేడుకలలో కలెక్టర్ చేతుల మీదుగా అవార్డును పొందారు. తమ గ్రామపంచాయతీ కార్యదర్శికి అవార్డు రావడం పట్ల సిబ్బంది ఆయనను శాలువతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు కోమాటి చంద్రశేఖర్, మండల అధ్యక్షుడు చెలుమల్ల రఘు, మల్యాల మల్లయ్య,చిలమల్ల మహేందర్, రాజయ్య, అంజలి ,అన్వేష్ ,నారాయణ ,ప్రశాంత్ సిబ్బంది పాల్గొన్నారు.

హలో మాదిగ, చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

నవతెలంగాణ-మల్లాపూర్

ఫిబ్రవరి 7న హైదరాబాద్‌లో జరిగే హలో మాదిగ చలో హైదరాబాద్ చేపట్టే లక్ష డబ్బులు వెయ్యి గొంతుల కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని మాదిగల కుల సంఘాల నాయకులు కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు మారంపల్లి శ్రీధర్ అన్నారు. ఆదివారం మండలంలోని ఓబులాపూర్ గ్రామంలో అంబేద్కర్ కూడలి వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కళాకారుల సంఘం న్యాయవాది ఎర్ర రమేష్, ఎంఆర్‌పీఎస్ జిల్లా నాయకులు మొర్తాడ్ రాజశేఖర్, ఓబులాపూర్ కుల సంఘం పెద్ద మనుషులు కోరుట్ల రమేష్, బిడుదుల అంజి, గుడిసె రవి, కోరుట్ల భాను ప్రకాష్, కోరుట్ల రాకేష్, బద్దెన రాజం ,బద్దెన చిన్న సాయన్న, కోరుట్ల పోచయ్యలు పాల్గొన్నారు.

మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం

నవతెలంగాణ-ఎండపల్లి



మండలంలోని రాజారంపల్లి గ్రామంలో వివేకానంద కూడలి వద్ద ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు చెన్న కుమారస్వామి ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు, సామాజికవేత్త మందకృష్ణ మాదిగకు కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ అవార్డు ప్రకటించిన నేపథ్యంలో ఆయన చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా కోఆర్డినేటర్ చల్ పూరి మహేష్, దళిత సంఘాల నాయకులు చుంచు మల్లేష్, మంతెన లక్ష్మణ్, చొప్పదండి బుచ్చిలింగం, ది కొండ శంకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి మొకనపల్లి సతీష్, మండల ప్రధాన కార్యదర్శి వాడకపురం అశోక్, మేకల సంతోష్, గ్రామ అధ్యక్షుడు ఓరుగంటి నాగేష్, చుంచు అనిల్‌కుమార్, వడకపురం రవి, చొప్పదండి సతీష్, ఆరెల్లి అనిల్, చొప్పదండి భూమయ్య, ముండయ్య, భూమేష్, శంకరయ్య పాల్గొన్నారు.

ఉత్తమ ఏపీఎంగా నరహరి

నవతెలంగాణ- జగిత్యాల



కథలాపూర్ మండల ఏపీఎం నరహరి ఉత్తమ ఏపీఎంగా ఎంపికయ్యారు. ఆదివారం జగిత్యాల జిల్లా కేంద్రంలో నిర్వహించిన గణతంత్ర వేడుకల్లో జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా ఏపీఎంకు పలువురు అధికారులు, నాయకులు అభినందనలు తెలిపారు.

రియాద్‌లో జరిగిన భారత గణతంత్ర వేడుకల్లో పాల్గొన్న మంద భీంరెడ్డి

నవతెలంగాణ-జగిత్యాల



సౌదీ అరేబియా రాజధాని రియాద్‌లోని భారత రాయబార కార్యాలయంలో జరిగిన 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో గల్ఫ్ కార్మికుల సంక్షేమ సంఘం నేత మంద భీంరెడ్డి పాల్గొన్నారు. అంబాసిడర్ డాక్టర్ సుహెల్ ఖాన్ త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి, రాష్ట్రపతి సందేశాన్ని చదివి విని పించారు.

ఉత్తమ ఎంపీడీఓగా రామకృష్ణ

నవతెలంగాణ-కోరుట్ల



కోరుట్ల మండల ఎంపీడీఓగా రామకృష్ణ ఉత్తమ ఎంపీడీఓగా ఎంపికయ్యారు. ఆదివారం జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ చేతుల మీదుగాప్రశంస పత్రం అందుకున్నారు. ఎంపీడీఓను మాజీ ఎంపీపీ తోట నారాయణ, మాజీ జడ్పీటీసీ లావణ్య రాజేష్ అభినందించారు.

ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన పోలీస్ స్టాల్స్

ఆకట్టుకున్న డాగ్స్ స్క్వాడ్ ప్రదర్శన

నవతెలంగాణ జగిత్యాల టౌన్



గణతంత్ర దినోత్సవ సందర్భంగా పోలీస్ పరేడ్ మైదానంలో ఏర్పాటు చేసిన స్టాల్స్‌లో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్, డాగ్ స్క్వాడ్ ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.ఈ స్టాల్‌లో పోలీస్ వ్యవస్థ పని తీరు, శాంతిభద్రతల పరిరక్షణ కోసం ఉపయోగించే అధునాతన సాధనాలు, పోలీస్ శాఖ అవలంబిస్తున్న సాంకేతిక పరిజ్ఞానం, సైబర్ క్రైమ్, షీ టీమ్స్, ఫింగర్ ప్రింట్, కమ్యూని కేషన్, బాంబ్ డిస్పోసల్ టీమ్, ఆయుధాల గ్యాలరీ, డాగ్ స్క్వాడ్ , మొదలగు వాటిపై సవివరంగా తెలియజేసేందుకు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ల ప్రదర్శన అందరిని ఆకర్షించింది.

ఉచిత నేత్ర శస్త్ర చికిత్సలు


నవతెలంగాణ -జగిత్యాల టౌన్



జగిత్యాల పావని కంటి ఆసుపత్రి, ఆపి, రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని 9 మంది నిరుపేదలకు ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ఉచిత కంటి శస్త్ర చికిత్సలు చేసి, ఉచిత మందులు, కంటి అద్దాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

మహిళా సంఘ భవనం ప్రారంభం

నవతెలంగాణ - మెట్‌పల్లి



పట్టణంలోని 10వార్డులో నిర్మించిన మహిళా సమైక్య సంఘ భవనాన్ని కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్, మున్సిపల్ చైర్‌పర్సన్ రానావేణి సుజాతతో కలిసి ప్రారం భించారు. మహిళ సంఘ భవన నిర్మాణానికి కృషి చేసిన వైస్ చైర్మన్ బోయినపల్లి చంద్రశేఖరరావుకు కృజ్ఞతలు తెలిపారు.

పేదలకు సంక్షేమ పథకాలు అందించేందుకు కృషి

- జగిత్యాల కలెక్టర్ సత్యప్రసాద్
- పోలీసు పరేడ్ మైదానంలో ఘనంగా గణతంత్ర వేడుకలు

నవతెలంగాణ- జగిత్యాల

పేదలకు సంక్షేమ పథకాలను అందించేందుకు జిల్లా యంత్రాంగం కృషి చేస్తుందని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదానంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ జిల్లా ఎస్పీ అశోక్‌కుమార్, అదనపు కలెక్టర్ బి.ఎస్ అత వివిధ శాఖల అధికారులతో కలిసి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ పాల్గొని, జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం పోలీసు కవాతులో పాల్గొని, గౌరవ వందనాన్ని స్వీకరించారు.



ఉత్తమ సేవలు అందించిన అధికారులు, ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు అందించారు. అలాగే ఫిష్ మొబైల్ 10 లక్షల గల వాహనాన్ని పంపిణీ చేశారు. అర్హత గల మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజీ ద్వారా 64, కోట్ల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లా ప్రగతిపై వివిధ శాఖల ద్వారా జిల్లాలో అమలవుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన ప్రగతి గురించి వరించారు. జిల్లాలోని 24 వేల 147 మంది ఉపాధిహామీ కూలీలను ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం క్రింద లబ్దిదారులుగా గుర్తించినట్టు చెప్పారు. జిల్లాలోని దాదాపు 2 లక్షల 27 వేల మంది రైతులకు రైతు భరోసా క్రింద 208 కోట్ల 93 లక్షలు జమ చేయనున్నట్టు తెలిపారు. జిల్లాలో 19,974 నూతన రేషన్ కార్డుల దరఖాస్తులను, 49 వేల 899 రేషన్ కార్డులలో కొత్త వ్యక్తులను నమోదు చేసే ప్రక్రియను గ్రామసభలలో విచారణ జరిపి జారీ చేయడం జరుగుతుంది. ప్రతి నియోజక వర్గానికి కనీసం 3 వేల 500 ఇండ్ల చొప్పున నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, ప్రజాపాలన గ్రామసభల ద్వారా స్వీకరించిన ఇండ్ల దరఖాస్తులను పారదర్శకంగా పరిశీలించి ప్రభుత్వ ఆదేశానుసారం తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా జిల్లా, మండల స్థాయి అధికారులు సంయుక్తంగా సమన్వయంతో సర్వేను పక్కాగా నిర్వహించిం దన్నారు. సంక్షేమ పథకాల అమలులో జిల్లా యంత్రాంగం ఎంతగానో కృషి చేస్తోందని తెలిపారు.

ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-మల్లాపూర్

మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాలలో ప్రభుత్వ కార్యాలయాల్లో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాల విద్యార్థులు గ్రామాల్లోని కూడలి వద్ద స్వాతంత్ర సమరయోధుల వేషధారణలో పలువురిని ఆకర్షించారు. అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించారు. సాతారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గ్రామానికి చెందిన ఎన్ఆర్ఐ రాజ్ కుమార్ తల్లిదండ్రుల జ్ఞాపకార్థం పాఠశాలకు లాప్టాప్‌ను బహుకరించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వీర్ సింగ్, ఎస్సై రాజు, ఎంపీఓ జగదీష్, ఏవో లావణ్య పాల్గొన్నారు.

ఎండపల్లి:మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రవికాంత్ ఆవిష్కరించారు.

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా విద్యాధికారి రాము జాతీయ జెండాను ఎగురవేశారు. విద్యార్థులు క్రమశిక్షణతో మెదులుతూ ఉన్నత లక్ష్యసాధన కోసం చదువులో రాణిస్తూ ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు.

రాజారాంపల్లి గ్రామంలోని ప్రెస్ క్లబ్ కార్యాలయం ఎదుట మండల టీయూడబ్ల్యూజే (ఐజేయు) ఆధ్వర్యంలో జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో నల్లాల కుమార్, బాలసాని శ్రావణ్, నాగ సముద్రాల శ్రీనివాస్, బొడ్డు రాజేశం, చిలుక సతీష్, బెత్తపు లక్ష్మి రాజం, గుండ గంగయ్య, ఉప్పు రమేష్ లు పాల్గొన్నారు.

వెల్గటూర్ : మండలంలోని ఐకేపీ కార్యాలయంలో ఏపీఎం చంద్రకళ, ఎంఈవో కార్యాలయంలో భోనగిరి ప్రభాకర్, పోలీస్ స్టేషన్ వద్ద ఎస్సై ఉమా సాగర్, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీఓ శ్రీనివాస్, రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ శేఖర్ జాతీయ జెండాను ఎగురవేశారు.

కోరుట్ల : నేటి బాలలే రేపటి పౌరులు అని కాంగ్రెస్ నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు. ఆదివారం మండలంలోని మోహనరావుపేటలో గల రెయిన్


ఎస్పీ కార్యాలయంలో..

బో పాఠశాలలో జరిగిన రిపబ్లిక్ డే వేడకల్లో కృష్ణారావు పాల్గొని జెండా ఆవిష్కరణ చేశారు. ఆయనను కరస్పాండెంట్ బొద్దూరి హెరాల్డ్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సుహాసిని బొద్దూరి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నం: మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ ప్రసాద్, ఐకెపి కార్యాలయంలో ఏపిఎం శంకర్, రైతు వేదికలో వ్యవసాయ అధికారి రాజ్ కుమార్, వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో చైర్మన్ రాజు,పోలీస్ స్టేషన్లో ఎస్సై అనిల్, విద్యుత్ కార్యాలయంలో ఏఈ సతీష్, ఎంఈఓ కార్యాలయంలో ఎంఈఓ మధు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు రాజన్న, ఎస్సీ హాస్టల్లో వార్డెన్ పెద్దలు, బీసీ హాస్టల్లో వార్డెన్ నరేందర్, ఆరోగ్య ప్రాథమిక కేంద్రంలో వైద్యాధికారి అనిల్, సింగిల్ విండో కార్యాలయంలో చైర్మన్ బద్దం గోపి, యమాపూర్, తిమ్మాపూర్ సింగిల్ విండో కార్యాలయాల్లో చైర్మన్లు బాస శ్రావణ్, అంకతి రాజన్న, గ్రామాలలో పంచాయతీ ప్రత్యేక అధికా రులు జాతీయ జెండాను ఎగర వేశారు. అనంతరం మార్కెట్ కమిటీ యార్డులో విద్యార్థులకు బుక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గూడ శ్రీకాంత్‌రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

జగిత్యాలటౌన్: జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఎస్పీ అశోక్‌కుమార్ జాతీయ జెండాను


వెల్గటూర్ మండల కేంద్రంలో...


మెట్‌పల్లిలో జెండా ఎగురవేస్తున్న ఎమ్మెల్యే సంజయ్

ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ భీమ్‌రావు, డీఎస్పీ రంగారెడ్డి, ఎస్‌బి ఇన్స్పెక్టర్ ఆరిఫ్ అలీ ఖాన్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు కిరణ్ కుమార్, రామ కృష్ణ, వేణు, ఆర్ఎస్ఐలు, హెడ్ క్వార్టర్ సిబ్బంది పాల్గొన్నారు.

మేడిపల్లి : వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో చైర్మెన్ మాదం వినోద్ యాదవ్ జాతీయ జెండాను ఎగురవేశారు. ప్రభుత్వ పాఠశాల చిన్నారులకు బుక్స్, పెన్సిల్స్ అందజేశారు.

మెట్‌పల్లి: పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి నియోజకవర్గ ప్రజలకు శు భాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వప్రైవేట్ పాఠశాలల్లో విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు, చిన్నారుల వేషధారణలు ఆకర్షణగా నిలిచాయి. వాడవాడల్లో మువ్వన్నెల జెండాను ఎగురవేసి గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు.

కోరుట్ల : పట్టణంలోని ఆర్డీవో, తహసీల్దార్, మున్సి పల్ కార్యాలయాల్లో అధికారులు జాతీయ జెండాను ఎగురవేశారు.

జిల్లా ఉత్తమ ఎంపీడీవోగా అవార్డు అందుకున్న శ్రీనివాస్‌రెడ్డి

నవతెలంగాణ- పెగడపల్లి:



జగిత్యాల జిల్లా కేంద్రంలో గణతంత్ర దినోత్సవం వేడుకల సందర్భంగా పెగడపల్లి మండల ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి ప్రజలకు అందించిన సేవలకు గాను జిల్లా స్థాయిలో ఉత్తమ ఎంపీడీవో అవార్డును ఆదివారం అదనపు కలెక్టర్ చేతుల మీదుగా ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి అందుకున్నారు.

జిల్లా ఉత్తమ గోపాలమిత్రగా నర్సయ్య

నవతెలంగాణ -పెగడపల్లి



పెగడపల్లి మండల కేంద్రంలోని పశుగణనాభివృద్ధి సంస్థలో గోపాలమిత్రగా పనిచేస్తున్న లింగంపల్లి నర్సయ్యను జిల్లా ఉత్తమ గోపాలమిత్రగా ఎంపిక చేసి గణతంత్ర దినోత్సవ సందర్భంగా జగిత్యాల జిల్లా కేంద్రంలో ఉమ్మడి కరీంనగర్ డిడి రవీందర్,ఉమ్మడి పశుగణాభివృద్ధి సంస్థ ఏడీఎస్ పీ రెడ్డి నర్సయ్యకు ప్రశంస పత్రం అందజేశారు.ప్రశంస గోపాలమిత్ర నర్సయ్యను డీఎల్డీఏ సూపర్వైజర్ ఎండి షాదుల్లా, వెటర్నరీ డాక్టర్ హేమలత అభినందించారు.

పదేండ్లల్లో సొసైటీల నిర్వీర్యం

ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్

నవతెలంగాణ-జగిత్యాల/ పెగడపల్లి

పదేండ్లల్లో ధర్మపురి నియోజకవర్గంలోని ధర్మపురి, పెగడపెల్లి, గొల్లపెల్లి సొసైటీలను బీఆర్ఎస్ పాలకులు పార్టీ సొసైటి చైర్మన్లు నిర్వీర్యం చేశారని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని మెడికల్ కళాశాల గెస్ట్ హౌజ్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. సహకార సొసైటీల నుంచి రైతుల వారి అవసరానికి లోన్లు తీసుకొని వాటిని సాగుకు, ఇతరత్రా అవసరాలకు వినియోగించడం జరుగుతోంది. సొసైటీల్లో 10 సంవత్సరాల్లో రైతుల డబ్బు ఎంత, ఎంత డ్రా చేశారు, ఎందుకు డ్రా చేశారు వాటి లెక్కలు ఏవిటీ అని విచారణ జరపాలని 2.09.2024న సంబంధిత ప్రిన్సిపల్ సెక్రటరీని కలిసి రిప్రసంటేషన్ ఇవ్వడం జరిగిం దన్నారు. ఒక శాసన సభ్యుడిగా రైతుల డబ్బులు ఎంత వచ్చాయి, ఎందుకు డ్రా చేశారు, ఎంత డ్రా చేశారు అని మాత్రమే అడగటం జరిగిందని, దీనిపై మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మాపై కక్ష సాధింపు చర్యలు అని మాట్లాడడం చూస్తే గుమ్మడికాయ దొంగ ఎవరు అంటే భుజాలు తడుముకున్నట్లు సొసైటి లెక్కల సమాచారం అడిగితే గౌరవ హై కోర్టును ఎందుకు ఆశ్రయించారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. పెగడపెల్లి మండల సొసైటి నుంచి ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా


సమావేశంలో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్

కోటి 64 లక్షలు ఒక షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి డ్రా చేయడం జరిగిందని, దాన్ని ఎందుకు కట్టారు ,దాని వల్ల రైతులకు ఏమి లాభం అని ప్రశ్నించారు. 2016లో రూ.60 కోట్లతో ప్రారంభం అయిన రోళ్లవాగు ప్రాజెక్ట్ 160 కోట్లకు వ్యయాన్ని పెంచిన దానీ నిర్మాణాన్ని ఎందుకు పూర్తి చేయలేదు అన్నారు. అప్పుడు కొప్పుల ఈశ్వర్ ఒక మంత్రి హోదాలో ఉండి కూడా ఈ ప్రాజెక్ట్‌కు ఫారెస్ట్ క్లియరెన్స్‌ను తీసుకురాలేకపోయారు, ఇక్కడి నీటిని సిరిసిల్ల, సిద్ధిపేట, గజ్వేల్ తరలించిన ప్రేక్షక పాత్ర వహించారని ఆరోపించారు.

సంక్షేమ పథకాల మంజూరి పత్రాలు అందజేత

ఎగడపల్లి: అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం అని ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. పెగడపల్లి మండల పరిధిలోని ల్యాగలమర్రి గ్రామంలో ఆదివారం ప్రజాపాలన ప్రత్యేక గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని ల్యాగలమర్రి గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టు ఎంపిక


సమావేశంలో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ అడ్లూరి

చేసినట్లు తెలిపారు. ప్రత్యేక గ్రామసభలో ప్రభుత్వం అందిస్తున్న రేషన్ కార్డులు, ఇందిరమ్మ గృహాలు, రైతు భరోసా లబ్దిదారుల వివరాలు తెలిపారు. ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమం కోసం కృషి చేస్తుందని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలు దశలవారీగా పూర్తి చేసి తీరుతామని పేర్కొన్నారు. ప్రత్యేకత పాలనలో ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడం కోసం కృషి చేసిన జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్‌కు మండలాల స్పెషలాఫీసర్లకు, తహసి ల్దార్లకు, ఎంపీడీవోలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి మనోహర్, తాసిల్దార్ రవీందర్, ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, నయాబ్ తాసిల్దార్ లాస్య శ్రీ, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు బుర్ర రాములు గౌడ్, కదారి తిరుపతి, పూసాల తిరుపతి, మందపల్లి అంజయ్య, ఇస్లావత్ రవి నాయక్, మారం కొమురయ్య, శ్యాంసుందర్ రెడ్డి, మహేందర్, రాజేందర్, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

రక్త దానం చేసేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలి

ఐఎంఏ పట్టణ అధ్యక్షుడు డాక్టర్ గంగ సాగర్

నవతెలంగాణ - మెట్‌పల్లి



రక్తదానంతో మరొకరి ప్రాణాలను కాపాడవచ్చని, రక్త దానం చేసేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ పట్టణ అధ్యక్షుడు డాక్టర్ గంగ సాగర్ యువతకు పిలుపునిచ్చారు. ఆదివారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా పట్టణంలోని దుబ్బవాడలో ఆల్ హూధ వెల్ఫర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్త దాన శిబిరంలో పాల్గొని మాట్లాడారు. ప్రజల్లో రక్తదానం చేయడంపై అనేక అపోహలు ఉన్నాయని అవి నిజాం కావన్నారు.ఆరోగ్యంగా ఉన్న ప్రతి వ్యక్తి మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయవచ్చని తెలిపారు. ప్రమాదా సమయల్లో, శస్త్రచకిత్స సమయాల్లో రక్తం అవసరమౌతుందని, కొన్ని సార్లు రక్తం దొరకక ప్రాణాలు కోల్పోయిన సందర్భాలు ఉన్నాయన్నారు. మరొకరి ప్రాణాలను కాపాడే అవకాశం రక్తదానం తో వస్తుందని అవసరమైనప్పుడు ప్రతి ఒక్కరూ రక్తం దానం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ రవి, కౌన్సిలర్ ఒజ్జేల బుచ్చి రెడ్డి, డాక్టర్ లు ఆనంద్ బాబు, జాకబ్ కిరణ్, వెంకట్ రెడ్డి, సాయి కృష్ణ, విద్యాసాగర్ రెడ్డి, బ్లడ్ బ్యాంక్ ఫౌండర్ డాక్టర్ రజనీకర్ రెడ్డి, అశోక్ రెడ్డి, సాగర్ పటేల్, ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా అధ్యక్షుడు ఆగ సురేష్, స్వచ్ఛంద రక్తదాతలు పాల్గొన్నారు.

వృద్ధుల్లో మనోధైర్యం కోసం అవగాహనా సదస్సులు

సీనియర్ సిటీజన్స్ రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్

46 మంది విశిష్ట సీనియర్ సిటీజన్లకు సన్మానాలు

నవతెలంగాణ-జగిత్యాలటౌన్

వృద్ధుల్లో మనోనిబ్బరం కల్గించేందుకు ప్రత్యేక అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్టు సీనియర్ సిటీజేన్స్ రాష్ట్ర కార్యదర్శి, జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ అన్నారు. ఆదివారం తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవం వేడుకలు నిర్వహించారు. హరి అశోక్‌కుమార్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరిం చారు. అనంతరం సీనియర్ సిటీజన్స్ జిల్లా కార్యాలయంలో వృద్ధుల్లో ఆత్మహత్యల నివారణ-పిల్లల బాధ్యత అనే అంశంపై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించి వారికి పలు సమస్యల్లో మనో నిబ్బరంకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, కోశాధికారి వెల్ముల ప్రకాష్‌రావు, ఉపాధ్యక్షులు పి.హన్మంత రెడ్డి, ఎం.డి.యాకూబ్, ఆర్గనైజింగ్ కార్యదర్శి పూసాల అశోక్ రావు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

నవతెలంగాణ-ఎండపల్లి



మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను తాజా మాజీ ఎంపీటీసీ, కాంగ్రెస్ నాయకులు ఎండి బషీర్ ఆదివారం ప్రారం భించారు. అనంతరం ఉన్నత పాఠశాలలో పదో తరగతిలో ప్రథమ స్థానం కనబరిచిన విద్యార్థికి రూ.10వేలు, ద్వితీయ స్థానం కనబరిచిన విద్యార్థికి రూ.5వేలు వాలీబాల్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన భూసారపు హానికకు రూ. 5వేలు అందించారు. ఈ కార్యక్రమంలో ఎండీ అఖి, బాల్ లింగయ్య, మంతెన నరసయ్య, దేవి రవీందర్, సత్యనారాయణరావు, దేవి అనిల్, అశోక్, తిరుపతి, రఘు సత్య నారాయణ, మైసయ్య పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తాం

కలెక్టర్ సత్యప్రసాద్

నవతెలంగాణ- జగిత్యాల



అర్హులందరికీ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అందిస్తామని కలెక్టర్ సత్యప్రసాద్ అన్నారు. ఆదివారం కథలాపూర్ మండలంలోని పోసానిపేట గ్రామంలో అర్హులకు పథకాల మంజూరి పత్రాలను కలెక్టర్ అందజేశారు. జిల్లాలో చివరి లబ్దిదారుడి వరకు పథకాలను అమలు చేస్తామని తెలిపారు. అలాగే ఇందిరమ్మ ఇల్లు కొత్త రేషన్ కార్డులు నిరంతర ప్రక్రియని అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో జీవకర్ రెడ్డి, డిపిఓ మధన్ మోహన్, తహసీల్దార్ , ఎంపీడీవో, మండల ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.



మెట్‌పల్లి: మండలం విట్టంపేట గ్రామంలో నిర్వహిం చిన ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు అధికారులతో కలిసి అర్హులకు రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ భరోసా రైతు భరోసా, ప్రోసిడింగ్‌లను అందించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఖుతుబ్ పాషా,జిల్లా యూత్ కాంగ్రెస్ మీడియా కోఆర్డినేటర్ కూన రాకేష్, గద్దల భరత్ రాజ్, సమీర్ సర్కార్, పాల్గొన్నారు.

మల్యాల: మల్యాల మండలంలోని సర్వాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లకు సంభందించి మంజూరి పత్రాలను జిల్లా అదనపు కలెక్టర్ లత అందజేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్, ఎంపీడీవో, ఏఎంసీచైర్మెన్, ఎంపీవో, మండల వ్యవసాయాధికారి, ఏపీవో పాల్గొన్నారు.

మల్లాపూర్: గ్రామాలలో అర్హులైన ప్రతి ఒక్కరికీ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను అందిస్తామని మెట్‌పల్లి ఆర్డీవో శ్రీనివాస్ అన్నారు. ఆదివారం మండలంలోని కొత్త దామరాజుపల్లి గ్రామంలో ప్రజా పాలన పండుగ కార్యక్రమంలో భాగంగా లబ్దిదారులకు ప్రొసీడింగ్ పత్రాలను అందజేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికి రైతు సంక్షేమ ఇందిరమ్మ గృహ నిర్మాణం ఆత్మీయ భరోసా రేషన్ కార్డుల పంపిణీ చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ అంతడుపుల పుష్పలత, తహసీల్దార్ వీర్‌సింగ్, అధికారులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు

నవతెలంగాణ-కోరుట్ల



పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు. ఆదివారం కోరుట్ల పట్టణంలోని జువ్వాడి భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పథకాలను అమలు చేస్తోందన్నారు. స్థానిక ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మల్లాపూర్ మండలంలోని మొగిలిపేట గ్రామ బీఆర్ఎస్ పార్టీకి సంబంధించిన మాజీ సర్పంచును ఎందుకు పరామర్శించారో అనంతరం పత్రిక విలేకరులతో స్పృహ లేకుండా ఎందుకు మాట్లాడాడో అయనకే తెలియాలన్నారు. మొగిలిపేట మాజీ సర్పంచ్‌లు బీఆర్ఎస్ పాలనలో సర్పంచ్‌గా ఉండి, ఐదు సంవత్సరాల క్రితం చేసిన పనులకు బిల్లులు రాలేవని అధికారుల ముందు కిరోసిన్ పోసుకుని ఆత్మహత్యాయత్నం చేసుకోవడం హాస్యాస్పదంగా ఉందని విమర్శించారు. కల్వకుంట్ల కుటుంబం తెలంగాణ రాష్ట్రాన్ని 10 సంవత్సరాల పరిపాలించి ఏ ఒక్క రేషన్ కార్డు కూడా ప్రజలకు ఇవ్వలేదని రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఒక సంవత్సరంలోనే ఇచ్చిన అన్ని హామీలు అమలుకు పూనుకోవడం చూసి బీఆర్ఎస్ నాయకులు బెంబేలెత్తుతున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ అధ్యక్షుడు ఎల్లాల జలపతిరెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజు, బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పెరుమాళ్ల సత్యనారాయణ పాల్గొన్నారు.

ప్రభుత్వంపై బీఆర్ఎస్ నేతల దుష్ప్రచారం

టీపీసీసీ లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ శేర్ నర్సారెడ్డి

నవతెలంగాణ-కోరుట్ల: కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేక బీఆర్ఎస్ నాయకులు దుష్ప్రచారం చేస్తున్నారని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి, లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ శేర్ నర్సారెడ్డి అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలనలో ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేసిందని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తుంటే ప్రతిపక్ష పార్టీల నాయకులు ఓర్వలేకపోతున్నారని పేర్కొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
రాజన్న సిరిసిల్ల
సోమవారం | జనవరి 27, 2025 | www.navatelangana.com

పటిష్టంగా ప్రభుత్వ పథకాల అమలు

గణతంత్ర దినోత్సవ వేడుకల్లో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



కలెక్టరేట్ ఆవరణలో జెండా ఆవిష్కరణ చేస్తున్న కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

నవతెలంగాణ - సిరిసిల్ల
సిరిసిల్ల జిల్లాలో ప్రభుత్వ పథకాల అమలు పటిష్టంగా కొనసాగుతోందని కలెక్టర్ సందీప్ కుమార్ తెలిపారు. గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఆదివారం ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, అందులో భాగంగానే రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ గృహ నిర్మాణాలు, నూతన రేషన్ కార్డుల పంపిణీ సక్రమంగా జరుగుతున్నాయని పేర్కొన్నారు. నాలుగు విడుతల్లో 44,620 మంది రైతులకు రూ.352 కోట్ల 74 లక్షల రుణమాఫీ చేయడం జరిగింది. మహిళా సాధికారతకు ప్రాధాన్యమిస్తూ, సుమారు రూ.73 కోట్ల 41 లక్షల విలువైన 1 కోటి 95 లక్షల మంది మహిళలు ఆర్టీసీ బస్సుల్లో జీరో టికెట్‌పై ప్రయాణించారు. "ఇందిరా మహిళా శక్తి" పథకం కింద 3 క్యాంటీన్లు విజయవంతంగా నడుస్తున్నాయి. పేద, మధ్య తరగతి ప్రజలకు భారం తగ్గించేందుకు రూ.500లకే గ్యాస్ సిలిండర్ సరఫరా పథకం అమలు చేస్తున్నామని, దీని కింద ఇప్పటివరకు 93,104 కుటుంబాల బ్యాంకు ఖాతాల్లో రూ.7 కోట్ల 35 లక్షల 39 వేల సబ్సిడీ సొమ్మును జమ చేశామని కలెక్టర్ వివరించారు. గృహజ్యోతి పథకం కింద మార్చి 1, 2024 నుండి డిసెంబర్ 2024 వరకు 9,44,834 జీరో బిల్లులు జారీ చేయగా, ప్రభుత్వం రూ.36 కోట్ల 36 లక్షలను చెల్లించింది. సిరిసిల్లలోని నేతన్నల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తోంది. నేతన్న పొదుపు, భరోసా, భద్రత వంటి పథకాలను అమలు చేస్తోంది. వివిధ ప్రభుత్వ శాఖల క్లాత్ ఆర్డర్ పెండింగ్ బకాయిలు రూ.379.85 కోట్లను చెల్లించామని, అలాగే 66 లక్షల ఆర్వీఎం క్లాత్ ఆర్డర్ కేటాయించామని పేర్కొన్నారు. రూ.50 కోట్లతో ఏర్పాటు చేసిన యార్న్ బ్యాంక్ విజయవంతంగా కొనసాగుతోంది. కాళేశ్వరం ప్రాజెక్టు పనుల పూర్తికి ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. ధాన్యం కొనుగోళ్లలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా 248 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి 37,398 మంది రైతుల నుంచి 2.11 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించి రూ.490 కోట్లు చెల్లించామని, అలాగే 1,200 మంది రైతుల నుంచి 6 వేలకు పైగా మెట్రిక్ టన్నుల సన్న రకం ధాన్యం సేకరించి రూ.3 కోట్ల 8 లక్షలు అదనపు బోనస్‌గా చెల్లించామని కలెక్టర్ తెలిపారు.

అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు

- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్..
- ప్రతిష్టాత్మక నాలుగు పథకాలు అమలు

నవతెలంగాణ - వేములవాడ
అర్హులందరికీ రాష్ట్ర ప్రభుత్వ పథకాలు అందజేస్తామని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ స్పష్టం చేశారు. ఆదివారం వేములవాడ అర్బన్ మండలం శభాష్ పల్లి గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం, ఇందిరమ్మ ఇళ్లు, నూతన రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ హాజరై లబ్ధిదారులకు పథకాలను అందజేశారు. అనంతరం ప్రభుత్వ విప్ మాట్లాడారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం, ఇందిరమ్మ ఇళ్ల, నూతన రేషన్ కార్డుల పంపిణీని గణతంత్ర దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిందని తెలిపారు. ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ అని స్పష్టం చేశారు. ఇంకా ఆయా గ్రామాల్లో పథకాలకు సంబంధించి దరఖాస్తు చేసుకోని వారు ఉంటే సంబంధిత కార్యాలయాల్లో అర్జీలు అందజేయాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా ఆడిట్ ఆఫీసర్ శ్రీనివాస్, వేములవాడ ఎంపీడీవో మల్హోత్రా, గ్రామస్తులతోపాటు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - తంగళ్ళపల్లి : పేదల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేసిందని మార్కెట్ కమిటీ చైర్పర్సన్ వెలుముల స్వరూప తిరుపతిరెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతు భరోసా పథకాన్ని ఆదివారం నాయకులతో కలిసి అధికారులు రాళ్లపేటలో ప్రారంభించారు. రైతు భరోసా పథకంలో ఎంపికైన లబ్ధిదారులకు పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో డిఆర్డిఓ శేషాద్రి, ఎంపీడీవో లక్ష్మీనారాయణ, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నేరెళ్ల నర్సింగ్గం గౌడ్, తాసిల్దార్ జయంత్ కుమార్ పాల్గొన్నారు.

నవతెలంగాణ - ముస్తాబాద్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రూపొందించిన నాలుగు పథకాలను మండలంలోని కొండాపూర్ గ్రామంలో అధికారులు, నాయకులు ప్రారంభించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి వచ్చే ఏ పథకమైనా ముందుగా నిరుపేదలకే అందజేస్తామని మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీలత, తహసీల్దార్ సురేష్, ఎంపీడీవో బీరయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు బాల్ రెడ్డి, వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి
జిల్లా వ్యవసాయ అధికారి అబ్జల్ బేగం

నవతెలంగాణ - ఎల్లారెడ్డిపేట : ప్రజలు ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి, మండల స్పెసల్ అధికారి అబ్జల్ బేగం అన్నారు. మండలంలోని రాచర్ల గుండారం గ్రామంలో ప్రజాపాలన లబ్ధిదారుల గ్రామ సభలో జిల్లా వ్యవసాయ అధికారి అబ్జల్ బేగం పాల్గొని మాట్లాడారు. ప్రజా పాలన సమావేశంలో రైతు భరోసా, రేషన్ కార్డులు, ఆత్మీయ బరోసా, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరైన పట్టాలను అందించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ సాబేర బేగం, ఎంపీడీవో సత్తయ్య, ఎంఈవో కృష్ణహరి, ఎల్లారెడ్డిపేట పంచాయతీ ఈవో ప్రవీణ్ నాయకులు దొమ్మాటి నర్సయ్య, షేక్ గౌస్, సద్ది లక్ష్మారెడ్డి, గుండాడి రాంరెడ్డి, సూడిది రాజేందర్, బానోతు రాజునాయక్, భాస్కర్, శ్రీనివాస్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

నవతెలంగాణ - గంభీరావుపేట: దమ్మన్నపేటలో ఆదివారం జరిగిన కార్యక్రమంలో అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయని మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ విజయతిరుపతి తెలిపారు. రైతు భరోసా, ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. 102 మందికి ఆత్మీయ భరోసా, 169 మందికి ఇందిరమ్మ ఇండ్లు, 670 మందికి రైతు భరోసా, 34 మందికి కొత్త రేషన్ కార్డులు అందజేశారు. కార్యక్రమంలో మండల ప్రజా పరిషత్ ప్రత్యేక అధికారి రాఘవేందర్, తహసీల్దార్ లగిశెట్టి భూపతి, ప్రజా పరిషత్ మండల అభివృద్ధి అధికారి అనుమల్ల రాజేందర్, ఏంపీఓ రాజేశ్వర్ గౌడ్, ఏపీఓ అరుణ, మండల వ్యవసాయాధికారి సలావుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.


వేములవాడ : అర్హులకు ప్రభుత్వ పథకాలు అందజేస్తున్న ప్రభుత్వ విప్











ప్రమాదవశాత్తు పూరి గుడిసెలు దగ్ధం


మంటలార్పుతున్న అగ్నిమాపక సిబ్బంది

నవతెలంగాణ - సిరిసిల్ల టౌన్ : ప్రమాదవశాత్తు షార్ట్ సర్క్యూట్‌తో పూరి గుడిసెలు దగ్ధమైన ఘటన రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఆదివారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం పట్టణంలోని 7వ వార్డు సాయి నగర్‌లో చత్తీస్‌ఘడ్ రాష్ట్రానికి చెందిన దాదాపు పది వలస కూలీ కుటుంబాలు గుడిసెలు వేసుకొని నివసిస్తున్నాయి. రోజువారీగా వలస కూలీలు పనులకు వెళ్లగా, ప్రమాదవశాత్తు పూరి గుడిసెలు మంటలు అంటుకున్నాయి. గమనించిన స్థానికులు ఫైర్ స్టేషన్‌కి సమాచారం అందించగా, వెంటనే ఘటనా స్థలానికి చేరుకొని మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. ఈ ఘటనలో వలస కార్మికులకు చెందిన 14పూరి గుడిసెలు, సామాగ్రి పూర్తిగా దగ్ధమయ్యాయి. ప్రమాదం సంభవించినప్పుడు గుడిసెల్లో ఎవరు లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది.

పరిశీలించిన అధికారులు
ప్రమాదం జరిగిన సంఘటన స్థలాన్ని సిరిసిల్ల డివిజన్ ఇంచార్జి ఆర్డీవో రాధాబాయి, ఎమ్మార్వో ఉమారాణి మున్సిపల్ కమిషనర్ లావణ్య, టౌన్ సిఐ కృష్ణ పరిశీలించారు. వలస కార్మికుల కుటుంబాలతో మాట్లాడి తక్షణ ఆర్థిక సాయం చేశారు. అదేవిధంగా రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రెండు క్వింటళ్ల బియ్యాన్ని బాధిత కుటుంబాలకు అందజేశారు. కార్యక్రమం లో మాజీ కౌన్సిలర్ రెడ్డి నాయక్, రెవిన్యూ ఇన్స్పెక్టర్ లు ప్రవీణ్ కుమార్,శ్రీనివాస్, జిల్లా డీలర్ల సంఘం అద్యక్షులు రెడ్డిమల్ల హన్మాండ్లు,పట్టణ అధ్యక్షులు గాజుల శ్రీనివాస్ పాల్గొన్నారు.

కేటీఆర్‌ను గెలిపించడానికి రాణి రుద్రమకు టికెట్ : కెకె



నవతెలంగాణ - సిరిసిల్ల : గత శాసనసభ ఎన్నికల్లో కేటీఆర్‌ను గెలిపించడానికి తీవ్ర ప్రయత్నాలు చేసి బిజెపి నుంచి స్థానికేతరురాలైన రాణీ రుద్రమకు టికెట్ ఇప్పించారని అనేకమంది చర్చించుకున్నారని కాంగ్రెస్ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి అన్నారు. సిరిసిల్లలో ఆదివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లపై ఇందిరమ్మ బొమ్మ ఉండవద్దనడం సిగ్గుచేటని, కేంద్ర మంత్రి బండి సంజయ్ మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందన్నారు. పార్టీలు ఏవైనా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిలాగా అభివృద్ధి కోసం పాటుపడాలని మహేందర్ రెడ్డి అన్నారు. సమావేశంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్, జిల్లా కాంగ్రెస్ మహిళ అధ్యక్షురాలు కాముని వనిత, మార్కెట్ కమిటీ అధ్యక్షురాలు వేల్ముల స్వరూప పాల్గొన్నారు.

సీసీ రోడ్లకు భూమి పూజ



నవతెలంగాణ - ఎల్లారెడ్డిపేట : మండలంలోని పదిర గ్రామంలో సీసీ రోడ్ నిర్మాణాలకు మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ సాబేర వేగం ఆదివారం భూమి పూజ చేశారు. సాబేర బేగం మాట్లాడుతూ పదిర గ్రామంలో రూ.10లక్షలతో సిసి రోడ్డు నిర్మాణం చేస్తున్నామన్నారు. పాఠశాల ప్రహరి నిర్మాణానికి రూ.5లక్షలు, మురికి కాలువ నిర్మాణానికి నిధులు మంజూరు చేశామన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుండాటి రాంరెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య, జిల్లా ఉపాధ్యక్షులు షేక్ గౌస్, డైరెక్టర్లు లక్ష్మారెడ్డి, మెండే శ్రీనివాస్, నాయకులు పాల్గొన్నారు.

మందకృష్ణ చిత్రపటానికి పాలాభిషేకం

నవతెలంగాణ - సిరిసిల్ల టౌన్ : సిరిసిల్ల పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ ఆధ్వర్యంలో ఆదివారం మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కేంద్ర ప్రభుత్వం మందకృష్ణ మాదిగకు పద్మశ్రీ అవార్డు ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు ఆవునూరి ప్రభాకర్, అంబేద్కర్ సంఘాల జిల్లా అధ్యక్షులు కత్తెర దేవదాస్ ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు కానాపురం లక్ష్మణ్, పలు మండలాల ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు

ప్రజల మనిషి కేకే..



నవతెలంగాణ - ముస్తాబాద్
మండలంలోని కొండాపూర్ గ్రామంలో నాలుగు పథకాల ప్రారంభోత్సవానికి విచ్చేసిన కాంగ్రెస్ పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి అధికారులు ఏర్పాటు చేసిన సమావేశ సభలో కూర్చోకుండా ప్రజల మధ్యనే కూర్చుని ప్రజల మనిషి కేకే అనిపించుకున్నారు. హంగులు ఆర్భాటాలు అవసరం లేదని పేద ప్రజలకు సరైన న్యాయం చేసి వారి కళ్ళలో సంతోషం చూడడమే నా యొక్క ధ్యేయమన్నారు. 10 సంవత్సరాల పాలనలో పేదలను గాలికి వదిలేసి వారు కుటుంబ పాలన కొనసాగించారన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు బాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

క్రీడల్లో గెలుపోటములు సహజం

విజేతలకు బహుమతుల ప్రదానం



నవతెలంగాణ - తంగళ్ళపల్లి
క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షుడు మోర రాజు, ఫిషరీస్ జిల్లా కార్యదర్శి చెన్నమనేని ప్రశాంత్ అన్నారు. తంగళ్ళపల్లి మండలం పద్మనగర్ గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా నిర్వహించిన సంక్రాంతి సంబరాల్లో మహిళలకు క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన విజేతలకు ఆదివారం ముఖ్య అతిథుల చేతుల మీదుగా బహుమతులను ప్రదానం చేశారు. అనంతరం ముఖ్య అతిథులను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మోర శ్రీకాంత్, సామల శ్రీనివాస్, మోర దేవేందర్, సామల గణేష్, మచ్చ వంశీ, ఉడుత సంతోష్, ఆడేపు అమర్, మోర కిరణ్, వేముల మల్లేషం, అన్నల్ దాస్ నారాయణ, మోర నర్సయ్య, దేవయ్య పాల్గొన్నారు.

ఆరేండ్ల తరువాత వేడుకలు



నవతెలంగాణ - వేములవాడ రూరల్
ఆరు సంవత్సరాల తర్వాత ప్రాథమిక పాఠశాల వేములవాడ రూరల్ మండలంలోని రాజనగర్ , మల్లారంలో ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవాలు ఘనంగా నిర్వహించారు. 2018లో మల్లారం స్కూల్ లో ఉన్న రాజనగర్ పాఠశాల ఈ విద్యా సంవత్సరం రాజా నగర్ లో తిరిగి పునః ప్రారంభమైంది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు లింగంపల్లి రాజు జాతీయ జెండాను ఆవిష్కరించారు. పాఠశాల తిరిగి పున ప్రారంభం కావడానికి సహాయం చేసిన వీరారెడ్డికి, శ్రీకాంత్‌కు వంగ ప్రవీణ్‌కు వంగ వెంకట్‌కు సాయం చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా విద్యార్థులందరికీ స్కూల్ యూనిఫామ్, స్కూల్ కు బ్లూటూత్ స్పీకర్ అందించిన వంగ సాయి కృష్ణ(కిట్టు) కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వకుల మేడం, మల్లారం సెక్రెటరీ దయానంద సార్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్, తల్లిదండ్రులు, ప్రజలు విద్యార్థులతోపాటు పాల్గొన్నారు.

ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

- అలరించిన విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు
- హాజరైన ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్
- ఉత్తమ ఉద్యోగులు, సిబ్బందికి ప్రశంసా పత్రాలు










నవతెలంగాణ - సిరిసిల్ల
గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా క్యాంప్ కార్యాలయం, కలెక్టరేట్ కార్యాలయం ఆవరణలో ఆవిష్కరించారు. అనంతరం జిల్లా పోలీసు కార్యాలయం ఆవరణలోని పరేడ్ గ్రౌండ్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముందుగా కలెక్టర్ జాతీయ జెండాను ఆవిష్కరించి, పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా అభివద్ధి పనులు, వివిధ పథకాల సందేశాన్ని కలెక్టర్ వివరించారు. ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులు, సిబ్బందికి ప్రశంసా పత్రాలను ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ అఖిల్ మహాజన్, అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ అందజేసి, అభినందించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, జిల్లా గ్రంధాలయ సంస్థలో చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, మార్కెట్ కమిటీ లో అధ్యక్షురాలు వెలుముల స్వరూప జాతీయ జెండాను ఎగురవేశారు.


ఎల్లారెడ్డిపేట : జెండాను ఆవిష్కరిస్తున్న బుగ్గ కృష్ణమూర్తి

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు..
గణతంత్ర దినోత్సవం సందర్భంగా వివిధ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల నత్యాలు, ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా పథకాలు, రేషన్ కార్డుల జారీ పై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివరించారు. అర్హులైన వారందరికీ ప్రభుత్వ పథకాలు అందుతాయని తెలిపారు. ఇది నిరంతర ప్రక్రియ అని స్పష్టం చేశారు.

నవతెలంగాణ - ఎల్లారెడ్డిపేట : మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపిడివో సత్తయ్య, తహసీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ రాంచందర్, ఎంఈవో కార్యాలయంలో మండల విద్యాధికారి కృష్ణహరి, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ రమాకాంత్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మండల వైద్యాధికారిణి సారియా అంజుమ్, ఎల్లారెడ్డిపేట కోపరేటివ్ సొసైటిలో గుండారపు కృష్ణారెడ్డి, సెస్ కార్యాలయంలో సెస్ డైరెక్టర్ వరుస కృష్ణహరి, తిమ్మాపూర్ సొసైటిలో వైస్ చైర్మన్ బుగ్గ కృష్ణమూర్తి, విజ్ఞాన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో కరస్పాండెంట్ లతీఫ్, జ్ఞానదీప్ పాఠశాలలో కరస్పాండెంట్ లక్ష్మినారయణ, ప్రెస్ క్లబ్‌లో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గౌరి శంకర్, ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు, వివిధ సంఘాలో సంఘ అధ్యక్షులు జెండాను ఆవిష్కరించారు.



సిరిసిల్ల టౌన్ : జాతీయ జెండాను ఎగురవేస్తున్న ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఆకుల జయంత్

సిరిసిల్ల ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో...
నవతెలంగాణ - సిరిసిల్ల టౌన్ : సిరిసిల్ల ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఆకుల జయంత్ కుమార్ జాతీయ పతకాన్ని ఎగురావేశారు. కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి పర్కాల ప్రవీణ్ గౌడ్, ఉపాధ్యక్షులు రఘు గౌడ్, కోశాధికారి మహేందర్, సీనియర్ పాత్రికేయులు విశ్వనాథం, టీవీ నారాయణ, పాలమాకుల శేఖర్, కార్యవర్గ సభ్యులు అల్లే రమేష్, జాన దయానంద్, అన్వార్ ఆలీ, నాయిని బాబు గౌడ్ , రాజ రమేష్, శిరీష, పాత్రికేయ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్యాలయంలో..
పట్టణంలోని గాంధీ విగ్రహానికి మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ పూలమాలవేసి, అనంతరం జాతీయ పతకావిష్కరణ చేశారు. పురపాలక సంఘ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ లావణ్య, సిరిసిల్ల వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో ఏఎంసి చైర్ పర్సన్ వెలుమల స్వరూప జెండా ఎగర వేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు , ప్రజా ప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పార్టీ కార్యాలయాల్లో...
గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య జాతీయ జెండాను ఎగురవేశారు. సీపీఐ కార్యాలయంలో జిల్లా కార్యదర్శి గుంటి వేణు పతాకావిష్కరణ చేసి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీ చైర్పర్సన్ న్యాలకొండ అరుణ, మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ, బీఆర్ఎస్, సీపీఐ నాయకులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - తంగళ్ళపల్లి : మండల కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఎంపీడీవో లక్ష్మీనారాయణ, తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ జయంత్ కుమార్,పోలీస్ స్టేషన్లో ఎస్ఐ రామ్మోహన్ జాతీయ జెండాను ఎగరవేశారు.

నవతెలంగాణ - ముస్తాబాద్ : మండల కేంద్రంతో పాటు పోతుగల్ ఆవునూరు గూడెం ముస్తాబాద్ నామాపూర్ తో పాటు పలు గ్రామాలలో ప్రభుత్వ కార్యాలయాలలో అధికారులు, ప్రభుత్వ పాఠశాలలలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, వివిధ సంఘాలలో ఆయా సంఘాల అధ్యక్షులు, వివిధ పార్టీల కార్యాలయాల వద్ద ఆ పార్టీ అధ్యక్షులు గణతంత్ర దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించి జాతీయ జెండాను ఆవిష్కరించారు.



తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సురేష్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో బీరయ్య, పోలీస్ స్టేషన్లో ఎస్సై గణేష్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. మహర్షి, నవజ్యోతి, రాఘవేంద్ర,, శ్రీవాణి, న్యూ శాంతి బచ్పన్ పాఠశాలల విద్యార్థుల మహాత్మా గాంధీ, సుభాష్ చంద్రబోస్ ,రాణి రుద్రమదేవి, వేషాధారణలు అందరినీ అలరించాయి.

వేములవాడ ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో
నవతెలంగాణ - వేములవాడ : వేములవాడ పట్టణంలోని టీయూడబ్ల్యూజే హెచ్ 143 ప్రెస్ క్లబ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సయ్యద్ లాయక్ పాషా ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. రిపబ్లిక్ డేను పురస్కరించుకుని టీయూడబ్ల్యూజే హెచ్ 143 ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మొహమ్మద్ రఫీ ముప్వన్నెల జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ముఖ్య సలహాదారులు పాశం భాస్కర్ రెడ్డి, ఉపాధ్యక్షులు సయ్యద్ అలీ, ప్రధాన కార్యదర్శి జితేందర్, కార్యవర్గ సభ్యులు పరుశురాం, జిల్లా రమేష్, రియాజ్, చింతలతన దేవరాజ్, షబ్బీర్, శ్రీరామోజు వేణు, వేణు, శ్రీకాంత్,ఆసీమ్, గంగధర్, నయీమ్, పంపరి నాగరాజు, డి.ప్రసాద్, ఇమ్రాన్, సోహెల్, సాయి పాల్గొన్నారు.

మిడ్ మానేరులో
వేములవాడ అర్బన్ మండలంలోని కొడుముంజ గ్రామం మిడ్ మానేరులో ముంపునకు గురైన గ్రామ పంచాయతీ కార్యాలయంపై ఆదివారం మత్స్యకారులు జాతీయ పతాకాన్ని ఎగురవేసి దేశభక్తిని చాటుకున్నారు. ఈ సందర్భంగా కొడుముంజ ముదిరాజ్ సంఘం సభ్యులు పెద్ద మనుషులు తదితరులు మూడవసారి దినోత్సవ వేడుకలను స్థానిక మత్స్యకారులు నీటిపై ప్రయాణించి ముంపుకు గురైన గ్రామపంచాయతీపై తివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం గ్రామస్థాయి తెప్పల పోటీలో విజయం సాధించిన మొదటి విజేత శ్రీనివాస్, రెండో విజేత రేగుల మధుసన్మానించారు. ఈ కార్యక్రమంలో భూమల లక్ష్మణ్, రాగుల ప్రశాంత్ ఉమా ఉప సర్పంచ్ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు రేగుల పర్శరాములు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు
నవతెలంగాణ - రుద్రంగి : మండలంలో గణతంత్ర దినోత్సవం గురువారం ఘనంగా జరిగింది. మండల కేంద్రంతో పాటు గ్రామాల్లో జాతీయ జెండాను ఎగురవేశారు. మార్కెట్ యార్డులో చైర్మన్ తిరుపతి, మండల పరిషత్, పంచాయతీ కార్యాలయాల్లో ఎంపీడీఓ నటరాజ్, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ శ్రీలత, సెస్ కార్యాలయంలో డైరెక్టర్ గంగారాం, పోలీస్ స్టేషన్‌లో ఏఎస్ఐ, ప్రెస్ క్లబ్‌లో అధ్యక్షుడు రాజు, పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు జెండా ఎగురవేశారు. అన్ని పార్టీలు, సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - చందుర్తి : మండలం కేంద్రంలో ఆదివారం జండా వందనం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. రాజీవ్ చౌక్ వద్ద ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ జాతీయ జెండా ను ఎగురవేశారు. తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ శ్రీనివాస్, అభివద్ధి కార్యాలయంలో ప్రదీప్, పాఠశాలలతోపాటు అన్నిగ్రామాల్లో గణతంత్ర వేడుకలు నిర్వహించారు.

నవతెలంగాణ - కొనరావుపేట : మండల కేంద్రంలోని రైతు వేదిక కార్యాలయం వద్ద ఆదివారం అగ్రికల్చర్ ఆఫీసర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. మార్కెట్ కమిటీ చైర్మెన్ కచ్చుకాయల ఎల్లయ్య, వైస్ చైర్మన్ ప్రభాకర్, డైరెక్టర్లు మహనీయుల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మిఠాయిలు పంచి పెట్టారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - గంభీరావుపేట: తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ లగిశెట్టి భూపతి జాతీయ జెండాను ఆవిష్కరించారు. డిప్యూటీ తహసీల్దార్ అపర్ణ, సీనియర్ అసిస్టెంట్ నాగరాజు, గిర్దవర్ సత్యనారాయణ పాల్గొన్నారు. ఎంపీడీవో కార్యాలయంలో ప్రత్యేక అధికారి రాఘవేందర్, ఎంపీడీవో అనుమల్ల రాజేందర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఏంపీఓ రాజేశ్వర్ గౌడ్,ఏపీఓ అరుణ పాల్గొన్నారు. పోలీసు స్టేషన్ లో ఎస్ఐ శ్రీకాంత్ జెండాను ఆవిష్కరించారు.

ప్రశంసా పత్రాలు అందుకున్న ఓదెల గ్రామ వాసులు

నవతెలంగాణ-ఓదెల
76వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఓదెల గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్,సదాశయ ఫౌండేషన్ జిల్లా అధ్యక్షుడు మేరుగు భీష్మాచారి లకు జిల్లా కలెక్టర్ కోయ హర్ష చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందుకున్నారు. ఈ సందర్భంగా ఆకుల మహేందర్ మాట్లాడుతూ అవయవ శరీర నేత్ర దానాలపై ఓదెల గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్ నాయకత్వంలో ప్రతిఒక్కరు నేత్రదానం చేయాలని తీర్మాణాలు చేసి కలెక్టర్‌కు సమర్పించిన దానిని గుర్తించి ఓదెల గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్,సదాశయ ఫౌండేషన్



జాతీయ కార్యదర్శి భీష్మాచారిని సోషల్ సర్వీస్ విభాగంలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా పెద్దపల్లి కలెక్టర్ పెరేడ్ గ్రౌండ్‌లో కలెక్టర్ శ్రీ కోయ హర్ష చేతుల మీదుగా ప్రశంసా పత్రంతో సత్కరించినట్లు తెలిపారు.

ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-గోదావరిఖని:
76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు గోదావరిఖనిలో ఘనంగా జరిగాయి. కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు తిప్పారపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో శివాజీ నగర్‌లో షాపింగ్ కాంప్లెక్స్ వద్ద వేడుకలను నిర్వహించారు. రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి, కాలువ లింగస్వామి, ఎం.రవికుమార్, కొలిపాక సుజాత మల్లయ్య, పాతపల్లి ఎల్లయ్య, ఎండి.ముస్తఫా తదితరులున్నారు. బిజెపి ఆధ్వర్యంలో గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో నిర్వహించిన వేడుకల్లో బిజెపి రామగుండం ఇన్‌ఛార్జి కందుల సంధ్యారాణి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు బల్మూరి అమరేందర్ రావు, పిడుగు కృష్ణ, తడగొండ నర్సన్న, కోమల మహేష్ తదితరులున్నారు. హెచ్ఎంఎస్ ఆర్జీ 1 వైస్ ప్రెసిడెంట్ ఖయ్యూం ఆధ్వర్యంలో గోదావరిఖని ప్రధాన చౌరస్తా సమీపంలోని యూనియన్ నిర్వహించిన వేడుకల్లో యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు రియాజ్ అహ్మద్ హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పాషా, రాంచందర్, కుమారస్వామి, శ్రీధర్, తదితరులున్నారు. అడ్డగుంటపల్లిలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా డైరెక్టర్ మంజుల శ్రీనివాస్ రెడ్డి హాజరై దీప జ్యోతిని వెలిగించి, డాక్టర్ బిఆర్.అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శలను నిర్వహించారు. అనంతరం పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. స్థానిక చౌరస్తాలో గౌసె పాక్ ఛిల్లా దగ్గర ముస్లీం వెల్ఫేర్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముస్లిం వెల్ఫేర్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు షేక్ హాజీ అలీ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఎఐటియుసి ఆధ్వర్యంలో గోదావరిఖని భాస్కర్ రావు భవన్‌లో నిర్వహించిన వేడుకల్లో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్, సిపిఐ నగర కార్యదర్శి కె.కనకరాజు జాతీయ జెండాను ఆవిష్కరించారు. 25వ డివిజన్‌లో కార్పొరేటర్ నగునూరి సుమలత రాజు, 33వ డివిజన్‌లో ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షుడు మద్దెల దినేష్ జాతీయ జెండాను ఆవిష్కరించారు.

నవతెలంగాణ-జూలపల్లి
మండలంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల ప్రజా పరిషత్, తహసీల్దార్ కార్యాలయం, వ్యవసాయ మార్కెట్, సహకార సంఘాలలో, మండలంలోని వివిధ గ్రామపంచాయతీలో జాతీయ జెండాను ఎగరవేసి, అనంతరం సీట్లు పంపిణీ చేశారు.

నవతెలంగాణ-యైటింక్లయిన్ కాలనీ
8వ కాలనీలోని తెలంగాణ చౌరస్తాలో ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు.కాంగ్రెస్ పార్టీ 8వ కాలనీ అధ్యక్షులు గుండేటి రాజేష్ జెండా ఆవిష్కరణ చేసి రాజ్యాంగ గొప్పదనాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మారెల్లి రాజిరెడ్డి,సాగంటి శంకర్,సత్యనారాయణరెడ్డి, మెతుకు అవినాష్ పాల్గొన్నారు.

నవతెలంగాణ-ఎలిగేడు
76వ భారత రాజ్యాంగ గణతంత్ర దినోత్సవాలను పురస్కరించుకొని ఆదివారం ఎలిగేడు మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, విద్యాసంస్థలు, బ్యాంకులలో జాతీయ పతాకాలను ఎగురవేసి ఘనంగా వేడుకలను జరుపుకున్నారు. తహసిల్దార్ బషీరుద్దీన్, ఎంపీడీవో భాస్కరరావు, ఏవో ఉమాపతి, మండల విద్యాధికారి నరేంద్రచారిలు కార్యాలయాల్లో జాతీయ పతాకాలను ఎగురవేశారు.

నవతెలంగాణ-కోల్‌సిటీ
రామగుండం నగరాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని రామగుండం నగర మేయర్ బంగి అనిల్ కుమార్ అన్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా కార్పొరేషన్ కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 సంవత్సరాలు గడిచి 76 సంవత్సరంలోకి అడుగుపెట్టి దేశంలో పటిష్టంగా అమలవుతోందన్నారు. పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్, రామగుండం మునిసిపల్ కమిషనర్ అరుణ శ్రీ జాతీయ పతాకం ఎగురవేసి మాట్లాడారు. నగరపాలక సంస్థ అధికారులు, సిబ్బంది బాగా పనిచేస్తున్నారని మరింత మెరుగైన సేవలు అందించి ఈ నగరాన్ని అభివృద్ధి చేద్దామన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కల్వచర్ల కృష్ణవేణి, జనగామ కవిత సరోజినీ, నగునూరి సుమలత, ఖాజా సనా, కుమ్మరి శ్రీనివాస్, బాలరాజ్ కుమార్, అసిస్టెంట్ మునిసిపల్ కమిషనర్ రాయలింగు పాల్గొన్నారు.

నవతెలంగాణ-పెద్దపెల్లి టౌన్
భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందామని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి సీపెల్లి రవీందర్ అన్నారు. పెద్దపల్లి భవన నిర్మాణ కార్మిక సంఘం సీఐటీయూ ఆధ్వర్యంలో 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా సీనియర్ నాయకులు కొమురయ్య త్రివర్ణ పతాకం ఆవిష్కరణ చేసి ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి సీపెల్లి రవీందర్ మాట్లాడుతూ రాజ్యాంగం అమలులోకి వచ్చినప్పటి నుండి ఎన్ని సవాళ్లు, ఒడిదొడుకులు ఉన్నా ఇప్పటివరకూ దేశ ప్రజలను ఐక్యంగా నిలిపే ప్రయత్నంలో రాజ్యాంగం నిర్వహించిన పాత్ర ఘనమైనదన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మామిడిపల్లి కొమురయ్య, జి.కొమురయ్య, లక్ష్మి, జ్యోతి, మల్లమ్మ, రాజయ్య భవన నిర్మాణ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



జెండా ఆవిష్కరిస్తున్న రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్


జూలపల్లిలో...


పెద్దపల్లి టౌన్‌లో...

ప్రజల ఆకాంక్ష మేరకే సంక్షేమ పథకాలు..!

ఎమ్మెల్యే విజయ రమణారావు
నవ తెలంగాణ-ఎలిగేడు.



పేద ప్రజల ఆకాంక్షల మేరకే కాంగ్రెస్ ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తోందని పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు.ఎలిగేడు మండలం శివపల్లి లో ఆదివారం ప్రజాపాలన నాలుగు పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షతో కలిసి ఎమ్మెల్యే విజయ రమణారావు పాల్గొని మాట్లాడారు. గత పదేళ్ళలో పేద ప్రజలు ఏ ఒక్క సంక్షేమ పథకానికి నోచుకోలేదన్నారు. ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందిస్తూ, భారత రాజ్యాంగ గణతంత్ర దినోత్సవం రోజున నాలుగు పథకాలను ప్రారంభించుకోవడం గర్వకారణమని పేర్కొన్నారు. ఎవరి ప్రమేయం లేకుండా ప్రభుత్వం అందించిన అర్హుల జాబితా మేరకు అధికారులు ఎంపిక చేశారని తెలిపారు. శివపల్లి లో కొత్తగా 97 రేషన్ కార్డులు, 213 ఇందిరమ్మ గృహాలు,73 మంది కుటుంబాలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలను మంజూరు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అన్నయ్య గౌడ్ ,మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రకాష్‌రావు, తహసీల్దార్ బషీరుద్దీన్, ఎంపీడీవో భాస్కరరావు, మండల ప్రత్యేక అధికారి రమేష్ కుమార్ నాయుడు,పాల్గొన్నారు.

హక్కులతో పాటు బాధ్యతలు తెలుసుకోవాలి

ఆర్జీ-3 జీఎం
నవతెలంగాణ-రామగిరి
76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని సింగరేణి సంస్థ రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాల ఆధ్వర్యంలో జీఎం కార్యాలయ ఆవరణలో నిర్వహించిన వేడుకల్లో అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొప్పుల వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం సీఎస్‌సీ రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణంలో నిర్వహించిన ప్రధాన వేడుకల్లో రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు ముఖ్య అతిథిగా హాజరై జాతీయపతాకాన్ని ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ, దేశ ప్రజలందరికీ స్వేచ్ఛ, న్యాయం, సమానత్వం, సౌభ్రాతృత్వం అందిస్తూ రూపొందించబడిన మన భారత రాజ్యాంగం 1950, జనవరి 26 న అమలులోకి వచ్చిందన్నారు. ప్రజలే పాలకులుగా రూపు దిద్దుకున్న మన భారత దేశానికి ఒక దశ, దిశ కల్పించడం కోసం రాజ్యాంగ రూపకల్పన చేశారన్నారు. గత సంవత్సరం విజిలెన్స్ అవగాహన వారోత్సవాల సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతి ప్రధానం చేశారు. ఈ వేడుకల్లో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు వై.వి.రావు, ఎం.రామచంద్రారెడ్డి, కోట రవీందర్ రెడ్డి, అధికారుల సంఘం అధ్యక్షులు సి.హెచ్.వెంకటరమణ, సేవా అధ్యక్షురాలు అలివేణి సుధాకరరావు,విద్యార్థులు పాల్గొన్నారు.

ఇండియన్ పోలీస్ మెడల్‌కు రైల్వే ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరావు ఎంపిక

నవతెలంగాణ-గోదావరిఖని:
సికింద్రాబాద్ డివిజన్‌లో రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్‌లో ఇంటెలిజెన్స్ విభాగంలో సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా పని చేస్తున్న శ్రీనివాస రావు ఇండియన్ పోలీస్ మెడల్‌కు ఎంపికయ్యారు. జాతీయ స్థాయిలో అందించే ఈ ప్రతిష్టాత్మక అవార్డుకు సికింద్రాబాద్ జోన్ నుండి ఎంపికయ్యారు శ్రీనివాసరావు. ఆయన ప్రస్తుతం స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్నారు. సికింద్రాబాద్ డివిజన్ వ్యాప్తంగా ఇంటెలిజెన్స్ సేకరణలో అత్యుత్తమ నైపుణ్యాలను ప్రదర్శించారు. ప్రధాన సమస్యలను సమర్థవంతంగా నివారించారు. ముఖ్యంగా, 2010లో అతను రెండు ముఖ్యమైన దొంగతనం కేసులను ఛేదించారు. దేశంలోనే అత్యుత్తమ జాతీయ స్థాయిలో ఇండియన్ పోలీస్ మెడల్ ఎంపికపట్ల సికింద్రాబాద్ జోన్ ఐజి ఆరోమ సింగ్ ఠాగూర్, సికింద్రాబాద్ డివిజన్ సీనియర్ డిఎస్‌సి దేబాస్మిత సి బెనర్జీతోపాటు ఆర్‌పిఎఫ్ సిబ్బంది అభినందనలు తెలిపారు.

లబ్ధిదారులకు ప్రొసిడింగ్స్

నవతెలంగాణ-ముత్తారం:



తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 4 ప్రభుత్వ పథకాలు రైతు భరోసా, ఇందిర మ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇల్లు, కొత్త రేషన్ కార్డులకు సంబంధించి ముత్తారం మండలం లోని మచ్చుపేట గ్రామ పంచాయతీలో లబ్ధిదారులకు ఆదివారం ప్రొసిడింగ్స్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి, మండల ప్రత్యేకాధికారి కాళిందిని పాల్గొని లబ్ధిదారులకు ప్రొసిడింగ్స్‌ను అందించారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సుమన్, ఎంపీడీవో సురేష్, ఎంపీవో గోవర్ధన్, మండల వ్యవసాయాధికారి అనూష, ఎస్ఐ గోపతి నరేష్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ తదితరులున్నారు.

ప్రజా సంక్షేమం, అభివృద్ధే లక్ష్యం

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

నవతెలంగాణ-పెద్దపల్లి
ప్రజా సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వ పని తీరు ఉందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.ఆదివారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా సమీకృత జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో నిర్వహించిన వేడుకలలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్‌లతో కలిసి పాల్గొని పోలీసు గౌరవం వందనం స్వీకరించి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జిల్లా ప్రజలను ఉద్దేశించి జిల్లాలో చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్ తన సందేశం ఇచ్చారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా నూతన రేషన్ కార్డులజారీ వంటి నాలుగు ప్రజా ఉపయోగ కరమైన కార్యక్రమాలను గణతంత్ర దినోత్సవం సందర్భంగా నేడు ప్రారంభించు కోవడం సంతోషంగా ఉందని, అర్హులైన చివరి లబ్ధిదారుడి వరకు ప్రతి సంక్షేమ పథకం అమలవుతుందని, ఎవరు ఎటువంటి ఆందోళనకు గురికావాల్సిన అవసరం లేదని అన్నారు.రైతు బాగుంటేనే రాజ్యం బాగుంటుందని బలంగా విశ్వసించే ప్రజా ప్రభుత్వం జిల్లాలో 58 వేల 896 మంది రైతులకు 446 కోట్ల 54 లక్షల రూపాయల మేర 2 లక్షల రుణ మాఫీ చేసిందని, 26 వేల 652 మంది రైతుల నుంచి 2 లక్షల 29 వేల క్వింటాళ్ల కు పైగా సన్న రకం ధాన్యం కొనుగోలు చేసి 85 కోట్ల 33 లక్షల రూపాయలు బోనస్ అందించిందని, భారీ వర్షాల వల్ల దెబ్బతిన్న 108 ఎకరాల 36 గుంటల భూమి కి సంబంధించి రైతులకు 10 లక్షల 89 వేల పరిహారం అందించామన్నారు.అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా జిల్లాలోని 477 పాఠశాలల్లో 15 కోట్ల 54 లక్షల రూపాయలను ఖర్చు చేసి మౌళిక వసతులు కల్పించడం జరిగిందని అన్నారు.



116 కోట్ల 74 లక్షల రుణాలు పంపిణీ
గణతంత్ర దినోత్సవ సందర్భంగా చైతన్య జ్యోతి జిల్లా మహిళా సమాఖ్య ద్వారా స్వశక్తి మహిళా సంఘాలకు 102 కోట్ల 11 లక్షల 50 వేల రూపాయలు, మెప్మా ద్వారా మరో 113 స్వశక్తి సంఘాలకు 14 కోట్ల 62లక్షల 50 వేల బ్యాంకు లింకేజీ రుణాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా జడ్జి డాక్టర్ హేమంత్ కుమార్, జూనియర్ సివిల్ జడ్జ్ ఎన్. మంజుల, డిసిపి ఎం.చేతన, అదనపు కలెక్టర్ లు జే.అరుణ శ్రీ, డి.వేణు,పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య, పాల్గొన్నారు.

ఉత్తమ పంచాయతీ కార్యదర్శి రాజేందర్

నవతెలంగాణ-ముత్తారం:



ముత్తారం మండలంలోని కేశనపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజేందర్ ఉత్తమ కార్యదర్శిగా ఎంపికయ్యారు. ఆయన చేస్తున్న సేవలను గుర్తిస్తూ అభినందనలు తెలియజేస్తూ 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా జిల్లా కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ కోయ శ్రీ హర్ష చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని ఆదివారం అందుకున్నారు.

సందరెల్లి పురాతన ఆలయాన్ని సందర్శించిన చిత్రకళాకారులు

నవతెలంగాణ-ముత్తారం:



కళయజ్ఞ పేరుతో హైదరాబాద్ టార్చ్ పునర్జీవ సంస్థ ఆధ్వర్యంలో 50 మంది చిత్ర కళాకారులు రెండు రోజుల యాత్రలో భాగంగా ముత్తారం మండలంలోని ఖమ్మంపల్లి పంచాయతీ పరిధి సందరెల్లి పురాతన ఆలయాన్ని ఆదివారం సందర్శించారు. అంతరించి పోతున్న ఆలయాల కళలను తమ చిత్రకళ ద్వారా ప్రపంచానికి తెలియజేయడంలో భాగంగా ఇక్కడ సందర్శించినట్లు తెలిపారు.

ఉత్తమ సింగరేణియన్‌గా తిరుపతి రావు

నవతెలంగాణ-యైటింక్లయిన్ కాలనీ



ఆర్జీ-3 ఓసీపీ-1లో హెడ్ ఓవర్ మెన్‌గా పని చేస్తున్న దండి తిరుపతి రావు ఉత్తమ సింగరేణియన్ అవార్డు అందుకున్నాడు. సింగరేణి సంస్థ కొత్తగూడెంలో నిర్వహించిన గణతంత్ర వేడుకల్లో సీఎండీ బలరాంనాయక్ చేతుల మీదుగా ఈ అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్షణతో కూడిన ఉత్పత్తి సాధనకై అనుక్షణం కృషి చేస్తానని ఈ అవార్డు నాపై మరింత బాధ్యతను పెంచిందన్నారు.

వ్యక్తి ఆత్మహత్య

నవ తెలంగాణ-జూలపల్లి/ ధర్మారం



ధర్మారం మండల కేంద్రానికి చెందిన సుతారి రామన్న (55) అనే రైతు శనివారం కొత్తపల్లి గ్రామ శివారులోని తన పొలం వద్ద చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసుల కథనం ప్రకారం శనివారం సాయంత్రం 6 గంటల సమయంలో ధర్మారం గ్రామానికి చెందిన సుతారి రామన్న గత కొంతకాలం నుండి మద్యానికి బానిసై, తన జీవితంపై విరక్తి చెంది పంట పొలంలోని చింతచెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడని, మృతుని భార్య సుతారి అరుణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ధర్మారం ఎస్సై శీలం లక్ష్మణ్ తెలిపారు.

ప్రొసిడింగ్ పత్రాలు అందజేత

నవతెలంగాణ-ఓదెల



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నాలుగు పథకాల్లో భాగంగా ఆదివారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా శానగొండ గ్రామంలో లబ్ధిదారులకు పత్రాలను అందించేందుకు ఏర్పాటు చేసిన సభలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో మాట్లాడించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి సీఈవో నరేందర్ ముఖ్యఅతిథిగా హాజరై లబ్ధిదారులకు పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నరేందర్ మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామంలో నూతన రేషన్ కార్డులకు దరఖాస్తు చేసుకున్న వారికి 70 రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇండ్లు 201, రైతు భరోసా 620, ఇందిరమ్మ రైతు భరోసా 40 మందికి మంజూరు కాగా లబ్ధిదారులకు పత్రాలు పంపిణీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ ఆళ్ల సుమన్‌రెడ్డి, తహసీల్దార్ యాకన్న,ఎంపీడీవో తిరుపతి, పాల్గొన్నారు.

బహుమతులు అందజేత

నవతెలంగాణ-ఓదెల



మండలం పొత్కపల్లి గ్రామంలో ఆదివారం 76వ గణతంత్ర వేడుకల్లో భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయజెండా ఆవిష్కరించి,క్రీడల్లో గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. క్రీడల్లో గెలుపొందిన విజేతలకు జీలకుంట గ్రామానికి చెందిన రాగిడి మంగ శ్రీనివాసరెడ్డి దంపతులు వారి తనయుడు ప్రజ్ఞ జ్ఞాపకార్థం విద్యార్థులకి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా సామాజిక కార్యకర్త మంగ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ క్రీడలు విద్యార్థుల్లో మానసిక ఉల్లాసాన్ని,శారీరక దృఢత్వంతో పాటు పోరాటతత్వాన్ని నేర్పుతాయన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మెన్ ఆళ్ల సుమన్ రెడ్డి,మాజీ సర్పంచ్ ఆళ్ల రాజిరెడ్డి,మాజీ ఉపసర్పంచ్ వంగ శ్రీనివాస్, మాజీ వార్డ్ సభ్యులు లడ్డు,గడ్డం ఓదెలు,మాజీ వైస్ ఎంపీపీ అంబాల కొమరయ్య,పాల్గొన్నారు.

విద్యార్థులకు టిఫిక్ బాక్స్‌ల పంపిణీ

నవతెలంగాణ-ముత్తారం:
ముత్తారం మండలంలోని ఓడేడు గ్రామంలో గల ప్రగతి పాఠశాలలోని 20 మంది విద్యార్థులకు కరస్పాండెంట్ గాండ్ల మల్లయ్య తన తండ్రి పొలం ఎల్లయ్య, మామ గుండ్ల లక్ష్మయ్య జ్ఞాపకార్థం టిఫిక్ బాక్స్‌లను ఆదివారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దేవేందర్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.


టిఫిన్ బాక్స్‌లు అందజేస్తున్న కరస్పాండెంట్

ఆర్‌ఎఫ్‌సీఎల్‌లో యూరియా ఉత్పత్తిలో తెలంగాణకు 50 శాతం

సీజీఎం ఉదయ్ రాజన్న
నవతెలంగాణ-గోదావరిఖని:
రామగుండం ఫర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ (ఆర్‌ఎఫ్‌సీఎల్) ఉత్పత్తిలో 50శాతం యూరియాను తెలంగాణాకు అందిస్తున్నామని సీజీఎం ఉదయ్ రాజన్న అన్నారు. ఆదివారం ఆర్‌ఎఫ్‌సీఎల్‌లో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ జెండా ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ ఉద్యోగుల భద్రతతో కూడిన ఉత్పత్తి లక్ష్యంగా యాజమాన్యం పని చేస్తుందన్నారు.

కమిషనరేట్ పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు

పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్
నవతెలంగాణ-గోదావరిఖని:



రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాలజోన్‌ల పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు చేయడం జరుగుతుందని పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ 7 (1), 2016, యాక్ట్, 22 (1) (ఎ) నుంచి (ఎఫ్), 22 (2) (ఎ) అండ్ (బి), అండ్ 22 (3) సిటీ పోలీస్ యాక్ట్, 1348 నెంబర్ ఎక్స్ఐ ఫాస్లి సెక్షన్ 30 పోలీస్ యాక్టు 1861 ప్రకారం నేటి ఉదయం 6 గంటల నుండి ఈ నెల 31 ఉదయం 6 గంటల వరకు సిటీ పోలీస్ యాక్ట్ అమలులో ఉంటుందని తెలిపారు.

రాజ్యాంగ స్ఫూర్తితో ప్రశాంత జీవనం

రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్
నవతెలంగాణ-గోదావరిఖని:



రాజ్యాంగం ఇచ్చిన స్ఫూర్తితో ఈరోజు మనం స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలతో అభివృద్ధి పథంలో నడుస్తూ ప్రశాంతమైన జీవితాన్ని కొనసాగిస్తున్నామని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ అన్నారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయం ఆవరణలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ ముందుగా పోలీసు సిబ్బంది నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ ప్రతి భారతీయుడి హృదయాల్లో ఈ రోజు ఒక ప్రత్యేకమైన దినమని, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన అతిపెద్ద భారత రాజ్యాంగం స్వేచ్ఛ, ప్రజాస్వామ్య సౌభ్రాతత్వం, దేశభక్తి ఆకాంక్షలను, న్యాయం, స్వేచ్ఛ సమానత్వం, సౌభ్రాతత్వ సూత్రాలకు సజీవ నిదర్శనమని అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి.రాజు, గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్, ట్రాఫిక్ ఏసీపీ నర్సింహులు, ఏసీపీ చిలుకూరి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఉత్తమ ఉద్యోగిగా ఎలక్ట్రికల్ ఏడీఈ వెంకటేశ్వర్లుకు పురస్కారం

నవతెలంగాణ-గోదావరిఖని:



విద్యుత్ వినియోగదారుల సమస్యలు సత్వరమే పరిష్కరించడంలో, వారికి నాణ్యమైన విద్యుత్‌ను నిరాటంకంగా సరఫరా చేయడంలో ప్రతిభ కనబరిచి నందుకు గాను గోదావరిఖని ఎన్‌పీడీసీఎల్ ఎలక్ట్రికల్ ఏడీఈ కె.వెంకటేశ్వర్లు ఉత్తమ ఉద్యోగిగా పురస్కారం అందుకున్నారు. 76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం వరంగల్ జిల్లా కేంద్రంలోని సంస్థ కార్పొరేట్ కార్యాలయం విద్యుత్ భవన్‌లో టీజీ ఎన్‌పీడీసీఎల్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ కర్నాటి వరుణ్ రెడ్డి వెంకటేశ్వర్లుకు పురస్కారం అందజేసి, అభినందించారు.

అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు

పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణా రావు
నవతెలంగాణ-జూలపల్లి



అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందుతాయని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు అన్నారు. మండలంలోని కొనరావుపేట గ్రామంలో నిర్వహించిన నూతన ప్రభుత్వ పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ గతంలో తాను శాసనసభ్యుడిగా ఉన్న సమయంలో ఇందిరమ్మ ఇండ్లు ఇప్పించామని, గత పది సంవత్సరాలలో ఒక ఇండ్లు కూడా కొనరావుపేట గ్రామానికి ఇవ్వలేదని అన్నారు. కొనరావుపేటలో కొంత మందికి ఇండ్లు మంజూరు చేశామని, ఇండ్ల స్థలాలు లేని వారు కొంత మంది ఉన్నారని, వీరికి రాబోయే విడతలలో అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ స్వర్ణలత, ఎంపీడీవో పద్మజ, ఎంపీవో అనిల్ రెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ అనిల్‌కుమార్, జూలపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ గండు సంజీవ్, బొజ్జ శ్రీనివాస్, లోక జలపతిరెడ్డి, కొమ్ము పోచాలు, దారవేణి నర్సింగ్ యాదవ్ పాల్గొన్నారు.

దేశంలోనే అత్యుత్తమమైన ప్రభుత్వ బొగ్గు రంగ సంస్థగా సింగరేణి

సింగరేణి ఆర్జీ-1 జీఎం డి.లలిత్ కుమార్
నవతెలంగాణ-గోదావరిఖని:



దేశంలోనే అత్యుత్తమమైన ప్రభుత్వ బొగ్గు రంగ సంస్థ సింగరేణి అని సింగరేణి ఆర్జీ-1 జీఎం డి.లలిత్ కుమార్ అన్నారు. ఇందులకు మనందరి సమష్టి కృషి ఫలితమే కారణమని అన్నారు. 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఆర్జీ-1 జీఎం ఆఫీసు, జవహర్ లాల్ నెహ్రూ క్రీడా మైదానంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఆర్జీ-1 జీఎం డి.లలిత్ కుమార్, ఆర్జీ-1 సేవా అధ్యక్షురాలు డి.అనిత లలిత్‌కుమార్ హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించి, గీతాలాపన చేసి, ఎస్అండ్‌సీపీ, ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్స్, వివిధ పాఠశాలల విద్యార్థినీ, విద్యార్థుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా 76వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ దేశ పారిశ్రామిక ప్రగతిలో ముఖ్యంగా దక్షిణ భారత దేశానికి వెలుగునివ్వడంలో సింగరేణియులందరూ భాగస్వాములేనని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ సెంట్రల్ సెక్రటరి స్వామి, ఏఐటీయూసీ డిప్యూటీ సెక్రటరీ మడ్డి ఎల్లయ్య, సీఎంవోఐ అధ్యకుడు బి.మల్లేశం, ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ ఆరెల్లి పోషం తదితరులున్నారు.

పారిశుధ్య కార్మికుల సేవలు ఎనలేనివి

మున్సిపల్ పారిశుద్ధ కార్మికులకు 25వ డివిజన్ కార్పొరేటర్ సన్మానం
నవతెలంగాణ-గోదావరిఖని:
ఐదు సంవత్సరాలు తమ వెన్నంటి ఉండి డివిజన్‌కు పారిశుధ్య కార్మికులు అందించిన సేవలు ఎనలేనివని 25వ డివిజన్ కార్పొరేటర్ నగునూరి సుమలత రాజు అన్నారు. 76వ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకుని రామగుండం కార్పొరేషన్ 25వ డివిజన్ పద్మావతి కాలనీలో కార్పొరేటర్ నగునూరి సుమలత రాజు జెండా ఆవిష్కరించారు. కాలనీ అభివద్ధి కమిటీ ఆధ్వర్యంలో కార్పొరేటర్ నగునూరి సుమలత రాజును డివిజన్ ప్రజలు శాలువాతో సన్మానించారు.

అంతిమ యాత్రలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-ముత్తారం:
ముత్తారం మండలంలోని పోతారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు చెలుకల జితేందర్, యుగేంధర్‌ల తల్లి మరణించగా, ఆదివారం ఆమె అంతిమ యాత్రలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు, మాజీ జడ్పీటీసీ చొప్పరి సదానందం, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ మృతురాలి పాడే ఎత్తి అంతిమ యాత్రలో పాల్గొన్నారు. అనంతరం చెలుకల జితేందర్, యుగేంధర్, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఓదార్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మద్దెల రాజయ్య తదితరులున్నారు.

ఘనంగా భారత రాజ్యాంగ రథయాత్ర..



నవతెలంగాణ - కరీంనగర్
గణతంత్ర దినోత్సవం సందర్భంగా ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని కోర్టు చౌరస్తా నుంచి గీత భవన్ వరకు రాజ్యాంగ రథయాత్ర ఘనంగా నిర్వహించారు. భారత రాజ్యాంగ చిత్రపటాన్ని సింహాసనంలో పెట్టి రథంలో ఊరేగించారు. అంబేద్కర్ ఆలోచన విధానాన్ని, రాజ్యాంగ స్ఫూర్తిని ధర్మ సమాజ్ పార్టీ కొనసాగిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు తాళ్ళ నరేష్, ఉపాధ్యక్షుడు గాజుల రవి, ప్రధాన కార్యదర్శి రాజేంద్రప్రసాద్, కోశాధికారి అన్నారం బాబు, జిల్లా నాయకులు శ్రీకాంత్, నాగరాజు నరసయ్య, సదానందం, సురేష్, వెంకటేష్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు

ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ

నవతెలంగాణ - మానకొండూర్
కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో అర్హులైన ప్రతి లబ్దిదా రునికి పారదర్శకంగా సంక్షేమ పథకాలు అందిస్తామని శాసన సభ్యుడు కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల పథకాలను ఆదివారం మండలంలోని ముంజంపల్లి గ్రామంలో జిల్లా కలెక్టర్‌తో కలిసి ప్రారంభించారు. ఇందులో భాగంగా లబ్దిదారులకు మంజూరు పత్రాలను కలెక్టర్ పమేలా సత్పతి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశంతో కలిసి ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. ప్రజల ఆశయాలకు అనుగుణంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ఇందిరమ్మ ఇండ్లు ,కొత్త రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమం ప్రారంభించిందని అందులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రతి మండలంలోని ఒక గ్రామంలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామని తెలిపారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి నాలుగు సంక్షేమ పథకాలు అందిస్తామని ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. కొత్తగా వచ్చిన దరఖాస్తుల్లో కూడా అర్హులైన లబ్దిదారులను ఎంపిక చేసి వారికి కూడా అందజేస్తామని తెలిపారు. పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాల అమలుకు లబ్దిదారులను పారదర్శకంగా ఎంపిక చేస్తున్నామని తెలిపారు. ప్రతిపక్షాలు చేసే దుష్ప్రచారాలు నమ్మవద్దని కోరారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి, డిఆర్డిఏ పీడీ శ్రీధర్, మార్కెట్ చైర్మన్ మర్రి ఓదెలు యాదవ్, వైస్ చైర్మన్ రామిడి తిరుమల్‌రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రవీంద్రచారి, తహసిల్దార్, రాజేశ్వరి, ఎంపీడీవో వరలక్ష్మి, ఎంపీవో కిరణ్, వ్యవసాయధికారి శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.


మంజూరు పత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే, కలెక్టర్

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

నవతెలంగాణ - చొప్పదండి
ప్రజా సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతుందని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. మండలంలోని చిట్యాలపెల్లి గ్రామంలో, పైలట్ ప్రాజెక్టులో భాగంగా, చేపట్టిన రైతు భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి లబ్దిదారులకు కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతితో కలిసి ఎమ్మెల్యే మంజూరు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని చిట్యాలపెల్లి గ్రామంలో అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి పత్రాలను అందజేసినట్టు చెప్పారు. నియోజకవర్గంలోని అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందజేస్తామన్నారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ కొత్తూరి మహేష్, ప్రత్యేక అధికారి ఆనందరావు, తహసీల్దార్ నవీన్ కుమార్, ఎంపీడీవో వేణుగోపాలరావు, ఎంపీఓ రాజగోపాల్‌రెడ్డి, వ్యవసాయ అధికారి వంశీకృష్ణ, ఆర్ఐ మోహన్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాసరెడ్డి, పట్టణాధ్యక్షుడు నిజానపురం చందు పాల్గొన్నారు.


మంజూరు పత్రాలను అందజేస్తున్న ఎమ్మెల్యే, కలెక్టర్

ఉత్తమ ఫీల్డ్ అసిస్టెంట్‌గా బోయిని తిరుపతి



నవతెలంగాణ - తిమ్మాపూర్
మండలంలోని రేణికుంట గ్రామానికి చెందిన ఫీల్డ్ అసిస్టెంట్, ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బోయిని తిరుపతి ప్రతి ఏటా గణతంత్ర దినోత్సవం సందర్భంగా అందించే ఉత్తమ ప్రతిభా పురస్కారం ప్రశంసా పత్రాన్ని జిల్లా కలెక్టర్ పమేల సత్పతి చేతుల మీదుగా ఆదివారం అందుకున్నారు. ఈ సందర్భంగా తిరుపతిని మండలంలోని పలువురు అభినందించారు.

మన్నెంపల్లిలో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

నవతెలంగాణ - తిమ్మాపూర్ : మండలంలోని మన్నెంపల్లి గ్రామంలో మాజీ ఉపసర్పంచ్ పొన్నం అనిల్ గౌడ్ ఆధ్వర్యంలో కీశే పొన్నం చంద్రయ్యగౌడ్ జ్ఞాపకార్థం నిర్వహిస్తున్న నియోజకవర్గస్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఉల్లెంగుల ఏకానందం, కేతిరెడ్డి దేవేందర్‌రెడ్డి ఆదివారం ప్రారంభించారు. అనంతరం క్రీడాకారులకు టీషర్టులు అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మేడి అంజయ్య, శ్రవణ్, శంకర్, గంగాధర్, రాజయ్య కిరణ్, సంపత్, శ్యామ్, కొమురయ్య, వేణు కుమార్, రాజు, సదయ్య, శ్రీకాంత్, కిషోర్, తిరుపతి, అనిల్, సంపత్, సంజయ్ పాల్గొన్నారు.

రామకృష్ణ కాలనీలో మెగా రక్తదాన శిబిరం



నవతెలంగాణ - తిమ్మాపూర్
మండలంలోని రామకృష్ణ కాలనీ పరిధి సుభాష్‌నగర్‌లో గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని యువకులు, నాయకులు రక్తదానం చేశారు. కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్ ఉషారాణి, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు కొమ్మర రామ్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి దావు సంతోష్‌రెడ్డి, ఉపాధ్యక్షులు ఆవుల తిరుపతి, దావు సంపత్ రెడ్డి, కొమ్మర మల్లారెడ్డి, ప్రణీత్ రెడ్డి,వేల్పుల ఓదెలు యాదవ్, మాచర్ల అంజయ్య, అల్వాల అనిల్, అలవాల సంపత్, అల్వాల కుమార్ పాల్గొన్నారు.

పాఠశాలకు టేబుల్స్ అందించిన కంకణాల




నవతెలంగాణ - గంగాధర
గంగాధర మండలం గట్టుభూత్కూర్ ప్రభుత్వ పాఠశాలకు ఆ గ్రామ మాజీ సర్పంచ్ కంకణాల విజేందర్‌రెడ్డి 20 టేబుల్స్‌ను అందించారు. విద్యార్థుల సౌలబ్యం కోసం టేబుల్స్ అందించిన కంకణాల విజేందర్‌రెడ్డి పాఠశాలను దత్తత తీసుకుని ప్రతి సంవత్సరం 15 ఆగష్టు, గణతంత్ర దినోత్సవాల సందర్భంగా సొంత ఖర్చుతో పాఠశాలకు అవసరమైన సౌకర్యాలను ఒక్కొక్కటిగా తీరుస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. 25 వేల రూపాయల ఖర్చుతో 20 డెస్క్ టేబుల్స్‌ని కొనుగోలు చేసి పాఠశాలకు అందించిన విజేందర్‌రెడ్డికి ఉపాధ్యాయులు, విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు సత్య ప్రకాష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్ కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ - గంగాధర : గంగాధర మండలం కాసారం గ్రామ మాజీ సర్పంచ్ వేముల దామోదర్ తండ్రి నర్సింగం ఇటీవల మృతిచెందగా బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు, రామడుగు సింగిల్‌విండో చైర్మన్ వీర్ల వెంకటేశ్వరరావు, గంగాధర సింగిల్ విండో చైర్మన్ దూలం బాలగౌడ్ పరామర్శించారు. నర్సింగం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పరామర్శించిన వారిలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సాగి మహిపాల్‌రావు, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మేచినేని నవీన్‌రావు, మాజీ జెడ్పిటిసి ఆకుల శ్రీలతమధుసూదన్, సింగిల్‌విండో డైరెక్టర్ బెజ్జంకి కళ్యాణ్, నాయకులు వడ్లూరి ఆదిమల్లు, గడ్డం స్వామి, విలాసాగరం గంగయ్య గంగాధర సంపత్, ఇరుకురాల రవి, మామిడిపల్లి అఖిల్ ఉన్నారు.

వివాహిత ఆత్మహత్య



నవతెలంగాణ - వీణవంక : భర్త వేధింపులతో వివాహిత ఆత్మహత్య చేసుకున్న ఘటన వీణవంక మండల కేంద్రంలో జరిగింది. పోలీసుల కథనం మేరకు.. వీణవంక మండల కేంద్రంలో మారుపాక రమ్య(25) ఆత్మహత్య చేసుకుంది. రమ్య భర్త నీల కిరణ్ కట్నం తేవాలని, రమ్యని కులం పేరుతో దుషిస్తూ నిత్యం మద్యం తాగి కొడుతూ వేధింపులకు గురిచేయడంతో ఆదివారం ఉదయం ఇంట్లో ఎవరు లేని సమయంలో చున్నీతో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంది. రమ్య మేనమామ కొమ్ము శ్యాంకుమార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తోట తిరుపతి తెలిపారు.

ఇంటి తాళం పగలగొట్టి నగలు చోరీ

నవతెలంగాణ - శంకరపట్నం
ఇల్లు తాళం పగలగొట్టి నగలు, డబ్బులు ఎత్తుకెళ్లిన ఘటన శంకరపట్నం మండల కేంద్రం కేశవపట్నంలో జరిగింది. పోలీసులు, బాధితుల కథనం మేరకు.. గ్రామానికి చెందిన గుర్రం అనిత తన ఇంటిలో కిరాణ షాప్ నడుపుకుంటూ జీవిస్తున్నారు. శనివారం సాయంత్రం బంధువుల ఇంట్లో ఫంక్షన్ ఉండగా హనుమకొండకు వెళ్లి ఆదివారం ఉదయం తిరిగి ఇంటికి వచ్చి చూసేసరికి షాప్ రేకులకు ఉన్న స్క్రూలు విప్పి గుర్తు తెలియని వ్యక్తులు చోరీచేశారు. బంగారం నగలు, వెండి వస్తువులు, కొంత కిరాణం సామాను ఎత్తుకెళ్లి పోయారని, వాటి విలువ సుమారుగా రూ.5లక్షలవరకు ఉంటుందని అనిత కేశవపట్నం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఆ ఇంటిని హుజురాబాద్ రూరల్ సిఐ పులి వెంకట్, ఎస్ఐ కొత్తపెల్లి రవి పరిశీలించారు. కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ తెలిపారు.


చోరీ జరిగిన ఇంటిని పరిశీలిస్తున్న పోలీసులు

ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు


వీణవంకలో..

నవతెలంగాణ - వీణవంక
గణతంత్ర దినోత్సవ సందర్భంగా వీణవంక మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాలలో జెండా ఆవిష్కరణ చేశారు. తహసీల్దార్ జి.శ్రీనివాస్ అధికారుల పోలీసుల సమక్షంలో జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం స్వీట్లు పండ్లు పంపిణీ చేసి విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు అందజేశారు. పోలీసులు పరేడ్ చేస్తూ జెండాకి గౌరవం వందనం చేశారు.

నవతెలంగాణ - మానకొండూర్
భారత రిపబ్లిక్ దినోత్సవం సందర్భంగా మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో గ్రామ పంచాయతీలు, పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు, పార్టీ కార్యాలయాల వద్ద అధికారులు, నాయకుల ఆధ్వర్యంలో ఆదివారం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ రాజేశ్వరి, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ వరలక్ష్మీ, మార్కెట్ కమిటీ కార్యాలయంలో చైర్మన్ మర్రి ఓదెలు యాదవ్ లు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ముందుగా మహనీయుల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు నంద గిరి రవీంద్రా చారి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రామిడి తిరుమల్ రెడ్డి, నాయబ్ తహసిల్దార్ సమ్మయ్య, ఎం పీవో కిరణ్ కుమార్, ఏ ఎం సీ డైరెక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - గన్నేరువరం
మండల వ్యాప్తంగా గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆయా జీపి లలో ప్రభుత్వ అధికారులు జెండా ఎగురవేశారు. తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ ఇప్ప నరేందర్, పోలీస్ స్టేషన్లో ఎస్సై తాండ్ర నరేష్, వివిధ కార్యాలయాలలో అధికారులు జెండా ఎగురవేసి వందనం సమర్పించారు.

నవతెలంగాణ - చిగురుమామిడి
చిగురు మామిడి మండల వ్యాప్తంగా గణతంత్ర దినోత్సవాన్ని మండల ప్రజలు ఘనంగా నిర్వహించుకున్నారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలు విద్యాసంస్థల్లో జాతీయ జెండాను ఆవిష్కరించారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దారు రమేష్, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో బాస మధుసూదన్, సింగిల్ విండో కార్యాలయంలో చైర్మన్ జంగా వెంకటరమణారెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, ఉద్యోగస్తులు తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు : ఆర్డీఓ రమేష్‌బాబు

నవతెలంగాణ - హుజురాబాద్
అర్హులందరికీ ప్రభుత్వ నిబంధనల ప్రకారం సంక్షేమ పథకాలు అందుతాయని హుజురాబాద్ ఆర్డీవో సిహెచ్.రమేష్ బాబు అన్నారు. ఆదివారం హుజురాబాద్ మండలం ధర్మరాజుపల్లి గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన నాలుగు నూతన సంక్షేమ పథకాలను ఆయన ప్రారంభించారు .ఈ సందర్భంగా పథకాల వివరాలను ప్రజలకు వివరించారు. గ్రామంలో ఇందిరమ్మ ఆత్మీయ భరోసా 18 మందికి, ఇందిరమ్మ ఇండ్లు 21 మందికి, రేషన్ కార్డులు 89 మందికి, రైతు భరోసా 355 మందికి గాను 35 లక్షల ఇరవై రెండు వేల రూపాయలు అందించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ కె.కనకయ్య, ఎంపీడీఓ తూర్పాటి సునీత, మండల వ్యవసాయ అధికారి సిహెచ్.భూమిరెడ్డి, ఎంపీఓ సాగి సతీష్ కుమార్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఆర్డీవో రమేష్‌బాబు

పారిశుధ్య కార్మికులకు నిత్యవసర సరుకులు పంపిణీ

నవతెలంగాణ - చొప్పదండి
చొప్పదండి పురపాలక సంఘం కార్యాలయంలో మున్సిపల్ కౌన్సిల్ ఫోరం అధ్యక్షుడు, రెండవ వార్డ్ కౌన్సిలర్ మాదురి శ్రీనివాస్ తన తండ్రి మాదూరి అంజయ్య జ్ఞాపకార్థం తల్లి మాదూరి సరోజన చేతుల మీదుగా మున్సిపల్ పారిశుధ్య కార్మికులను సన్మానించి, నిత్యావసర వస్తువులు, దుస్తులు, చీరలు, బియ్యం, నూనె, పప్పు సబ్బులు, సరుకులను అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం నీరజ భూమారెడ్డి, వైస్ చైర్ పర్సన్ ఇప్పనపల్లి విజయలక్ష్మిసాంబయ్య, కౌన్సిలర్లు అశోక్, మహేష్, భారతీ, మానస, హేమ, జమున, అనిత, కొత్త గంగారెడ్డి, అజ్జు, కొల్లూరి ఆనందం, కటుకం మహేష్, మల్లేశం, కాజు, మున్సిపల్ కమిషనర్ నాగరాజు పాల్గొన్నారు.



సీనియర్ జర్నలిస్ట్ రాజశేఖర్‌ను ప్రభుత్వం ఆదుకోవాలి

టిడబ్ల్యుజేఎఫ్ నియోజకవర్గం అధ్యక్షుడు యోహాన్



నవతెలంగాణ - ఇల్లందకుంట : రోడ్డు ప్రమాదానికి గురైన సీనియర్ జర్నలిస్ట్ బందెల రాజశేఖర్‌ను ప్రభుత్వపరంగా ఆదుకోవాలని టిడబ్ల్యుజేఎఫ్ హుజురాబాద్ నియోజకవర్గం అధ్యక్షుడు యోహాన్ కోరారు. పెద్దపల్లి జిల్లా కాల్వ శ్రీరాంపూర్ మండలం చిన్నరాతిపెల్లికి గ్రామానికి చెందిన బందేల రాజశేఖర్ (మనం దినపత్రిక స్టాప్ రిపోర్టర్)ను అధ్యక్ష, కార్యదర్శులు సొడమల యోహాన్, ఏబూసి సంపత్ ఆధ్వర్యంలో ఆదివారం పరామర్శించారు. ఆర్థిక సాయం అందజేశారు. ఎస్ఆర్‌కే డెయిరీ, వాస్తవం పత్రిక చైర్మన్ బండారి మారుతి కూడా తమ సంస్థ ద్వారా రూ.5వేలు సహాయాన్ని రిపోర్టర్ దోగ్గల ప్రకాష్‌తో అందించారు. ఫోన్ ద్వారా క్షతగాత్రుడిని పరామర్శించిన మారుతి మాట్లాడుతూ భవిష్యత్తులో ఏ జర్నలిస్టుకు ఏ ఆపద ఎదురైన అందుబాటులో ఉండి ఆదుకుంటానని హామీని ఇచ్చారు. కార్యక్రమంలో సభ్యులు వలిపిరెడ్డి శ్రీనివాస్, ఎండి.ఖాజఖాన్, రచ్చ రవికృష్ణ, ఎండి.రఫీఖాన్ పాల్గొన్నారు.

ఉత్తమ బిఎల్ఓకు సన్మానం



నవతెలంగాణ - ఇల్లందకుంట
మండలంలోని శ్రీరాముపల్లి గ్రామానికి చెందిన తిప్పారపు వీరన్న ప్రతిభ కనబరిచి క్రమశిక్షణతో పని చేసినందుకుగాను తహసీల్దార్ రాణి, డిప్యూటీ తహసీల్దార్ పార్థసారథి, ఆధ్వర్యంలో సన్మానం చేసి ప్రశంస పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సీతంపేట, కనగర్తి అంగన్వాడీ టీచర్స్ రబియా, వనమాల, జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

టీపీటీఎల్ఏ జమ్మికుంట అధ్యక్షుడిగా రహమాన్



నవతెలంగాణ - జమ్మికుంట : తెలంగాణ ప్రయివేటు టీచర్స్, లెక్చరర్స్ అసోసియేషన్ (టిపిటిఎల్ఏ) జమ్మికుంట అధ్యక్షుడిగా రహమాన్ విజయం సాధించినట్లు ఎన్నికల అధికారి డాక్టర్ పుల్లూరి సంపత్‌రావు తెలిపారు. ఆదివారం జమ్మికుంట లోటస్ పాండ్ స్కూల్లో ఎన్నికల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడిగా గెలుపొందిన రహమాన్ మాట్లాడుతూ.. భారీ మెజారిటీతో గెలిపించిన సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కొండ విజయ్, తదితరులు పాల్గొన్నారు.

మంద కృష్ణ చిత్రపటానికి పాలాభిషేకం

నవతెలంగాణ - గన్నేరువరం : ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగకు పద్మశ్రీ అవార్డు రావడంపై మండలం మాదిగ సంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం ఆయన చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు రేపాక బాబు, టౌన్ అధ్యక్షుడు రామంచ సంపత్, సంయుక్త కార్యదర్శి వెధిర రాజ్ కుమార్, ఎంఎస్‌పి మండల అధ్యక్షుడు బొడ్డు శ్రీనివాస్, మాతంగి అనిల్, కవ్వంపల్లి మునీందర్, కవ్వంపల్లి రాజయ్య, బామండ్ల శంకర్, నాయకులు పాల్గొన్నారు.

రాజ్యాంగ హక్కుల పరిరక్షణకు ఉద్యమిద్దాం

- సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యుడు సుంకరి సంపత్


మాట్లాడుతున్న సుంకరి సంపత్

నవతెలంగాణ - మానకొండూర్
భారత రాజ్యాంగం పరిరక్షణ కోసం కార్మికులు, కర్షకులు ఐక్యంగా ఉద్యమించాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యుడు సుంకరి సంపత్ అన్నారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం సదాశివపల్లి చౌరస్తాలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సుంకరి సంపత్ మాట్లాడారు. పోరాడి సాధించుకున్న హక్కులను భారత పార్లమెంట్ సాక్షిగా ప్రజాస్వామ్య వ్యవస్థను పొందిన రోజుకు గుర్తుగా గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని తెలియజేశారు. కేంద్రంలోని మోడీ సర్కార్ భారత రాజ్యాంగాన్ని మార్చాలని చూస్తుందని, అమిత్‌షా లాంటి వ్యక్తులు రాజ్యాంగ నిర్మాత అయిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్‌ను కించపస్తు పార్లమెంటు సాక్షిగా మాట్లాడడమే బిజెపి ప్రభుత్వానికి భారత రాజ్యాంగం పట్ల నిర్మాత పట్ల ఉన్న గౌరవం ఏంటిదో తేటతెల్లమైందని అన్నారు. అందుకే బిజెపి ప్రభుత్వం కుట్రలు, కుతంత్రాలు అర్థం చేసుకొని ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ఉన్న రాజ్యాంగాన్ని కాపాడుకోవడం కోసం స్వాతంత్ర ఉద్యమ పోరాట స్ఫూర్తితో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ యొక్క ఆశయాన్ని సమసమాజ స్థాపన సాధించేందుకు ఐక్య ఉద్యమాలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు చౌదరి సంపత్, గట్టు సతీష్, సభ్యులు ముత్యాల శ్రీనివాస్‌రెడ్డి, పాలవేని శ్రీనివాస్, హమాలీ కార్మికుల, రైస్‌మిల్ ఆపరేటర్లు పాల్గొన్నారు.

పార్టీ మారితే నష్టం ఏమీ లేదు

బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జివి.రామకృష్ణరావు



నవతెలంగాణ - కరీంనగర్
ఒక్కరు పార్టీని వీడినంత మాత్రానా.. పార్టీకి ఒరిగే నష్టం ఏమీ లేదని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జివి.రామకృష్ణరావు అన్నారు. కరీంనగర్ మేయర్ సునీల్‌రావు బీజేపీలో చేరిన సందర్భంగా ఆయన ఆదివారం మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర సాధనే ధ్యేయంగా ఆవిర్భవించిన పార్టీ బీఆర్ఎస్ అని, అధికారంలో ఉన్నా లేకున్నా లక్షలాది మంది కార్యకర్తలతో బలోపేతంగా ఉందన్నారు. సునీల్‌రావు పార్టీని వీడడం పార్టీకి ఆవగింజంత నష్టం కూడా లేదు అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం మరినప్పటి నుంచే సునీల్‌రావులో మార్పు వచ్చిందని, పార్టీలో పదవులు అనుభవించి ఇప్పుడు తన అవసరం తీరాక వాటిని వీడారని అన్నారు. పార్టీని వీడుతూ ఎమ్మెల్యే గంగుల కమలాకర్‌పై సునీల్‌రావు చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నాం అన్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు కేసీఆర్, బోయినపల్లి వినోద్ కుమార్, గంగుల కమలాకర్‌ను దేవుళ్లు అని పొగిడిన సునీల్‌రావు అప్పుడు బండి సంజయ్‌ను ఇష్టం ఉన్నట్టుగా తిట్టారు అని, ఒక రోజుకే సునీల్ రావులో ఇంత మార్పు ఎలా వచ్చింది అన్నారు. కరీంనగర్‌కు స్మార్ట్ సిటీ తెచ్చిన ఘనత బోయినపల్లి వినోద్ కుమార్, గంగుల కమలాకర్, మాజీ మేయర్ రవీందర్ సింగ్‌దే అన్నారు. ఎమ్మెల్యే గంగుల కమలాకర్‌పై చేసిన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకొని బహిరంగ క్షమాపణ చెప్పాలన్నారు.

కాకతీయ పాఠశాలలో గణతంత్ర వేడుకలు



నవతెలంగాణ - కరీంనగర్
నగరంలో 11వ డివిజన్ కట్టరాంపూర్‌లోని కాకతీయ స్మార్ట్ కిడ్స్ పాఠశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ గున్నాల క్రాంతి కుమార్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి జాతీయ పతాకావిష్కరణ చేశారు. గణతంత్ర దినోత్సవానికి సంబంధించిన గొప్పతనాన్ని వివరించారు. పాఠశాలలో రెండు రోజులుగా విద్యార్థులకు వివిధ ఆటల పోటీలు నిర్వహించగా, గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అర్చన, డైరెక్టర్ దశరథం, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలు ప్రారంభం



నవతెలంగాణ - తిమ్మాపూర్
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల పథకాలు మండల ప్రత్యేక అధికారి రవీందర్, డిఎల్‌పిఓ శ్రీనివాస్ మండలంలోని కొత్తపల్లి గ్రామంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా 91 మందికి ఇందిరమ్మ ఇండ్ల పట్టాలు, 75 కొత్తరేషన్ కార్డులు, 30 ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కార్డులు, 54 రైతు భరోసా పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ విజయ్ కుమార్, ఎంపీడీవో విజయ్ కుమార్, మండల వ్యవసాయ అధికారి సురేందర్, ఎంపీఓ సురేందర్, ఏపీవో రాజు, కార్యదర్శులు పాల్గొన్నారు.

డ్రాయింగ్ పోటీల్లో 'సరస్వతి' విద్యార్థుల ప్రతిభ



నవతెలంగాణ - రామడుగు
గణతంత్ర దినోత్సవం సందర్భంగా కరీంనగర్ పట్టణంలోని రిలయన్స్ ఇండియా చేంజ్ లెర్నింగ్ అకాడమీ ఫర్ సాఫ్ట్ స్కిల్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన డ్రాయింగ్, రూబిక్ క్యూబ్ పోటీల్లో రామడుగు మండలం వెలిచాల సరస్వతి ఇంగ్లిష్ మీడియం హైస్కూల్ విద్యార్థులు ప్రతిభ చాటినట్లు స్కూల్ కరస్పాండెంట్ ఉప్పుల శ్రీనివాస్ ఆదివారం తెలిపారు. డ్రాయింగ్ పోటీల్లో వీర వర్షిని బంగారు పతకం, ఉప్పు అన్విత, వంగపల్లి విహాస కన్సోలేషన్ బహుమతులు, రూబిక్ క్యూబ్‌లో బుర్ర కార్తీక్, దైవాల రాము, దైవాల ప్రనిష్, ఉప్పు హరికుమార్, బొల్లబత్తిని అక్షిత్ కన్సోలేషన్ బహుమతులు సాధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారిని స్కూల్ కరస్పాండెంట్ శ్రీనివాస్, కో కరస్పాండెంట్ ఉప్పుల సత్యం అభినందించారు.

విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

మాజీ ఎంపీపీ నేరెళ్ల రాజమల్లు

నవతెలంగాణ - జమ్మికుంట : విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని మాజీ ఎంపీపీ నేరెళ్ల రాజమల్లుగౌడ్ అన్నారు. ఆదివారం మండలంలోని మడిపల్లి గ్రామ జడ్పీహెచ్ పాఠశాలలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఆటల పోటీలలో గెలుపొందిన వారికి ముఖ్య అతిథిగా విచ్చేసి బహుమతులను ప్రదానం చేశారు. అలాగే గ్రామానికి చెందిన డాక్టర్ ఎలగందుల లక్ష్మీనారాయణ తన తల్లిదండ్రుల జ్ఞాపకార్థం పాఠశాలలో టెన్త్‌క్లాస్ చదివిన ప్రథమ, ద్వితీయ స్థానంలో వచ్చిన వారికి రూ.1000, 500 చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు భాగ్యలక్ష్మి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బాల్యమిత్రుడి కుటుంబానికి బాసట

నవతెలంగాణ - మానకొండూర్ : మానకొండూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1990-91 పదో తరగతి బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు స్నేహితుడి కుటుంబానికి భరోసానిచ్చారు. చిన్ననాటి మిత్రుడు ఊరడి ఎల్లయ్య ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందడంతో ఆయన భార్యకు ఆదివారం రూ.10వేలు అందజేశారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు గసిగంటి మల్లికార్జున్, గుడిపాటి రమణారెడ్డి, రామిడి చుక్కయ్య, నెల్లి రవి, వనం కృష్ణమూర్తి, గర్రెపల్లి సతీష్, వైద మల్లయ్య, దాసరి భూమేష్, కొండ్ర సుధాకర్, బొడ్డు అంజనేయులు పాల్గొన్నారు.

అవన్నీ అవాస్తవాలే.. : దిల్ రాజు

నవచిత్రం



గత మూడు, నాలుగు రోజులుగా తెలుగు చిత్ర పరిశ్రమలోని కొందరు నిర్మాతల మీద ఐటీ దాడులు జరిగిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో నిర్మాత దిల్ రాజు తన మీద జరిగిన ఐటీ దాడులు, మీడియాలో వచ్చిన ఆరోపణలు, కొందరు రాసిన రూమర్ల మీద స్పందించారు. ఆయన మాట్లాడుతూ, 'ఐటీ రైడ్స్ అనేవి కామన్‌గా జరుగుతుంటాయి. 2008లో మాపై ఐటీ రైడ్స్ జరిగాయి. మళ్లీ ఇప్పుడు జరిగాయి. ఏ వ్యాపారంలో ఉన్న ఇలాంటి రైడ్స్ అప్పుడప్పుడు జరుగుతూనే ఉంటాయి. కానీ మీడియాలో కొందరు తెలిసీ తెలియక ఇష్టమొచ్చినట్టుగా వార్తలు రాశారు. ఖరీదైన డాక్యుమెంట్లు లభ్యం అయ్యాయని, కోట్ల రూపాయల నగదు లభ్యం అయ్యిందనే ప్రచారాలు చేశారు. కానీ అవన్నీ అవాస్తవాలే. మా అందరి దగ్గర అన్ని కలిపి రూ.20 లక్షల నగదు మాత్రమే దొరికింది. వాటికి కూడా అన్నీ లెక్కలు ఉన్నాయి. డిస్ట్రిబ్యూషన్, ఎగ్జిబిషన్ ఇలా అన్నింటికి సంబంధించిన పత్రాలు అడిగారు. అన్నింటినీ చూపించాం. అలాగే బంగారంకి లెక్కలు చూపించాం. గత ఐదేళ్లలో మేము ఎలాంటి ఆస్తులను కొనుగోలు చేయలేదు. సినీ పరిశ్రమలో బ్లాక్ మనీ అనేది లేదు. దాదాపుగా ఎనభై శాతం మంది ఆడియన్స్ టిక్కెట్స్‌ను ఆన్‌లైన్‌లో బుక్ చేసుకుంటున్నారు. ఇక బ్లాక్‌మనీ ఎక్కడి నుండి వస్తుంది. మా అమ్మకు గత కొన్ని రోజులుగా జలుబు, దగ్గు ఉంది. ఇటీవల దగ్గు ఎక్కువ కావడంతో ఆసుపత్రిలో జాయిన్ చేశాం. దాంతో ఆమెకు గుండెపోటు అంటూ వార్తలు రాశారు. లంగ్స్ ఇన్‌ఫెక్షన్ వల్ల కాస్త దగ్గు ఎక్కువైంది. ఆమె వయసు 81 ఏళ్లు.., ఆమె పూర్తి ఆరోగ్యంగా ఉన్నారు. ఆసుపత్రి నుంచి ఇప్పటికే ఆమె డిశ్చార్జ్ అయి ఇంటికి వచ్చారు. మీడియాలో ఇలా తెలిసీ తెలియక ఇష్టమొచ్చినట్టుగా రాస్తున్నారు. సెలెబ్రిటీలం కాబట్టి మా మీద ఎక్కువ క్యూరియాసిటీ ఉంటుంది. కానీ నిజాలు తెలుసుకుని రాయండి' అని అన్నారు.

భిన్న కాన్సెప్ట్‌తో 'రాక్షస'


ప్రజ్వల్ దేవరాజ్

ప్రజ్వల్ దేవరాజ్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం 'రాక్షస'. ఈ చిత్రాన్ని శివరాత్రి సందర్భంగా ఫిబ్రవరి 26న ఒరిజినల్ వెర్షన్ కన్నడతో పాటు తెలుగులోనూ రిలీజ్ చేయనున్నారు. గతంలో శివరాజ్ కుమార్ నటించిన 'వేద' చిత్రాన్ని విడుదల చేసిన ఎంవీఆర్ కృష్ణ 'రాక్షస' తెలుగు రైట్స్ ను దక్కించుకున్నారు. కంచి కామాక్షి కోల్ కతా కాళీ క్రియేషన్స్ బ్యానర్ పై రెండు తెలుగు రాష్ట్రాల్లో భారీ విడుదలకు సన్నాహాలు చేస్తున్నారు.

తాజాగా ఈ మూవీ తెలుగు ట్రైలర్ ను శనివారం రిలీజ్ చేశారు. ఇందులో ప్రజ్వల్ దేవరాజ్ డిఫరెంట్ లుక్ లో కనిపిస్తూ ఆకట్టుకున్నారు. కూతురుపై ఉన్న ప్రేమతో ఇందులో హీరో చేసిన చర్యలు సినిమాపై ఆసక్తిని పెంచుతున్నాయి. నోబిన్ పాల్ అందించిన బ్యాక్ గ్రౌండ్ స్కోర్ హైలెట్ గా నిలిచింది. లోహిత్ హెచ్ దర్శకత్వం వహించిన ఈ టైమ్ లూప్ హర్రర్ చిత్రం నుంచి ఇప్పటికే విడుదలైన ఫస్ట్ లుక్ సినిమాపై బజ్ ను పెంచగా, తాజాగా విడుదలైన ట్రైలర్ సినిమాపై అంచనాలు పెంచేలా ఉంది. ఈ సందర్భంగా నిర్మాత ఎంవిఆర్ కృష్ణ మాట్లాడుతూ,'ఈ చిత్రం ప్రేక్షకులకు థ్రిల్లింగ్ ఎక్స్పీరియన్స్ ను అందిస్తుంది. మంచి కంటెంట్ ఉన్న చిత్రాలను తెలుగు ప్రేక్షకులు ఎప్పుడూ ఆదరిస్తారు. ఈ చిత్రానికి కూడా ప్రేక్షకుల నుంచి మంచి ఆదరణ దక్కుతుందని నమ్మకం ఉంది'అని చెప్పారు. ఈ చిత్రానికి సంగీతం : నోబిన్ పాల్, సినిమాటోగ్రఫీ : జైబిన్ పి జాకబ్, దర్శకుడు : లోహిత్ హెచ్ .

'నువ్వే కావాలి'..


మహబూబ్,శ్రీ సత్య

మహబూబ్ దిల్ సే, శ్రీ సత్య కలిసి ప్రైవేట్ ఆల్బమ్ కోసం చేసిన యూత్ ఫుల్ సాంగ్ 'నువ్వే కావాలి' లాంచ్ ఘనంగా జరిగింది. ఈ పాటకి సురేష్ బనిశెట్టి లిరిక్స్ అందించగా, భార్గవ్ రవడ డిఓపి, ఎడిటింగ్, డైరెక్షన్ అన్ని తానే అయ్యి చిత్రీకరించారు. ఈ పాటకి మనీష్ కుమార్ మ్యూజిక్ అందించి పాట పాడగా, వైష మాయ ఫిమేల్ వాయిస్ కి ఆయనతో జతకట్టారు. యూరోప్ లోని బార్సిలోన, మెక్సికో, పారిస్ వంటి అద్భుతమైన లొకేషన్స్ లో అందంగా చిత్రీకరించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సోహెల్, నోయల్, రాహుల్ సిప్లిగంజ్, రోల్ రైడా, గౌతమ్ కృష్ణ, ప్రియాంక, సిరి హనుమంత్, గీతు రాయల్, క్రియేటివ్ హెడ్ క్రాఫ్టీ చందు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని డైస్ ఆర్ట్ ఫిలిమ్స్ నిర్వహించింది. ఈ సందర్భంగా శ్రీ సత్య మాట్లాడుతూ,' కచ్చితంగా ఈ సాంగ్ అందరికీ నచ్చుతుంది. మెహబూబ్ తో కలిసి సాంగ్ చేయడం చాలా ఆనందంగా ఉంది. ముఖ్యంగా ఈ సాంగ్ కి నన్ను తీసుకున్నందుకు భార్గవ్ కి ధన్యవాదాలు. ప్రేక్షకులందరూ ఈ సాంగ్ ని సపోర్ట్ చేసి, పెద్ద సక్సెస్ చేయాలని కోరుకుంటున్నాను' అని అన్నారు. మహబూబ్ మాట్లాడుతూ, 'ఈ సాంగ్ చూసిన ప్రతి ఒక్కరు బాగుందని ప్రశంసిస్తున్నారు. ప్రేక్షకులు కూడా ఈ పాటని ఆదరించి, పెద్ద సక్సెస్ చేయాలని ఆశిస్తున్నాను'అని చెప్పారు

సినర్ విన్నర్

- ఫైనల్లో జ్వెరెవ్‌పై మెరుపు విజయం
- మెన్స్ సింగిల్స్ టైటిల్ సినర్ వశం

ఆస్ట్రేలియన్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్ 2025


23 ఏండ్ల ఇటలీ స్టార్ జానిక్ సినర్ అదరగొట్టాడు. మెల్‌బోర్న్‌లో ఆస్ట్రేలియన్ ఓపెన్ టైటిల్‌ను నిలుపుకున్నాడు. వరుసగా రెండో ఏడాది ఆస్ట్రేలియన్ ఓపెన్ చాంపియన్‌గా అవతరించాడు. రెండో సీడ్ జర్మనీ కుర్రాడు అలెగ్జాండర్ జ్వెరెవ్‌పై వరుస సెట్లలో సూపర్ విక్టరీ నమోదు చేసిన జానిక్ సినర్ కెరీర్ మూడో గ్రాండ్‌స్లామ్ టైటిల్ ఖాతాలో వేసుకున్నాడు.

నవతెలంగాణ-మెల్‌బోర్న్

ఆస్ట్రేలియన్ ఓపెన్ పురుషుల సింగిల్స్ టైటిల్ పోరు. రికార్డు గ్రాండ్‌స్లామ్ టైటిళ్ల వేటగాడు నొవాక్ జకోవిచ్ బరిలో లేడు, కార్లోస్ అల్కరాజ్ సైతం పోటీ నుంచి నిష్క్రమించాడు. ప్రపంచ నం.1 జానిక్ సినర్, వరల్డ్ నం.2 అలెగ్జాండర్ జ్వెరెవ్‌లు ఆఖరు సమరంలో తలపడ్డారు. జకోవిచ్ వంటి మేటి ఆటగాడు బరిలో నిలిస్తే.. ఏకపక్ష ఫలితం ఊహించవచ్చు. కానీ జానిక్ సినర్ సైతం తను అదే కోవలోని ఆటగాడినని నిరూపించుకున్నాడు!. జర్మనీ స్టార్ అలెగ్జాండర్ జ్వెరెవ్‌పై 6-3, 7-6(7-4), 6-3తో వరుస సెట్లలోనే ఘన విజయం సాధించాడు. 23 ఏండ్ల జానిక్ సినర్ 2024లో యుఎస్ ఓపెన్, ఆస్ట్రేలియన్ ఓపెన్ టైటిళ్లు సాధించాడు. 2025 సీజన్ తొలి గ్రాండ్‌స్లామ్ ఆస్ట్రేలియన్ ఓపెన్ టైటిల్‌ను నిలబెట్టుకున్నాడు. కెరీర్ గ్రాండ్‌స్లామ్ విజయాలను మూడుకు మెరుగుపర్చుకున్నాడు. ఇక మహిళల డబుల్స్‌లో టాప్ సీడ్ టేలర్, సైనికోవ జోడీ 6-2, 6-7(4-7), 6-3తో మూడో సీడ్ సు వీ, జెలెనె ఒస్టాపెంకోలపై గెలుపొంది టైటిల్ సాధించారు.

సూపర్ సినర్

పురుషుల సింగిల్స్ ఫైనల్లో జానిక్ సినర్ ఏకపక్ష విజయం సాధించాడు. అలెగ్జాండర్ జ్వెరెవ్ నుంచి ఆశించిన ప్రతిఘటన ఎదురు కాలేదు. మూడు సెట్ల మ్యాచ్‌లో అలెగ్జాండర్ జ్వెరెవ్ కనీసం ఒక్క బ్రేక్ పాయింట్ సాధించలేకపోయాడు. అలెగ్జాండర్ జ్వెరెవ్ 12 ఏస్‌లు సంధించినా.. సినర్ ఆరు ఏస్‌లే కొట్టాడు. ఇద్దరూ చెరో రెండు డబుల్ ఫాల్ట్స్ చేశారు. కానీ



ఒత్తిడితో కూడిన ఉత్కంఠభరిత ఫైనల్లో జానిక్ సినర్ రెండు బ్రేక్ పాయింట్లు సాధించాడు. అలెగ్జాండర్ జ్వెరెవ్ ప్రత్యర్థి సర్వ్‌ను బ్రేక్ చేసే అవకాశాన్ని సైతం సృష్టించుకోలేదు. పాయింట్ల పరంగా సినర్ 107-83తో జ్వెరెవ్‌పై పైచేయి సాధించాడు. గేముల పరంగా 19-12తో సినర్ ఆధిపత్యం చూపించాడు. స్వీయ సర్వ్‌లో సినర్ 16 గేములు గెల్చుకోగా.. సినర్ 12 గేములు గెల్చుకున్నాడు. సినర్ ఓ టైబ్రేకర్‌లో పైచేయి సాధించి.. మ్యాచ్‌ను మూడు సెట్లలోనే ముగించాడు.

ఫైనల్లో అలెగ్జాండర్ జ్వెరెవ్ రెండో సెట్లో మెప్పించాడు. 5-4తో సినర్‌ను వెనక్కి నెట్టాడు. ఆరో గేమ్ గెల్చుకునే అవకాశం ఉన్నప్పటికీ జ్వెరెవ్ తడబాటుకు గురయ్యాడు. 5-5తో స్కోరు సమం చేసిన సినర్.. సెట్‌ను టైబ్రేకర్‌కు తీసుకెళ్లాడు. టైబ్రేకర్‌లో సినర్ 7-4తో పైచేయి సాధించాడు. తొలి, మూడో సెట్లను సినర్ అలవోకగా నెగ్గాడు. జ్వెరెవ్ నుంచి ఎటువంటి ప్రతిఘటన ఎదురు కాలేదు. 2019లో ఆస్ట్రేలియన్ ఓపెన్ ఫైనల్లో ప్రపంచ నం.1, నం.2 ఆటగాళ్లు నొవాక్ జకోవిచ్, రఫెల్ నాదల్ తలపడగా.. ఆ తర్వాత 2025లో మళ్లీ ఆ సమీకరణం పునరావృతమైంది. 2019లో సైతం నం.2 నాదల్‌ను నం.1 జకోవిచ్ వరుస సెట్లలో ఓడించటం విశేషం. 1992-93 తర్వాత ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో అత్యంత పిన్న వయసులో వరుసగా రెండు సార్లు చాంపియన్‌గా నిలిచిన ఘనతను సైతం జానిక్ సినర్ దక్కించుకున్నాడు. ఈ ఏడాది జరిగిన ఐదు మేజర్ టోర్నమెంట్లలో జానిక్ సినర్ ఏకంగా మూడింట చాంపియన్‌గా అవతరించాడు.

టెన్నిస్ ఓపెన్ శకంలో జానిక్ సినర్, అలెగ్జాండర్ జ్వెరెవ్ భిన్నమైన రికార్డులు సాధించారు. 1968 తర్వాత ప్రొఫెషనల్ కెరీర్‌లో తొలి మూడు గ్రాండ్‌స్లామ్ ఫైనల్స్‌లో విజయాలు సాధించిన ఎనిమిదో ఆటగాడిగా ఇటాలియన్ జానిక్ సినర్ నిలిచాడు. ఇదే సమయంలో కెరీర్ తొలి మూడు గ్రాండ్‌స్లామ్స్ టైటిల్ పోరులో పరాజయాలు చవిచూసిన ఏడో ఆటగాడిగా అలెగ్జాండర్ జ్వెరెవ్ నిలిచాడు. 2020 యుఎస్ ఓపెన్, 2024 ఫ్రెంచ్ ఓపెన్ ఫైనల్స్‌లో ఐదు సెట్ల మహా సమరంలో పరాజయం పాలైన అలెగ్జాండర్ జ్వెరెవ్.. ఆదివారం మెల్‌బోర్న్‌లో అంతటి పోరాట పటిమ చూపించలేదు. సినర్‌కు కేవలం మూడు సెట్లలోనే టైటిల్‌ను కోల్పోయాడు.

హైదరాబాద్ ఘన విజయం

హిమాచల్‌పై ఇన్నింగ్స్ 43 పరుగులతో గెలుపు

నవతెలంగాణ-హైదరాబాద్ : రంజీ ట్రోఫీ గ్రూప్-బిలో హైదరాబాద్ రెండో విజయం నమోదు చేసింది. స్పిన్నర్ అనికెత్ రెడ్డి (5/72, 4/46) తొమ్మిది వికెట్ల మాయజాలంతో హిమాచల్ ప్రదేశ్ విలవిల్లాడింది. తొలి ఇన్నింగ్స్‌లో 275 పరుగులకు కుప్పకూలిన హిమాచల్ ప్రదేశ్.. ఫాలోఆన్‌లో 247 పరుగులకే ఆలౌటైంది. హైదరాబాద్ ఇన్నింగ్స్ 43 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. స్పిన్నర్ తనయ్ త్యాగరాజన్ (6/118)తో రెండో ఇన్నింగ్స్‌లో ఆరు వికెట్ల ప్రదర్శనతో మ్యాజిక్ చేశాడు. 45.4 ఓవర్లలో 247 పరుగులే చేసిన హిమాచల్ ప్రదేశ్ టీ విరామానికి ముందే చేతులెత్తేసింది. తొలి ఇన్నింగ్స్‌లో హైదరాబాద్



565 పరుగులు చేసింది. రంజీ లీగ్ దశ ఆఖరు మ్యాచ్‌లో ఈ నెల 30 నుంచి విదర్భతో హైదరాబాద్ తలపడనుంది.

నేడు దేశవ్యాప్తంగా యూపీఎస్‌పై నిరసనలు

- ఎన్ఎంఓపీఎస్ సెక్రెటరీ జనరల్ స్థితప్రజ్ఞ పిలుపు



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఏకీకృత పెన్షన్ పథకం (యూపీఎస్)ను వ్యతిరేకిస్తూ సోమవారం దేశవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలను చేపట్టాలని ఎన్ఎంఓపీఎస్ సెక్రెటరీ జనరల్ స్థితప్రజ్ఞ పిలుపునిచ్చారు. ఆదివారం కేరళ కోజికోడ్ జిల్లా కేంద్రంలో ఎన్ఎంఓపీఎస్ ఆధ్వర్యంలో స్టేట్ ఎన్‌పీఎస్ ఎంప్లాయిస్ కలెక్టివ్ సమక్షంలో క్విట్ ఎన్‌పీఎస్- నో యూపీఎస్ మహా ర్యాలీని నిర్వహించారు. అనంతరం స్టేడియం కార్నర్‌లో క్విట్ ఎన్‌పీఎస్‌బహిరంగ సభ జరిగింది. ఉద్యోగ, ఉపాధ్యాయులు భారీ సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా స్థితప్రజ్ఞ మాట్లాడుతూ ఈనెల 24న కేంద్ర ఆర్థిక శాఖ జారీ చేసిన ఏకీకృత పెన్షన్ విధానం అమలుకు సంబంధించిన నోటిఫికేషన్‌ను తీవ్రంగా వ్యతిరేకిస్తూ దేశవ్యాప్తంగా సోమవారం ఉద్యోగ, ఉపాధ్యాయ కార్యాలయాల్లో యూపీఎస్ ప్రతుల దహనం చేయాలని పిలుపునిచ్చారు. దేశ వ్యాప్తంగా నిరసనలు వివిధ రూపాల్లో తెలియజేయాలని కోరారు. కేరళలో మొదలైన నిరసనలు, వచ్చేనెల ఏడున కర్నాటక బెంగళూరు కేంద్రంగా ఫ్రీడం పార్కులో యూపీఎస్ వద్దంటూ ధర్నా చేపడుతున్నామని వివరించారు. మార్చి రెండున రాష్ట్రంలో హైదరాబాద్‌లో చలో ధర్నా చౌక్ పేరుతో నిరసన కార్యక్రమాలఉ చేపడతామని అన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయులు భారీ సంఖ్యలో హాజరై నిరసనలు తెలపాలని కోరారు. రెండు దశాబ్దాలుగా సీపీఎస్ ఉద్యోగులను గందరగోళపరిచిందనీ, ఇప్పుడు కేంద్రం యూపీఎస్‌ను తెరపైకి తెచ్చి ఉద్యోగులను తప్పుదోవ పట్టిస్తుందన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు కాంట్రిబ్యూషన్ లేకుండా ప్రభుత్వమే పెన్షన్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ కుటుంబాలకు యూపీఎస్ సామాజిక భద్రత కల్పించబోదని అన్నారు. ఈ కార్యక్రమంలో కేరళ సీపీఎస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు సయ్యద్ రఫీక్, ప్రధాన కార్యదర్శి షాజీవ్, రాష్ట్ర నాయకులు లాజర్ తెలంగాణ నుంచి సీపీఎస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి కల్వల్ శ్రీకాంత్, కోశాధికారి నరేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నిండు గర్భిణీగా స్వాతంత్ర్యం కోసం జైలుకు

- ఇందిరమ్మను విమర్శించే వయస్సు

బండికి లేదు : జగ్గారెడ్డి



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

నిండు గర్భిణీగా స్వాతంత్ర్యం కోసం జైలుకు వెళ్లిన మాజీ ప్రధాని ఇందిరాగాంధీని విమర్శించే వయస్సు కేంద్ర మంత్రి బండి సంజయ్ కు లేదని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి విమర్శించారు. ఆదివారం హైదరాబాద్ లో ఆయన మీడియాతో మాట్లాడారు. దేశంలో ఏ మారుమూల గ్రామానికి వెళ్లిన ఇందిరమ్మ ఇల్లు కనిపిస్తుందనీ, ఏ ఊర్లో ముసలి అవ్వను, తాతను అడిగినా ఇందిరమ్మ గురించి చెబుతారన్నారు. రాష్ట్రంలో బీజేపీకి బలం లేదనీ, పొరపాటున 8 ఎంపీ సీట్లు వచ్చాయని కామెంట్ చేశారు. ఇందిరమ్మ పేరు పెడితే నిధులు ఇవ్వబోమని బండి సంజయ్ బెదిరించడం తగదని హితవు పలికారు. బండి సంజయ్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

భారతీయులంతా సమానులే

చరిత్రలో తొలిసారిగా చెప్పిన రాజ్యాంగం : సుద్దాల అశోక్ తేజ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

భారతీయులందరూ సమానులే అని దేశ చరిత్రలో మొదటిసారి నిర్దేశించి చెప్పిన న్యాయం గ్రంథం మన రాజ్యాంగం అని ప్రముఖ సినీ, జాతీయ కవి సుద్దాల అశోక్ తేజ తెలిపారు. భారత రిపబ్లిక్ దినోత్సవం, దాశరథి థియేటర్ ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా ఆదివారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం సుందరయ్య విజ్ఞాన కేంద్రం మేనేజింగ్ ట్రస్టీ, దాశరథి ఫిల్మ్ సొసైటీ అధ్యక్షులు ఎస్.వినయ కుమార్ అధ్యక్షతన జరిగిన సభలో మాట్లాడారు. రాజ్యాంగ ప్రవేశికను అందరికీ అర్థమయ్యే రూపంలో తాను పాటగా రాయనున్నట్టు ప్రకటించారు. కమర్షియల్ చిత్రాల్లో చెప్పడానికి సాధ్యం కాని సామాజిక సందేశాన్ని షార్ట్ ఫిల్ముల ద్వారా చెప్పడానికి అవకాశం ఉందన్నారు. రెండేళ్లుగా దాశరథి ఫిల్మ్ సొసైటీ షార్ట్ ఫిల్ములను ప్రదర్శిస్తూ గొప్ప సామాజిక సేవ చేస్తుందని ప్రశంసించారు. ఒక పాఠశాల, రెండు కళాశాలలను స్థాపించి వేలాది మంది పేదలకు బంగారు బాటు చూపెట్టిన పాలెం సుబ్బయ్య బయోపిక్ కు తాను ఉచితంగా పాట రాసిస్తానని ప్రకటించారు.



ప్రముఖ దర్శకుడు కెమెరామెన్, నటుడు మీర్ మాట్లాడుతూ లాభం కోసం కాకుండా సొంత డబ్బును వెచ్చించి నిర్మిస్తున్న షార్ట్ ఫిల్ములను నెలలో రెండు సార్లు ప్రదర్శిస్తూ దాశరథి థియేటర్ నిర్మాతలకు అందిస్తున్న ప్రోత్సాహం సామాన్యమైంది కాదని అన్నారు. దాశరథి ఫిలిం సొసైటీ, సుందరయ్య విజ్ఞాన కేంద్రం చేపట్టే కార్యక్రమాలకు తన వంతు సహాయం అందిస్తానని చెప్పారపు. మహేంద్ర విశ్వవిద్యాలయం న్యాయ శాస్త్ర విభాగం డీ.ఎస్.మాడభూషి శ్రీధరాచార్యులు మాట్లాడుతూ రాజ్యాంగాన్ని ఒడిసిపట్టి దాని సారాంశం రాసిన రాజ్యాంగ ప్రవేశికను విస్తృతంగా ప్రజల దృష్టికి తీసుకెళ్లాల్సిన కర్తవ్యం మిగిలే ఉందన్నారు. ప్రజలందరికీ అర్థమయ్యే విధంగా ఆకట్టుకునే విధంగా ప్రవేశిక పాట రూపంలో రావాలని అభిలషించారు. దాశరథి ఫిల్మ్ సొసైటీ కార్యదర్శి బీడీఎల్ నారాయణ స్వాగతోపన్యాసం చేస్తూ, రెండేళ్ల నివేదికను సభికుల ముందుంచారు. దాశరథి రచచనలను కూర్పు చేసి దాశరథి చైతన్య శరథి పేరుతో ప్రముఖ కవి నందిని సిద్ధారెడ్డి రూపొందించిన నిత్య రూపంలోనే మూడు పాటలను ట్రైలోక్య ఆర్ట్స్ అకాడమీ వ్యవస్థాపకురాలు పరాశరం బృందం ప్రదర్శించి సభికుల, ఆహ్వానితుల ప్రశంసలు పొందారు.

జమ్ముకాశ్మీర్ సర్కారు ఉత్తర్వులు వివాదాస్పదం





- ప్రభుత్వం ఆదేశాలు.. ఏబీవీపీ ర్యాలీకి విద్యార్థులు
- తప్పుబట్టిన పీడీపీ, విద్యార్థి సంఘాలు
- దర్యాప్తునకు డిమాండ్

జమ్ముకాశ్మీర్ : ఆర్ఎస్ఎస్ అనుబంధ విద్యార్థి విభాగం ఏబీవీపీ చేపట్టిన ఒక కార్యక్రమం సందర్భంగా జమ్ముకాశ్మీర్ ప్రభుత్వం వివాదాస్పద ఆదేశాలను జారీ చేసింది. సదరు కార్యక్రమానికి టీచర్లు, విద్యార్థులను పంపించాలంటూ పూంచ్ విద్యాశాఖను ఆదేశించింది. దీంతో జమ్ముకాశ్మీర్ యంత్రాంగం తీరుపై విద్యావేత్తలు, విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఇది రాజకీయంగానూ దుమారం రేపుతున్నది. ఈ చర్యను పీపుల్స్ డెమొక్రటిక్ పార్టీ (పీడీపీ), విద్యార్థి సంఘాలు తప్పుబట్టాయి. దర్యాప్తు జరపాలని డిమాండ్ చేశాయి.గణతంత్ర దినోత్సవానికి ముందు ఈనెల 23న ఏబీవీపీ పూంచ్‌లో 'తిరంగ' ర్యాలీని చేపట్టింది. జమ్ముకాశ్మీర్ ప్రభుత్వం ఆదేశాలతో ఈ కార్యక్రమంలో పలువురు విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ ర్యాలీకి ముందు రోజే ఆదేశాలు జారీ అయ్యాయి. ఇద్దరు టీచర్లతో 40 నుంచి 50 మంది విద్యార్థులను పంపించాలంటూ ఆ ఆదేశాల్లో ఉన్నది. ఏబీవీపీ సైద్ధాంతిక కార్యక్రమానికి హాజరయ్యేలా నేషనల్ కాన్ఫరెన్స్ ప్రభుత్వం విద్యార్థులను బలవంతం చేసిందని పీడీపీ ఆరోపించింది. విద్యను ప్రచార సాధనంగా వాడుకుంటున్నదని ఆందోళన వ్యక్తం చేసింది. ఈ ఘటనపై విచారణ జరిపించాలని పూంచ్‌లోని ఒక ప్రముఖ ట్రైబల్ స్టూడెంట్స్ అసోసియేషన్ డిమాండ్ చేసింది. ఏబీవీపీ ర్యాలీలో పాల్గొనేలా ప్రభుత్వ ప్రయివేటు స్కూళ్లను పూంచ్ సీఈఓ, డీఎంలు ఎలా ఆదేశిస్తారని గుజ్జర్ బకెర్వాల్ స్టూడెంట్స్ అలయన్స్ దర్యాప్తునకు డిమాండ్ చేసింది. దీంతో జమ్ముకాశ్మీర్‌లో విద్యా శాఖ పనితీరు, దాని కార్యకలాపాలపై తీవ్ర ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా నేతృత్వంలోని ఎన్నికైన ప్రభుత్వం తీరు కూడా ఇప్పుడు విమర్శలపాలవుతున్నది. బీజేపీకి సానుకూలంగా వ్యవహరిస్తున్నదనే ఆరోపణలను ఎదుర్కొంటున్నది.

పూంచ్ ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్‌కు ప్రభుత్వం నుంచి అందిన లేఖ సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. పూంచ్ చీఫ్ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ (సీఈఓ)కు.. ఆ జిల్లా అదనపు మేజిస్ట్రేటు ఈ లేఖను రాశారు. దీంతో ఏబీవీపీ ర్యాలీలో పాల్గొనేలా పూంచ్‌లోని తొమ్మిది ప్రయివేటు, ప్రభుత్వ స్కూళ్లకు ఆదేశాలు అందాయి.

దీన్ దయాళ్ ఏమైనా దేశం కోసం ప్రాణత్యాగం చేశారా?

- పథకాలకు ఆయన పేరెందుకు పెట్టారు? : మంత్రి పొన్నం ప్రభాకర్



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కేంద్ర పథకాలకు దీన్ దయాళ్ పేరు పెట్టడం పట్ల రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ అభ్యంతరం వ్యక్తం చేశారు. ఆయనేమైనా దేశం కోసం ప్రాణ త్యాగం చేశారా? అని ప్రశ్నించారు. ఇందిరమ్మ పేరు పెడితే డబ్బులు ఎలా ఇవ్వరో చూస్తామని హెచ్చరించారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ ఇంట్లో నుంచి డబ్బులు ఇవ్వడం లేదని చురకలంటించారు. ఇందిరమ్మపై అవహేళనగా మాట్లాడితే ఊరుకునేది లేదని స్పష్టం చేశారు. ఇందిరమ్మను మాజీ ప్రధానమంత్రి వాజ్‌పేయ్ కాళీమాతతో పోల్చారని గుర్తుచేశారు. గడిచిన 10 నెలల్లో రాష్ట్రం నుంచి కేంద్రం జీఎస్టీ రూపంలో రూ.37 వేల కోట్లు వసూలు చేసిందనీ, మరి కేంద్రం తెలంగాణకు ఇచ్చిందెంత అని ప్రశ్నించారు. తెలంగాణ నుంచి ఇద్దరు కేంద్ర మంత్రులున్నా ఒక్క రూపాయి అదనంగా తెచ్చారా? అని నిలదీశారు.

కేటీఆర్.. ఏ ఊరుకు వెళదామంటూ సవాల్

కేటీఆర్ ఏ ఊరుకు వెళదామన్న తాను సిద్ధమని మంత్రి పొన్నం ప్రభాకర్ సవాల్ విసిరారు. ఒక్క లబ్దిదారునికి అన్యాయం జరిగినా అప్పుడు తమను అడగాలని సూచించారు. బీఆర్ఎస్ ఆర్థిక విధ్వంసం చేసిన తర్వాత కూడా తాము సంక్షేమ పథకాలను కొనసాగిస్తుంటే కేటీఆర్ అసహనానికి గురవుతున్నారని ఎద్దేవా చేశారు.

మువ్వన్నెల జెండాకు అవమానం

- సంగారెడ్డిలో తలకిందులుగా ఎగరవేత
- రంగారెడ్డిలో జాతీయ గీతం పాడుతుండగా జారిపడిన జెండా



నవతెలంగాణ-వట్‌పల్లి/కొందుర్గు

గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పలు జిల్లాల్లో ఎగరవేసిన జాతీయ జెండాలకు అవమానం జరిగింది. సంగారెడ్డి జిల్లా వట్‌పల్లి మండలం మర్వెల్లి గ్రామంలో ఆదివారం జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో మువ్వన్నెల జెండాకు అవమానం జరిగింది. గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద కార్యదర్శి ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరణకు ఏర్పాట్లు చేశారు. అయితే జెండా ఆవిష్కరిస్తుండగా.. తలకిందులుగా ఎగిరింది. గమనించిన స్థానికులు వెంటనే కిందికి దింపి జెండాను సరిచేసి మళ్లీ ఆవిష్కరించారు. రంగారెడ్డి జిల్లా కొందుర్గు ఎంపీడీఓ కార్యాలయం వద్ద ఎగురవేసిన జాతీయ జెండా జాతీయ గీతం పాడుతుండగా జారిపోయింది. వెంటనే అప్రమత్తమైన అధికారులు సరిచేసి మళ్లీ జెండా ఎగుర వేశారు. ఈ సందర్భంగా మండల అధికారులు లక్ష్మీ అనురాధ మాట్లాడుతూ.. రెగ్యులర్‌గా జెండా పనులు చూసే వ్యక్తి అందుబాటులో లేకపోవడంతో కొత్తవారు, అందులో అనుభవం లేని వ్యక్తి కట్టడంతో ఈ ఘటన చోటు చేసుకుందని తెలిపారు.

ఆమె... తన కడుపు మాడ్చుకొని పిల్లల కడుపునింపుతుంది. కట్టుకున్న వాడు పట్టనట్టు తిరుగుతున్నా ఓపికతో కుటుంబాన్ని నెట్టుకొస్తుంది. సమాజం ఎంతగా అవహేళన చేస్తున్నా పిల్లల కోసం అన్నీ భరిస్తుంది. సొంత గూడు కోసం కలలు కుంటుంది. తన వాళ్ళ కోసం ఎంతైనా శ్రమిస్తుంది. అదే మహిళ తన శ్రమను దోచుకుంటున్నారని గుర్తించిన రోజు తిరగబడుతుంది. సమానత్వం కోసం దిక్కులు దద్దరిల్లేలా నినదిస్తుంది. తనూ ఓ మనిషినే అంటూ సాధికారతకై ఉద్యమిస్తోంది. అలా ఐక్యతతో వారు ఉద్యమించేందుకు చేయూతగా నిలుస్తోంది అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా). ఐద్వా జెండ నీడలో వేలాది మంది మహిళలు ఏకమై తమ సమస్యలపై ఉద్యమిస్తున్నారు. హింసకు వ్యతిరేకంగా ప్రశ్నిస్తున్నారు. మనువాదం పేర అడుగడుగున్నా తమను అణిచివేయాలని చేస్తున్న పాలకులపై గళం విప్పుతున్నారు. అన్నింటికంటే ముఖ్యంగా సీపీఐ(ఎం) అండతో తమకంటూ సొంత గూడును సాధించుకునే ప్రయత్నం చేస్తున్నారు.



ఆమె పోరాటాలకు అండ ఐద్వా జెండ



మతోన్మాదాన్ని పెంచి పోషిస్తున్న బిజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళల సమస్యలు మరింత ఎక్కువయ్యాయి. దేశ వ్యాప్తంగా లైంగిదాడులు, హింస పెరిగిపోయింది. తాము ఎందుకు అణిచివేయబడుతున్నామో తెలియకుండానే మహిళలు శ్రమ దోపిడికి గురవుతున్నారు. అలాంటి మహిళల్లో చైతన్యం కల్పించేందుకు ఐద్వా రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో యాభైవేల కరపత్రాలు వేసి ప్రచారం చేశారు. బతుకమ్మా అంటూనే మహిళలను బలితీసుకుంటున్నారని మహిళలకు రక్షణ కల్పించాలంటూ నినదిస్తున్నారు. మనుధర్మం పేరుతో మహిళను కించపరచడాన్ని ప్రశ్నిస్తున్నారు.

అవగాహన కల్పిస్తూ...

బిల్కిస్‌బానోపై సామూహిక లైంగిక దాడికి పాల్పడిన దుర్మార్గులను విడుదల చేసినపుడు తిరగబడ్డారు. మణిపూర్‌లో మతోన్మాదులు ఓ మహిళను నగ్నంగా ఊరిగించిన నాడు మండిపడ్డారు. కోల్‌కతా డాక్టర్‌పై జరిగిన అమానుషానికి ఎదురుతిరిగారు. ఇటువంటి హింస నుండి మహిళలను రక్షించుకోవడం, ప్రజల్లో, యువతలో అవగాహన కల్పించడం తమ బాధ్యతగా భావించింది ఐద్వా. అందుకే మార్చి 8 అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ప్రతి ఏడాది కాలేజీల్లో, హాస్టళ్లలో అవగాహనా సదస్సులు ఏర్పాటు చేస్తున్నారు. 33 శాతం రిజర్వేషన్ కోసం ఏండ్ల నుండి కొట్లాడుతున్నారు. మహిళా సంఘాల ఉద్యమాలకు ప్రభుత్వం దిగొచ్చింది. కానీ దాన్ని ఆచరణలో మాత్రం చూపడం లేదు. జనగణనకు, నియోజక వర్గాల పునర్విభజనకు మహిళా రిజర్వేషన్‌ను ముడి పెట్టి కాలయాపన చేస్తోంది. దీన్ని వెంటనే అమలు చేయాలని పార్లమెంటు సమావేశాల సందర్భంగా పాద యాత్రలు చేశారు. సామాన్య, మధ్య తరగతి ప్రజల్లోకి వెళ్లి విస్తృతంగా ప్రచారం చేశారు. ■



నిజమైన సాధికారతకై...



ఐద్వా ఆధ్వర్యంలో మహిళలను పోగేసి ఎన్నో పోరాటాలు చేస్తున్నాం. నిజమైన సాధికారతకై ఉద్యమిస్తున్నాం. మహిళా సమస్యలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు నిత్యం కృషి చేస్తున్నాం. కాయా కష్టం చేసి సంపాదించుకున్న డబ్బు కొద్దిగైనా పొదుపు చేసుకోవాలనే ఉద్దేశంతో రాష్ట్రంలో లక్షల మంది మహిళలు పొదుపు గ్రూపులు ఏర్పాటు చేసుకున్నారు. ఇలా రాష్ట్ర వ్యాప్తంగా 55 వేల గ్రూపులు ఏర్పాటు చేసుకున్నారు. కానీ వీరికి లోన్లు ఇవ్వకుండా బ్యాంకులు ఇబ్బంది పెడుతున్నాయి. ఈ సమస్యపై ఐద్వా ఎన్నో పోరాటాలు చేసింది. మేనేజర్‌లతో మాట్లాడి లోన్లు ఇప్పించి మహిళలు ఆర్థికంగా బలపడేలా కృషి చేస్తున్నాం. అలాగే రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఫ్రీ బస్సు ఇచ్చింది చాలా సంతోషం. కానీ నేటికీ బస్సులు వెళ్లని గ్రామాలు ఎన్నో ఉన్నాయి. ప్రజలకు సరిపడా బస్సులు లేక ఇబ్బందులు పడుతున్నారు. అందుకే బస్సుల సంఖ్య పెంచాలని డిపో మేనేజర్లకు వినతిపాత్రాలు ఇచ్చాము. జనగాం జిల్లాలో ఓ గ్రామంలో ఐద్వాగా పోరాటం చేసి బస్సు సాధించుకున్నాం. అలాగే ఇండ్ల కోసం మహిళలు ఎన్నో కష్టాలు అనుభవిస్తున్నారు. పోరాటాలు చేస్తున్నారు. త్యాగాలు చేసి జైలుకు కూడా పోతున్నారు. న్యాయం కోసం మహిళలు చేసే ప్రతి పోరాటంలో సీపీఐ(ఎం) అండగా వుంటుంది.

- మల్లు లక్ష్మి, ఐద్వా రాష్ట్ర కార్యదర్శి

బస్సు సాధించుకున్నాం



మా తమ్మడిపల్లి(జీ) గ్రామంలో ఎప్పుడూ బస్సు సమస్య ఉండేది. స్కూల్ ఓపెన్ చేసినప్పుడు మాత్రమే బస్సు ఉండేది. వేసవి సెలవులు ఇచ్చినప్పుడు తిరిగి వచ్చేది కాదు. ప్రతి ఏడాది డిపోకి వెళ్ళి మాట్లాడితే అప్పుడు పంపించేవారు. వేసవిలో విద్యార్థులు ఫీజులు కట్టేందుకు టౌన్‌కు వెళ్లాల్సిందే. ఆ సమయంలో బాగా ఇబ్బంది ఉండేది. ఆటోల వాళ్లు డిమాండ్ చేసేవారు. అందుకే ఎలాగైనా మా ఊరికి బస్సు సాధించుకోవాలని అనుకున్నాము. అప్పట్లో నేను ఐద్వా మండల కార్యదర్శిగా ఉన్నాను. మొదటి సారి ఈ సమస్యపై పేపర్లో ప్రకటన ఇచ్చాం. యూట్యూబ్‌లో కూడా మాట్లాడాం. తర్వాత ఊరి మహిళలతో పాటు విద్యార్థినులు కూడా మా ఉద్యమంలో పాల్గొన్నారు. ఎందుకంటే బస్సు సౌకర్యం లేకపోవడం వల్ల ఆడపిల్లలను తల్లిదండ్రులు కాలేజీలకు పంపలేకపోతున్నారు. చివరకు డిపో మేనేజర్ స్పందించారు. విశ్వనాథపురం, సీగారం, తానేదార్‌పల్లి, సూరారం, షాపల్లి గ్రామల నుండి మా ఊరికి బస్సు వస్తుంది. మా ఒక్క ఊరికి బస్సు వస్తే ఇన్ని గ్రామాలను కవర్ చేయవచ్చు. ప్రస్తుతం తమ్మడిపల్లి వరకు రోజూ బస్సు వస్తుంది. అయితే ఒక్క బస్సు మాత్రమే పెట్టారు. ఇంకో బస్సు కావాలని అడుగుతున్నాం.

- ఎండి. షబానా, జనగాం జిల్లా కార్యదర్శి (ఐద్వా)

సీపీఐ(ఎం) అండతోనే...



2022 మార్చి 28 నుండి భూపోరాటం మొదలుపెట్టాం. నాపైన నాలుగు కేసులు పెట్టారు. లోకల్ రాజకీయ నాయకుల నుండి ఒత్తిడి, రౌడీ షీటర్ల నుండి బెదిరింపులు మొదలయ్యాయి. అయినా భయపడలేదు. సీపీఐ(ఎం) పార్టీ మాకు అండగా ఉంది. వారిచ్చిన ధైర్యంతో పోరాటం కొనసాగించాం. రాజీవ్‌గృహకల్ప నిర్మాణం పూర్తి కాలేదు. అయినా 300 కుటుంబాలు అందులో ఉంటున్నాయి. స్థలాల్లో గుడిసెలు వేసుకొని మరో 300 కుటుంబాలు ఉంటున్నాయి. నాలుగేండ్ల నుండి ఇన్ని కుటుంబాలు ఉంటున్నా ప్రభుత్వం స్పందించలేదు. పైగా మాపై లాఠీ ఛార్జీ చేస్తున్నారు. ప్రతి ఏడాది వరదలు వస్తున్నాయి. ఇంట్లో సరుకులు మొత్తం కొట్టుకుపోయి తిండి లేక ఇబ్బంది పడుతున్నా ప్రభుత్వం స్పందించలేదు. దాంతో భూపోరాట కమిటీ ఆధ్వర్యంలో వంటలు వండి అందరికీ పెట్టుకున్నాం. సీపీఐ(ఎం) పార్టీనే మాకు అన్ని విధాలుగా అండగా నిలబడింది. చివరకు పోరాడి ఇల్లు సాధించుకున్నాం. పట్టాలు, కరెంటు మీటర్ల కోసం ఇప్పుడు కొట్లాడుతున్నాం. అవి కూడా సాధించుకొని తీరతాం.

- అప్పాజీ వాణి, కిలోవరంగల్, మల్లుస్వరాజ్యం నగర్

మేము ఇక్కడే ఉంటాం



ఎన్నో ఏండ్ల నుండి కిరాయికి ఉంటున్నాం. మాకు వచ్చే కొద్ది జీతం కిరాయికి, కరెంటు బిల్లులు కట్టడానికే సరిపోతుంది. ఇక పిల్లల్ని ఎలా చదివించాలి. అందుకే రెండేండ్ల నుండి ఇండ్ల స్థలం కోసం పోరాటం చేస్తున్నాం. 2023లో సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో భూపోరాటం జరుగుతుందని తెలుసుకుని మేమూ ఇందులోకి వచ్చాము. పార్టీ నాయకులు మాకు అన్ని విధాలుగా అండగా నిలబడుతున్నారు. ఐదారు నెలల నుండి ఇక్కడే ఉంటున్నాం. మొన్నటి వరకు చీకట్లో పాములు, తేళ్ల మధ్య బతికాం. ప్రభుత్వం ఎలాంటి సౌకర్యాలు కల్పించడం లేదు. అందుకే మా సొంత ఖర్చులతో బోర్లు, కరెంటు ఏర్పాటు చేసుకున్నాం. ఇప్పుడు రోడ్లు కూడా వేసుకుంటున్నాం. వర్షాకాలం ఇబ్బంది అని అందరం ఒక దగ్గర ఉండేలా ఒక హాలు కూడా ఏర్పాటు చేసుకున్నాం. ఇప్పటి వరకు ప్రభుత్వం స్పందించలేదు. మా ఐక్యమత్యాన్ని చూసి స్థానిక ప్రజాప్రతినిథులు మాత్రం మీకు ఇళ్లు ఇస్తాం అంటున్నారు. ఇచ్చే వరకు మేము సీపీఐ(ఎం) అండతో ఇక్కడే ఉంటాం.

- భాగ్యలక్ష్మి, గోదావరిఖని, మల్లుస్వరాజ్యం నగర్

హుస్సేన్ సాగర్‌లో అగ్ని ప్రమాదం

నవతెలంగాణ-సిటీబ్యూరో

హైదరాబాద్ హుస్సేన్ సాగర్‌లో రెండు బోట్లలో అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. బాణసంచా పేలి రెండు పడవల్లో మంటలు చెలరేగి దగ్ధమయ్యాయి. వివరాల్లోకి వెళితే.. ఆదివారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ నెక్లెస్ రోడ్‌లోని పీపుల్స్ ప్లాజా గ్రౌండ్స్‌లో భారతమాత ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహా హారతి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా భారీగా బాణాసంచా కాల్చడంతో అదుపుతప్పి సాగర్‌లో ఉన్న రెండు బోట్లపై పడి మంటలు చెలరేగాయి. ఒక్కసారిగా వ్యాపించిన మంటల్లో రెండు బోట్లు కాలి బూడిదయ్యాయి. ప్రమాద సమయంలో బోట్లలో సుమారు 20 మంది ఉండగా, ఇద్దరికి గాయాలయినట్టు సమాచారం. కాగా, ఈ కార్యక్రమంలో రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, సంగీత దర్శకులు ఎం.ఎం. కీరవాణి పాల్గొన్నట్టు తెలుస్తోంది. ఈ ప్రమాదంలో ఎవరైనా గాయపడ్డారా తదితర వివరాలు తెలియాల్సి ఉంది.



కనీస మద్దతు ధరపై చట్టం చేయాలి

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

తమ పంటలకు కనీస మద్దతు ధర (ఎంఎస్‌పీ)పై కేంద్ర ప్రభుత్వం చట్టబద్ధమైన హామీ ఇవ్వాలని రైతులు డిమాండ్ చేశారు.అదే విధంగా మార్కెట్ విధాన ముసాయిదాను వెనక్కి తీసుకోవాలని కోరారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా కేంద్రానికి వ్యతిరేకంగా దేశ వ్యాప్తంగా ట్రాక్టర్లతో రైతులు నిరసన తెలపాలని సంయుక్త కిసాన్ మోర్చా జనవరి 8న పిలుపునిచ్చింది. ఈ నేపథ్యంలో ఆదివారం గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని పంజాబ్, హర్యానా, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, ఉత్తరాఖండ్, బీహార్, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల్లో రైతులు ట్రాక్టర్లతో ర్యాలీ నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్, మధ్యప్రదేశ్, తెలంగాణ, కేరళ, త్రిపుర, పశ్చిమ బెంగాల్, హిమాచల్‌ప్రదేశ్, జార్ఖండ్, ఛత్తీస్‌గఢ్ తదితర రాష్ట్రాల్లో ట్రాక్టర్/వాహనం/మోటార్ సైకిల్ మార్చ్‌లు నిర్వహించారు. ఈ మార్చ్‌ల్లో రైతులతో పాటు కార్మికులు, యువత, విద్యార్థులు, మహిళలు, వ్యవసాయ కార్మికులు పాల్గొని సంఘీభావం తెలిపారు. ఎన్‌పీఎఫ్ఎఎం రద్దు చేయకపోతే అఖిల భారత గ్రామీణ హర్తాళ్ నిర్వహిస్తామని ఎస్కేఎం హెచ్చరించింది. మార్చి 5 నుంచి రాష్ట్ర కేంద్రం, జిల్లా, సబ్ డివిజన్ స్థాయిలో ఆందోళనలు కొనసాగుతాయని ఎఐకేఎస్ నేత కృష్ణప్రసాద్ తెలిపారు. ఫిబ్రవరిలో ఎంపీల నివాసాలు, కార్యాలయాల వద్ద ఆందోళనలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. కాగా, 2024 ఫిబ్రవరి 13 నుంచి పంజాబ్, హర్యానా సరిహద్దులోని ఖనౌరిలో రైతులు నిరసన కొనసాగిస్తున్నారు. పంటలకు కనీస మద్దతు ధరతోపాటు రుణమాఫీ, రైతులు, కార్మికులకు పెన్షన్లు, 2021లో లఖింపూర్ ఖేరీ హింసా బాధితులకు న్యాయం చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. కేంద్రం తమ డిమాండ్లను నెరవేర్చకపోతే 2020 నుంచి 2021 వరకు ఢిల్లీ సరిహద్దుల్లో చేపట్టిన నిరసనల కంటే పెద్ద ఎత్తున దేశవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని సంయుక్త కిసాన్ మోర్చా తాజాగా హెచ్చరించింది.

విద్యుత్ బస్సులతో ఆర్టీసీకి ముప్పు

(మొదటిపేజీ తరువాయి)

తయారు చేస్తున్నందుకు కేంద్ర ప్రభుత్వం ఫేమ్-1లో ఒక్క బస్సుకు రూ.కోటి రాయితీ ఇచ్చింది. ఫేమ్-2లో రూ.30 లక్షలకు పైగా రాయితీలు ఇచ్చింది. ఆ రాయితీలు ఏదో మాకే ఇస్తే, మరింత తక్కువ ఖర్చుతో మేమే ఎలక్ట్రిక్ బస్సుల్ని తయారుచేసుకొని, ప్రజలకు సేవలు అందిస్తామని దేశంలోని ఆర్టీసీలు మొత్తుకుంటున్నాయి. కానీ కేంద్ర ప్రభుత్వం రాయితీల వెసులుబాటును కేవలం ప్రయివేటు, కార్పొరేట్ సంస్థలకు మాత్రమే ఇచ్చి, తయారైన బస్సుల్ని ఆర్టీసీలో అద్దెకు పెట్టుకోవాలంటూ దేశవ్యాప్తంగా ఆదేశాలు జారీ చేసింది. ఇప్పటికే దేశంలోని ఆర్టీసీల్లో కాలం చెల్లిన డొక్కు బస్సులు నడుస్తున్నాయి. రాష్ట్రంలోనూ దీనికి మినహాయింపు ఏమీ లేదు. ఆ బస్సుల స్థానంలో కొత్త బస్సుల్ని కొనాల్సిన ఆర్టీసీ యాజమాన్యం, అందుకు భిన్నంగా కేంద్రం పంపుతున్న విద్యుత్ బస్సుల్ని అద్దె ప్రాతిపదికన నడిపేందుకు సిద్ధమవుతున్నది. విద్యుత్ అద్దె బస్సులను నడిపేది ప్రయివేటు డ్రైవర్లు, నిర్వహణ కూడా ప్రయివేటు వారిదే. కానీ ఆర్టీసీలకు సంబంధించిన డిపోలు, గ్యారేజీలను మాత్రం వాడేసుకుంటారు. వారి కోసం రాష్ట్ర ప్రభుత్వం కొత్త డిపోలు, గ్యారేజీలను నిర్మించేందుకు పాలనా అనుమతులు కూడా ఇచ్చేసింది. ఈ నిర్ణయం ఆర్టీసీ ప్రయివేటీకరణ కోసం కాదని యాజమాన్యం ఊరు పేరు లేకుండా ఇచ్చిన ఓ సుదీర్ఘ వివరణలో విద్యుత్ బస్సులు అద్దె ప్రాతిపదికన సంస్థలోకి వస్తున్నాయా? లేక ఆర్టీసీ నిర్వహణలోనే ఉంటాయా? అద్దె బస్సుల పార్కింగ్ ఎక్కడ చేస్తారు? చార్జింగ్ కేంద్రాలను ఎవరు నిర్వహిస్తారు? ఆర్టీసీ గ్యారేజీలను ప్రయివేటు వ్యక్తులు వాడుకుంటారా... లేదా? ఆ బస్సులను నడిపేది ఆర్టీసీ డ్రైవర్లా...ప్రయివేటు డ్రైవర్లా? అనే ప్రశ్నలకు వివరణ కానీ స్పష్టత కానీ ఇవ్వలేదు. ప్రయాణీకులకు మెరుగైన రవాణా సౌకర్యాలు అంటూ ట్యాగ్‌లైన్ తగిలించి, ఆర్టీసీలోకి ప్రయివేటు విద్యుత్ బస్సుల్ని ఆహ్వానిస్తున్నామని చెప్పకనే చెప్పారు. ఆర్టీసీ కార్మిక సంఘాలు విద్యుత్ బస్సుల్ని వ్యతిరేకించట్లేదు. వాటిని ఆర్టీసీల్లోకి చొప్పించే ప్రభుత్వాల విధానాలను వ్యతిరేకిస్తున్నాయి. ఆర్టీసీ పరిరక్షణ కోసం ప్రత్యక్షపోరుకు సిద్ధమవుతున్నాయి.



పొంచిఉన్న 'పునరుత్పాదక' ముప్పు

(మొదటిపేజీ తరువాయి)

తెలుగు రాష్ట్రాల్లోనూ ఇప్పుడు క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పేరు బాగా వినిపిస్తోంది. తెలంగాణ ప్రభుత్వం దీని అమలు కోసం విధానాన్నే రూపొందించి, అమలు దిశగా అడుగులు వేస్తున్నది. ఇది కూడా పక్కన ప్రస్తావించిన ఆర్టీసీ కత లాంటిదే! ప్రభుత్వరంగ సంస్థ ఉంటుంది. కానీ అన్నీ ప్రయివేటుపరం అయిపోతాయి...మన బీఎస్ఎన్ఎల్ లాగా...! రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ (పునరుత్పాదక ఇంధనం) పాలసీ-2025 ప్రకారం 2034-35 నాటికి వ్యవస్థాపిత సామర్థ్యం 66,694 మెగావాట్లు. దీనిలో కేవలం 16,966 మెగావాట్లు మాత్రమే థర్మల్ కేంద్రాల ఉత్పత్తి (దీన్ని కూడా బ్యాకింగ్ డౌన్ చేయవచ్చు). మిగిలిన 49,728 మెగావాట్ల విద్యుత్ మొత్తం క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీనే (పునరుత్పాదక ఇంధనం). టీజీ జెన్‌కోలో ప్రస్తుత థర్మల్ విద్యుదుత్పత్తి వ్యవస్థాపిత సామర్థ్యం 4,042.5 మెగావాట్లు. అలాగే టీజీ జెన్‌కో ఆధీనంలో ఉన్న జలవిద్యుదుత్పత్తి వ్యవస్థాపిత సామర్థ్యం 2,441.8 మెగావాట్లు ఉంది. ఒక్క మెగావాట్ సోలార్ విద్యుదుత్పత్తి ఉంది. మొత్తంగా టీజీజెన్‌కో వ్యవస్థాపిత సామర్థ్యం 6,785.3 మెగావాట్లు మాత్రమే. 2034-35 నాటికి మరో పదివేల మెగావాట్ల థర్మల్ విద్యుదుత్పత్తి సామర్థ్యం పెంచుతామని పాలసీలో పేర్కొన్నారు. అయితే ఈ పెంపుదల ప్రభుత్వరంగంలోనా...లేక ప్రయివేటులోనా....అనే స్పష్టత ఇవ్వలేదు. ఈ పాలసీ ప్రకారం 2034-35 నాటికి ప్రయివేటురంగంలో దాదాపు 50వేల మెగావాట్ల విద్యుదుత్పత్తి ప్రయివేటు, కార్పొరేట్ సంస్థల చేతికి వెళ్తుంది. ప్రభుత్వ విద్యుత్ సంస్థలు నామమాత్రంగా మిగులుతాయి. ఇప్పుడున్న సిస్టంను ముట్టుకోకుండానే, పూర్తి విద్యుత్‌రంగాన్ని ప్రయివేటుపరం చేయడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల చేస్తున్న ఎత్తుగడగా ఇది కనిపిస్తున్నది. పునరుత్పాదక ఇంధనంలో ఎక్కడా ప్రభుత్వరంగం షేర్ లేదు. జెన్‌కో ఆధ్వర్యంలో ఉన్న జలవిద్యుదుత్పత్తి వ్యవస్థాపిత సామర్థ్యం 2034-35 నాటికి కూడా అదే 2,441.8 మెగావాట్లుగానే ఉంటుంది. అత్యధికంగా ప్రయివేటు, కార్పొరేట్‌రంగంలో సోలార్ విద్యుదుత్పత్తిని ప్రోత్సహిస్తారు. 2034-35 నాటికి సోలార్ వాటా 26,374 మెగావాట్లుగా ఉంటుందని అంచనా వేశారు. అంతమొత్తంలో సోలార్ విద్యుదుత్పత్తి చేపట్టాలంటే కనీసం లక్ష ఎకరాలకు పైగా భూమి అవసరం అవుతుంది. క్లీన్ అండ్ గ్రీన్ పాలసీలో ప్రభుత్వం చెప్పిన లెక్క ప్రకారం ఒక మెగావాట్ సోలార్ విద్యుదుత్పత్తికి 4 ఎకరాల భూమి అవసరం. దీనికోసం ప్రభుత్వ భూముల్ని మార్కెట్ ధరలో 10శాతం చెల్లిస్తే 45 ఏండ్లపాటు ఆయా కంపెనీలు, సంస్థలకు లీజుకు ఇస్తామని పేర్కొన్నారు. ప్రయివేటు భూముల్లో సోలార్ ప్లాంట్లు నెలకొల్పితే, ఆయా సంస్థలకు భారీ ఎత్తున రాయితీలు, అనుమతులు సులభంగా ఇస్తామనీ, ఆయా భూములకు ల్యాండ్ సీలింగ్ యాక్ట్ నుంచి మినహాయిచి, ఆటోమేటిక్‌గా నాన్ అగ్రికల్చర్ ల్యాండ్స్‌గా కన్వర్షన్ చేస్తామని పాలసీలో పేర్కొన్నారు. 45 ఏండ్ల వరకు విద్యుత్ కొనుగోలు ఒప్పందాలను డిస్కంలు చేసుకుంటాయని తెలిపారు. ఇలాంటి మినహాయింపులతో రాష్ట్రంలో భారీ ఎత్తున పునరుత్పాదక ఇంధనం వస్తుందని భావిస్తున్నారు. అయితే ఈ పునరుత్పాదనలో ఎక్కడా ప్రభుత్వరంగం వాటా ఎంత అనే అంశాన్ని మాత్రం పాలసీలో ప్రకటించలేదు. అంటే ఈ పాలసీ పూర్తిగా ప్రయివేటుకోసం ఉద్దేశించిందేనని ప్రభుత్వం చెప్పకనే చెప్పేసింది. ఇప్పుడు చెప్పండి. రాష్ట్ర విద్యుత్ అవసరాల్లో మెజారిటీ వాటా ప్రయివేటు, కార్పొరేట్ సంస్థల చేతిలోకి వెళ్లిపోతే, ప్రభుత్వ విద్యుత్ సంస్థల పరిస్థితి ఏమిటనేది ప్రశ్నార్థకంగా మారుతుంది. విద్యుత్ ఉద్యోగులు కూడా ఆర్టీసీ కార్మికుల తరహాలోనే రోడ్లపైకి వచ్చి, ప్రజల్ని చైతన్యవంతుల్ని చేస్తూ, ఆందోళన బాట పట్టాల్సిన అవసరం ఏర్పడుతున్నది.

ఓపెన్ వర్సిటీ విద్యార్థులకూ ఫీజు రీయింబర్స్‌మెంట్

(మొదటిపేజీ తరువాయి)



చెప్పారు. రాష్ట్రంలోని మేధావులు కేంద్ర నిర్ణయాన్ని వ్యతిరేకించాలని సూచించారు. పద్మ అవార్డుల్లో రాష్ట్రానికి అన్యాయం జరిగిందనీ, గద్దర్, జయధీర్, గోరేటి వెంకన్న, అందెశ్రీ వంటి ప్రముఖుల పేర్లను తెలంగాణ ప్రభుత్వం పంపినా కేంద్రం పట్టించుకోలేదన్నారు. మంద కృష్ణ మాదిగకు పద్మశ్రీ అవార్డు ఇవ్వడాన్ని స్వాగతిస్తున్నామని తెలిపారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన అంబేద్కర్ విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య ఘంటా చక్రపాణి మాట్లాడుతూ ఈ ప్రాంగణంలో 30 ఏండ్ల క్రితం అప్పటి సీఎం కోట్ల విజయభాస్కరరెడ్డి అడుగుపెట్టారనీ, ఇప్పుడు అదే హోదాలో రేవంత్‌రెడ్డి వచ్చారని చెప్పారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ కార్యకలాపాలను వివరించారు. హైదరాబాద్ ఇంచార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ తమ ప్రభుత్వం పేదల పక్షాన పనిచేస్తుందనీ, విద్యారంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ శాంతికుమారి, ఉన్నత విద్యాశాఖ కార్యదర్శి డాక్టర్ యోగితారాణా, తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మెన్ ప్రొఫెసర్ వీ బాలకృష్ణారెడ్డి, రిజిస్ట్రార్ డాక్టర్ ఎల్వీకే రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'ఘణ'తంత్రం

(మొదటిపేజీ తరువాయి)

గణతంత్ర దినోత్సవ పరేడ్‌లో దేశం తన శక్తిని, సాంస్కృతిక వారసత్వాన్ని ప్రదర్శించింది.

ప్రధాన ఆకర్షణ

ఈ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఇండోనేషియాకు చెందిన 352 మంది సభ్యుల కవాతు, బ్యాండ్ బృందం కూడా పరేడ్‌లో పాల్గొంది. శకటాల ఇతివృత్తం 'స్వర్ణ భారతదేశం: వారసత్వం, అభివృద్ధి. ఈ పరేడ్‌లో మొత్తం 31 శకటాలు, 18 మార్చింగ్ కంటింజెంట్లు, 15 బ్యాండ్లు పాల్గొన్నాయి. అదనంగా దాదాపు 5 వేల మంది కళాకారులు 45 నృత్యరీతులతో సాంస్కృతిక ప్రదర్శనలు ఇచ్చారు. ఇండోనేషియాకు చెందిన 152 మంది సాయుధ దళాల సభ్యులు ఈ ప్రత్యేక కవాతులో పాల్గొన్నారు.



కూటి కోసం వలసొచ్చి

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

పొట్టకూటి కోసం వలసొచ్చి పల్లె పల్లె తిరుగుతూ జీవనం సాగిస్తున్న కూలీలు ఆటోలో వెళ్తుండగా ఇనుప స్తంభాల లోడుతో వచ్చిన లారీ వెనుక నుంచి బలంగా ఢీకొట్టింది. దీంతో ఆటోలో ప్రయాణిస్తున్న ఒకే కుటుంబానికి చెందిన నలుగురు కూలీలు మృతి చెందారు. మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటన వరంగల్ జిల్లా మామునూరు ప్రధాన రహదారిపై ఆదివారం చోటుచేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మధ్యప్రదేశ్‌లోని భోపాల్ జిల్లా లలితా నగర్‌లోని పోలార్‌రోడ్డులో ఉండే సంతోష్ చౌహాన్ కుటుంబం పొట్టకూటి కోసం వరంగల్ గవిచర్ల క్రాస్ రోడ్డు వద్ద వచ్చి ఉంటోంది. అక్కడే ఉంటూ పల్లెలు తిరుగుతూ కొద్ది రోజులుంటూ కత్తులు, గొడ్డళ్లు తయారు చేస్తూ జీవనం సాగిస్తోంది. కాగా, ఆదివారం ఉదయం మామునూరు నుంచి ఆటోలో గవిచర్ల క్రాస్ రోడ్డుకు బయలుదేరింది. ఈ క్రమంలో ఖిలా వరంగల్ మండలం మామునూరు వైపుగా ఇసుక స్తంభాల లోడుతో వస్తున్న లారీ అదుపుతప్పి రెండు ఆటోలను వెనుక నుంచి ఢీకొట్టింది. అనంతరం బోల్తా పడింది. ఈ క్రమంలో లారీలోని ఇనుప విద్యుత్ స్తంభాలు వీరు ప్రయాణిస్తున్న ఆటోపై పడడంతో ఆటోలో ప్రయాణిస్తున్న సంతోష్ (50), అతని కూతురు పూజ (17), చిన్న కుమారుడు కన్నా (7) అక్కడికక్కడే మృతిచెందారు. సంతోష్ భార్య సమత్ (45), పెద్ద కుమారుడు ముఖేష్ తీవ్రంగా గాయపడటంతో వారిని ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు. అక్కడ పరిస్థితి విషమించి సమత్ మృతి చెందింది. ముఖేష్ చికిత్స పొందుతున్నాడు. ఈ విషయం తెలుసుకున్న వరంగల్ జిల్లా ఎస్పీ అంబర్‌ఖా, జిల్లా కలెక్టర్ సత్య శారద, పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. ఒకే కుటుంబానికి చెందిన నలుగురు మృతి చెందడం పలువురిని కలిచివేసింది.

నల్లగొండ డీఎంహెచ్ఓ డాక్టర్ పుట్ల శ్రీనివాస్‌కు అభినందనలు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

సకాలంలో స్పందించి సీపీఆర్ చేసిన నల్లగొండ జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాసను పలువురు అభినందించారు. ఆదివారం ఆ జిల్లాలో గణతంత్ర వేడుకల సందర్భంగా పోలీస్ పరేడ్ గ్రౌండ్స్‌లో పబ్లిక్ హెల్త్ టెక్నికల్ అసిస్టెంట్ డిప్యూటీ ఇంజనీర్ ఆజం (61 సంవత్సరాలు) అకస్మాత్తుగా కార్డియాక్ స్ట్రోక్‌కు గురయ్యారు. అక్కడే ఉన్న డీఎంహెచ్ఓ వెంటనే స్పందించి సీపీఆర్ చేసి ఆస్పత్రికి తరలించారు. ఈ సందర్భంగా డాక్టర్ పుట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సీపీఆర్ నేర్చుకోవడం మంచిదని సూచించారు. కరోనా తర్వాత కాలంలో ఎక్కువ మంది కార్డియాక్ స్ట్రోక్‌కు గురవుతున్నారని చెప్పారు.






బీజేపీ మనుగడ హిందూత్వ.. కార్పొరేట్‌పైనే






(మొదటిపేజీ తరువాయి)

విమర్శించారు. పలు దేశాల్లో మితవాద శక్తులు అధికారంలోకి వస్తున్న క్రమంలోనే శ్రీలంకలో అనూర కుమార దిసనాయకే అధికారంలోకి వచ్చారని తెలిపారు. బ్రెజిల్, కొలంబియా, ఈక్వెడార్, మెక్సికోల్లో సైతం వామపక్ష శక్తులు అధికారంలోకి వచ్చాయని గుర్తు చేశారు. ఇదే సమయంలో అమెరికాకు సాగిలబడుతున్న మోడీ ప్రభుత్వ విదేశాంగ విధానం ఆ దేశానికి అనుకూలంగా ఉంటోందని విమర్శించారు.

అంతకుముందుతో పోలిస్తే గతేడాది జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీకి 63 సీట్లు తక్కువగా వచ్చినప్పటికీ మిత్రుల సహకారంతో మోడీ మూడోసారి ఎన్డీయే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారని కరత్ ఈ సందర్భంగా వివరించారు. అయినప్పటికీ బీజేపీ పరిపాలనలోగానీ, దాని హిందూత్వ ఎజెండాలోగానీ ఎలాంటి మార్పూ లేదన్నారు. 75వ గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకున్న ప్రస్తుత తరుణంలో అందులో పేర్కొన్న ప్రజాస్వామ్య, లౌకిక, సమాఖ్య విలువలకు మోడీ సర్కారు తిలోదకాలిస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. రాజ్యాంగ, అధికార యంత్రాంగాలను ఇందుకోసం పూర్తిగా వినియోగించుకుంటోందని విమర్శించారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో లవ్ జిహాద్, ఘర్ వాపసీ లాంటి నినాదాలను మైనారిటీలపై ప్రయోగిస్తోందని తెలిపారు. దేశ సంపదలో 20 శాతాన్ని అంబానీ, అదానీ, మిట్టల్ లాంటి ఐదు సంస్థలే కొల్లగొడుతున్నాయని వాపోయారు. గత మూడేండ్లుగా ఉధృత పోరాటాలు, ఆందోళనల ద్వారా తిప్పికొట్టిన వ్యవసాయ నల్లచట్టాలను 'అగ్రికల్చర్ మార్కెట్ చట్టాల' రూపంలో దొడ్డిదారిన తిరిగి తీసుకొచ్చేందుకు కేంద్రం ప్రయత్నిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. హిందూత్వ అజెండాగా పని చేస్తోన్న బీజేపీ సనాతన ధర్మం కోసం పాకులాడుతోందనీ, తద్వారా దేశంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలను తీవ్ర వివక్ష, అణచివేతకు గురి చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ఆ పార్టీని ఒక సాధారణ బూర్జువా పార్టీగా చూడకూడదనీ, అది ఆరెస్సెస్ వెనకుండి నడిపిస్తోన్న మతోన్మాద పార్టీ అని విశదీకరించారు. అందువల్ల బీజేపీపై ఇటు రాజకీయంగానూ, అటు సామాజికంగానూ, సైద్ధాంతికంగానూ పోరాడాలని కరత్ పిలుపునిచ్చారు. ప్రజల దైనందిన సమస్యలతోపాటు కార్మికులు, కర్షకులకు సంబంధించిన వర్గ సమస్యలపైనా దృష్టి కేంద్రీకరించి ఉద్యమాలకు రూపకల్పన చేయాలని ఆయన దిశా నిర్దేశం చేశారు.







అమరులకు ప్రకాశ్ కరత్ నివాళి



అమరవీరులకు లాల్‌సలామ్

సీతారాం ఏచూరి, బుద్ధదేవ్ భట్టాచార్య, మల్లుస్వరాజ్యం, కాసాని ఐలయ్య సహా పలువురికి నివాళి

సంతాప తీర్మానాన్ని ప్రవేశపెట్టిన సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు టీ.జ్యోతి







మహాసభల నిర్వహణ కమిటీలివే..

ప్రతినిధుల సభ నిర్వహణ కోసం పలు కమిటీలను మహాసభ ఏకగ్రీవంగా ఆమోదించింది. అధ్యక్షవర్గంగా జి.నాగయ్య, టి.జ్యోతి, పోతినేని సుదర్శన్‌రావు, జాన్‌వెస్లీ, ఎం.అబ్బాస్ వ్యవహరించ నున్నారు. తీర్మానాల కమిటీలో సభ్యులుగా ఎస్.వీరయ్య, ఎస్‌వీ.రమ, పాలడుగు భాస్కర్, టి.సాగర్, బి.రవికుమార్, జె.వెంకటేశ్, తుమ్మల వీరారెడ్డి, సాధుల శ్రీనివాస్ ఉన్నారు. అర్హతల కమిటీ సభ్యులుగా పి.ప్రభాకర్, ఎం.శ్రీనివాస్, రవి, ఎ.వెంకటేశ్, నూర్జహాన్, జి.జయరాజ్ వ్యవహరించ నున్నారు. మినిట్స్ కమిటీలో మల్లు లక్ష్మి, ఆర్.అరుణజ్యోతి, టి.స్కైలాబ్‌బాబు, బి.ప్రసాద్, ఏజే.రమేశ్, ఎం.అడివయ్య ఉన్నారు.

సంగారెడ్డి నుంచి అచ్చిన ప్రశాంత్

సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని సీతారాం ఏచూరి నగర్‌లోని మల్లుస్వరాజ్యం ప్రాంగణంలో జరుగుతున్న సీపీఐ(ఎం) రాష్ట్ర నాలుగో మహాసభ అమరవీరుల త్యాగాలను స్మరించుకున్నది. సీతారాం ఏచూరి, మల్లు స్వరాజ్యం, సుందరయ్య చిత్రపటాలకు సీపీఐ(ఎం) సమన్వయకర్త ప్రకాశ్‌కరత్, పొలిట్‌బ్యూరో సభ్యులు బీవీ.రాఘవులు, విజయ రాఘవన్ పూల మాలలేసి నివాళలర్పించారు. రెండు రోజుల క్రితం మరణించిన సీనియర్ నేత కాసాని ఐలయ్య చిత్రపటానికి రాఘవులు తోపాటు సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం సంతాప తీర్మానాన్ని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు టి.జ్యోతి ప్రకటించారు. ఆ పార్టీ రాష్ట్ర మూడో సభ నుంచి ఇప్పటి వరకు మరణించిన ఆ పార్టీ నేతలకు, రాజకీయ నాయ కులకు, ప్రముఖులకు సంతాపం తెలుపుతూ మహాసభ రెండు నిమిషాల పాటు మౌనం పాటించింది. కొద్ది నెలల క్రితం మరణించిన పార్టీ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి, పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి బుద్ధదేవ్ భట్టాచార్య, కేరళ సీపీఐ(ఎం) రాష్ట్ర మాజీ కార్యదర్శి, పొలిట్‌బ్యూరో సభ్యులు కొడయేరి బాలకృష్ణన్, మాజీ పొలిట్‌బ్యూరో సభ్యులు ఎన్.శంకరయ్యల సేవలను మహాసభ స్మరించుకున్నది.

'జోహార్ అమర వీరులకు జోహార్.. జోహార్.. సాధిస్తాం అమర వీరుల ఆశయాలను సాధిస్తాం.. సాధిస్తాం' అని ప్రతినిధులు నినాదాలు చేశారు. అదే సమయంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటయోధురాలు, కేంద్ర కమిటీ మాజీ సభ్యురాలు మల్లు స్వరాజ్యం, మాజీ ఎంపీ బాసుదేవ ఆచార్యతోపాటు ఏఎల్.తివారీ, జోసఫ్, శివాజీ పట్నాయక్, జతిన్ సోరెన్, సునీల్ చోప్రా, నారాయణ్ రోహిణి, తెలంగాణకు చెందిన కాసాని ఐలయ్య, పెన్నా అనంతరామ శర్మ, దర్యానాయక్, నాగటి నారాయణ, ఎమ్‌కే.దత్తు, రమణ, దుర్గాదేవి, లక్ష్మీదేవమ్మ, ఆయా జిల్లాలకు చెందిన సీపీఐ(ఎం) నాయకులు, కార్యకర్తలకు, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులకు మహాసభ సంతాపం తెలిపింది.

మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్, ప్రొఫెసర్ సాయిబాబా, భారతరత్న ఎమ్‌ఎస్. స్వామినాథన్, ప్రజా గాయకుడు గద్దర్, సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బాలమల్లేశ్, ప్రజాపంథా నాయకులు డీవీ.కృష్ణ, సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ నేత రాయల చంద్రశేఖర్, ఎంసీపీఐయూ నేత తాండ్రకుమార్, జైనిమల్లయ్య గుప్తా, వేములపల్లి సత్యావతి, ప్రముఖ గాయకులు, సినీ ప్రముఖులు లతామంగేష్కర్, శ్యాంబెనగల్, కృష్ణ, జమున, సత్యనారాయణ తదితరులను, ప్రకృతి విపత్తులు, ప్రజా పోరాటాల్లో మరణించిన అమరులను మహాసభ స్మరించుకుంటూ సంతాపం వెలిబుచ్చింది.

ప్రశ్న ఉన్నంత కాలం కమ్యూనిజం ఉంటుంది

సంగారెడ్డి నుంచి అచ్చిన ప్రశాంత్

భగత్‌సింగ్ ఒక్కరే.. చేగువేరా ఒక్కరే...సమాజంలో తమదైన ముద్ర వేశారనీ, ఒక్క కమ్యూనిస్టు లక్ష మందితో సమానమని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. ప్రశ్న ఉన్నంత కాలం కమ్యూనిజం ఉంటుందని నొక్కిచెప్పారు. ఆదివారం సంగారెడ్డిలోని సీతారాం ఏచూరి నగర్‌లోని మల్లుస్వరాజ్యం ప్రాంగణంలో జరుగుతున్న సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభలో భాగంగా ప్రతినిధుల సభలో ఆయన సౌహార్ద సందేశాన్ని ఇచ్చారు. దేశంలో అత్యంత క్లిష్ట పరిస్థితుల్లో కమ్యూనిస్టు ఉద్యమం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్ని ఇజాలు వచ్చినా.. ఎన్ని పార్టీలు వచ్చి పోయినా..ఎప్పటికీ సజీవంగా మిగిలి ఉండే ఏకైక సిద్ధాంతం కమ్యూనిజమే అని నొక్కి చెప్పారు. రోజుకోపార్టీ మారేవాళ్ల కమ్యూనిజాన్ని విమర్శిస్తే బాధపడాల్సిన, ధైర్యం కోల్పోవాల్సిన అవసరం లేదన్నారు. జ్యోతిబసుకు ప్రధాని అయ్యే అవకాశం వచ్చినా తృణప్రాయంగా తిరస్కరించిన విషయాన్ని గుర్తుచేశారు. ఇప్పటిదాకా ఉన్న ప్రధానులు సుందరయ్య, ఏచూరి, సురవరం సుధాకర్‌రెడ్డి కంటే గొప్పవారా? అని ప్రశ్నించారు. ఇప్పుడు మావోయిస్టులను చంపిస్తున్న అమిత్‌షా..తర్వాత పడేది కమ్యూనిస్టు పార్టీల మీదనే అని చెప్పారు. ప్రశ్నించేవాళ్లను చంపడమే అమిత్‌షా పనా? అని నిలదీశారు. దొంగలు, రౌడీలు, మర్డర్లు చేసిన వారిని హెూంమంత్రులుగా, ఆర్థిక అవకతవకలకు పాల్పడేవారిని ఆర్థిక మంత్రిగా, విద్యారంగం ద్వారా ఏ విధంగా దోచుకోవాలో తెలిసిన వారికి విద్యాశాఖ మంత్రిగా, వైద్యం ద్వారా ప్రజలను ఏవిధంగా దోపిడీ చేయాలో తెలిసిన వారిని వైద్య శాఖ మంత్రులుగా నియమిస్తున్న కాలంలో మనం ఉన్నామని ఆందోళన వెలిబుచ్చారు.




కార్మికుల విరాళాలతోనే మహాసభ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

పారిశ్రామిక కార్మికులు ఇచ్చిన విరాళాలతోనే సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభ నిర్వహించడం స్ఫూర్తిదాయకంగా ఉందని ఆహ్వాన కమిటీ చైర్మెన్ చుక్కరాములు చెప్పారు. ఆదివారం సంగారెడ్డిలోని సీతారాం ఏచూరి నగర్‌లో గల మల్లు స్వరాజ్యం ప్రాంగణంలో జరుగుతున్న ప్రతినిధుల సభలో ఆయన అధ్యక్షోపన్యాసం చేశారు. వర్గ శత్రువుల సహాయం ఏమాత్రం తీసుకోలేదన్నారు. మహాసభల జయప్రదం కోసం రెండు నెలలుగా అహర్నిశలు కష్టపడి పనిచేసిన కార్మిక వర్గం, సీపీఐ(ఎం) నాయకులు, సభ్యులు, ఇతర కార్యకర్తలందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. మూడు రోజుల ప్రతినిధుల సభ నిర్వహణకు సాండ్విక్, చార్మినార్ వీల్, టీఐడీసీ కంపెనీల కార్మికులు పూర్తిస్థాయి బాధ్యతలు తీసుకున్నారని తెలిపారు. తోషిబా, మహీంద్రా అండ్ మహీంద్రా, ఇతర కంపెనీల కార్మికులు కూడా శక్తిమేరకు సహకారం అందిస్తున్నారని వివరించారు. స్కీం వర్కర్లు, అసంఘటిత కార్మికులు ఇచ్చిన, ఇంటింటి నుంచి సేకరించిన విరాళాలను భవిష్యత్ ఉద్యమానికి వినియోగిస్తామని చెప్పారు. పారిశ్రామిక యూనియన్లు, విద్యార్థి రంగం మీద ప్రణాళికాబద్ధంగా పార్టీ చేసిన ప్రత్యేక కేంద్రీకరణ ద్వారా ఉమ్మడి మెదక్ జిల్లా ప్రాంతంలో నాయకత్వం అభివృద్ధి చెందిందని తెలిపారు. ఈ కాలంలో ట్రేడ్ యూనియన్ చేసిన కృషితో అన్ని మండలాలకు ఉద్యమం విస్తరించిందని చెప్పారు. కార్మికుల సమస్యలతో పాటు మెదక్ జిల్లా సమగ్రాభివృద్ధి కోసం పార్టీ ఆధ్వర్యంలో 43 రోజుల పాటు 1,143 కి.మీ మేర మెతుకుసీమ పోరుబాట పాదయాత్ర జరిగిందనీ, మంజీరా జలాలను మెదక్ జిల్లా సాగు, తాగునీటి అవసరాలకు కేటాయించాలని సింగూరు నుంచి అసెంబ్లీ వరకు....దేవాదుల ఎత్తిపోతల ద్వారా సిద్దిపేట ప్రాంత రైతాంగానికి సాగునీరు అందించాలని తపాస్‌పల్లి నుంచి అసెంబ్లీ వరకు సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో చేపట్టిన పాదయాత్రలు, విజయాల గురించి వివరించారు. కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనాల కోసం సుదీర్ఘ ఉద్యమాలు నడిపి విజయం సాధించామని తెలిపారు. పారిశ్రామిక కార్మికులకు చారిత్రాత్మక వేతన ఒప్పందాలు సాధించటంలో సీపీఐ(ఎం) చేసిన కృషి కార్మికవర్గంపై మంచి ప్రభావం చూపిందని తెలిపారు. భూ సమస్యలు, నిర్వాసితుల సమస్యలపై మల్లన్న సాగర్ పోరాటం, నిమ్జ్ నిర్వాసితుల పోరాటాలు ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా ప్రభావం కల్గించాయన్నారు. అంటరానితనం. కుల వివక్ష రూపాలపై సీపీఐ(ఎం) చేసిన ప్రతిఘటన ఉద్యమం దళితుల్లో చైతన్యం నింపిందని వివరించారు.

నిజాం కాలంలో పూర్వపు మెదక్ జిల్లాను పాలించిన రాణి శంకరాంబ కుమారుడైన సంఘు పేరు మీద సంగారెడ్డి ఏర్పడిందని చరిత్రకారులు చెబుతున్నారని చెప్పారు. ఇక్రిశాట్, బీడీఎల్, బీహెచ్‌ఈఎల్, ఓడిఎఫ్ వంటి కేంద్ర ప్రభుత్వ సంస్థలతో పాటు అనేక ప్రముఖ ప్రయివేటు పరిశ్రమలు సంగారెడ్డి ప్రాంతంలో ఉన్నాయని అన్నారు. పటాన్‌చెరు, బొల్లారం, గుమ్మడిదల, బొంతపల్లి, రామచంద్రాపురం, జహీరాబాద్ పారిశ్రామిక ప్రాంతాల్లో దేశంలో అన్ని ప్రాంతాలకు చెందిన కార్మికులు పని చేస్తున్నారనీ, అందుకే ఈ ప్రాంతం మినీ ఇండియాగా పేరుగాంచిందని వివరించారు.

ఈ ప్రాంతంలో 1710 పరిశ్రమల్లో లక్షా 80వేల మంది కార్మికులు జీవనోపాధి పొందుతున్నారని చెప్పారు. అత్యధిక కంపెనీల్లో వలస కార్మికులు శ్రమ దోపిడీకి గురవుతున్నారని తెలిపారు.

సంగారెడ్డి జిల్లాలోని జోగిపేట పట్టణంలో 1922లో మాడపాటి హనుమంతరావు నేతృత్వంలో గ్రంథాలయ ఉద్యమం ప్రారంభమైందని చుక్క రాములు చెప్పారు. ఈ స్ఫూర్తితోనే ఆంధ్ర మహాసభ ఏర్పడిందనీ, వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి ఆంధ్ర మహాసభ చేసిన పోరాటాలు ప్రేరణగా నిలిచాయని వివరించారు. 1945 కంటే ముందే జోగిపేట ప్రాంతంలో కమ్యూనిస్టు పార్టీ శాఖ ఏర్పడిందని అన్నారు. పార్టీ దళాలు, పుచ్చలపల్లి సుందరయ్యతో కలిసి కేవల్ కిషన్ మెదక్ ప్రాంతంలో ఉద్యమాలు నిర్మించాయని తెలిపారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో 1952లోనే పీడీఎఫ్ అభ్యర్థులు విజయం సాధించారని గుర్తు చేశారు.

ఈ మహాసభల స్ఫూర్తితో రాష్ట్రంలో భవిష్యత్ ఉద్యమాలకు పునరంకితమవ్వాలనీ, వామపక్ష ప్రజాస్వామిక ఉద్యమ శక్తులు బలోపేతం కావడానికి అవసరమైన ప్రాతిపదిక ఏర్పడుతుందని చుక్కరాములు ఆకాంక్షించారు.

అరుణపతాకమా.. రెడ్ సెల్యూట్

సంగారెడ్డి నుంచి అచ్చిన ప్రశాంత్

సంగారెడ్డిలోని సీతారాం ఏచూరినగర్‌లో సీపీఐ(ఎం) నాలుగో రాష్ట్ర మహాసభల ప్రారంభ సూచికగా ఆ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఎంపీ మిడియం బాబూరావు అరుణపతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం మోహన కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చిన్నారులు 'ఓ అరుణ పతాకమా.. మా ఆశయాల నవ చేతనమా.. రెడ్ సెల్యూట్..రెడ్ సెల్యూట్..లాల్ సలాం..లాల్ సలాం' పాటకు శాస్త్రీయ నత్యాన్ని ప్రదర్శించారు. వారి ప్రదర్శన ఆసాంతం ఆకట్టు కున్నది. అనంతరం పొలిట్‌బ్యూరో సభ్యులు బీవీ. రాఘవులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అదే విధంగా అమరవీరుల స్థూపానికి సీపీఐ(ఎం) కో ఆర్డినేటర్, పొలిట్‌బ్యూరో సభ్యులు ప్రకాశ్ కరత్, పొలిట్‌బ్యూరో సభ్యులు విజయరాఘవన్, బీవీ.రాఘవులు, రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, కేంద్ర కమిటీ సభ్యులు కే.హేమలత, అరుణ్ కుమార్, పుణ్యవతి, జి.నాగయ్య, చెరుపల్లి సీతారాములు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్.వీరయ్య, టి.సాగర్, డీజీ నర్సింహారావు, జాన్‌వెస్లీ, జ్యోతి, చుక్క రాములు, మల్లు లక్ష్మి, పాలడుగు భాస్కర్, పి.ప్రభాకర్, అబ్బాస్, రాష్ట్ర కమిటీ సభ్యులు, మహాసభల ప్రతినిధులు నివాళులు అర్పించారు.

Printed And Published By Nandayala Narsimha Reddy On Behalf Of Navatelangana Printers Private Limited, Printed At Nava Telangana Printers Private Limited Near Manair Hanuman Temple, Godavarikhani Bypass Road, Housing Board Colony, Karimnagar-505001, Telangana State, Published At Navatelangana Printers Private Limited, Near Manair Hanuman Temple, Godavarikhani Bypass Road, Housing Board Colony, Karimnagar-505001, Telangana State. Editor : R.Sudha Bhaskar. TEL TEL/2015/60887.